https://prajapratibha.com
RNI : APTEL 2013/54721
ప్రజా ప్రతిభ
ప్రతి అక్షరం ప్రజా పక్షం
తెలుగు దినపత్రిక
సంపుటి 13 | సంచిక 227 | prajapratibha.2013@gmail.com | ఎడిటర్ : దాసూరి శ్రీనివాస్ | 9441500341 | వెల రూ. 5.00 | పేజీలు 14
ఆంధ్రప్రదేశ్ Published from Andhra Pradesh & Telangana శుక్రవారం, ఏప్రిల్ 24, 2026

బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో

## భాజపాదే విజయం

మే4న రాష్ట్రమంతా మిఠాయిలు పంచుతాం

ప్రశాంత వాతారణంలో ఎన్నికలు జరగడం విశేషం

నదియాలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ

02



చెదురు ముదురు ఘటనలు మినహా

## ప్రశాంతం

బెంగాల్లోనూ పోటెత్తిన జనం

ఓటేసేందుకు భారీగా తరలివచ్చిన ఓటర్లు

దాదాపు 90శాతం వరకు పోలింగ్ నమోదు



**కోల్‌కతా, ఏప్రిల్23(ప్రజా ప్రతిభ):** పశ్చిమ బెంగాల్‌లో తొలి విడత పోలింగ్ భారీ రికార్డుల్ని క్రియేట్ చేస్తోంది. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా ఓటర్లు పోలింగ్ సెంటర్ల ముందు బారులు తీరారు. సాయంత్రం 5 గంటల వరకు బెంగాల్‌లో 90 శాతం మేర ఓటింగ్ నమోదైంది. చాలా మంది ఇంకా క్యూ లైన్లలో నిలిచి ఉండటంతో ఈ పోలింగ్ శాతం మరింత పెరిగే అవకాశం కనిపిస్తోంది. తొలి విడతలో భాగంగా బెంగాల్‌లో 152 స్థానాలకు గురువారం ఓటింగ్ జరిగింది. బెంగాల్‌లో మొత్తం అసెంబ్లీ నియోజకవర్గాలుమిగతా 2లో..



# గ్రీన్ ఎనర్జీతోనే ఏపీకి భవిష్యత్తు

మరో రంగారెడ్డి కానున్న అనకాపల్లి


పరిశ్రమల రాకతో మెండుగా ఉద్యోగావకాశాలు

ఉపాధి కోసం హైదరాబాద్ వెళ్లాల్సిన పనిలేదు

రెన్యూ ఎనర్జీ ప్లాంట్‌కు శంకుస్థాపనలో సీఎం చంద్రబాబు



**అనకాపల్లి, ఏప్రిల్23(ప్రజా ప్రతిభ):** విశాఖకు ఎక్కువ పరిశ్రమలు వస్తున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. ఇక్కడ పరిశ్రమలో ఈ ప్రాంతం అభివృద్ధికి అవకాశాలు పెరిగాయని, నిరుద్యోగులకు ఉ ద్యోగావకాశాలు వస్తున్నాయ ని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. గురువారం అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో పర్యటించిన సీఎం.. రెన్యూ ఎనర్జీ ప్లాంట్‌కు శంకుస్థాపన చేశారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. గ్రీన్ ఎనర్జీతోనే ఏపీకి భవిష్యత్తు అని స్పష్టం చేశారు. ఆర్టీసీ బస్సులను ఎలక్ట్రిక్ బస్సులుగా మారుస్తామని.. అన్ని బస్సులను ఏసీ బస్సులుగా మారుస్తామని చెప్పారు. అనకాపల్లిని మరో రంగారెడ్డి జిల్లా చేస్తామని అన్నారు. ఈ జిల్లాను అదృష్టం వరించిందని.. భారీగా పెట్టుబడులు వస్తున్నా యని తెలిపారు. దేశంలోనే అనకాపల్లి నంబర్ వన్ అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. భారీ పెట్టుబడులతో మిగతా 2లో..



మూడోరోజు సింగపూర్‌లో

## మంత్రుల పర్యటన

ప్రతిష్టాత్మకమైన పీఎస్‌ఏను సందర్శించిన బృందం



**అమరావతి, ఏప్రిల్23(ప్రజా ప్రతిభ):** ఆంధ్రప్రదేశ్ మంత్రుల బృందం సింగపూర్‌లో మూడో రోజు గురువారం పర్యటిస్తోంది. ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన పీఎస్‌ఏను సందర్శించింది. పోర్టు నిర్వహణలో అత్యాధునిక సాంకేతికతను ఏ విధంగా వినియోగిస్తున్నారో మంత్రులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సింగపూర్‌లోని ఖాం మిగతా 2లో..

కృష్ణానదిపై ఐకానిక్

## బ్రిడ్జి నిర్మాణం

బ్లూ. గ్రీన్‌లివబుల్ సిటీగా నూతన రాజధాని

నూతన ప్రాజెక్టులు, ఐకానిక్ వంతెన, విద్యాసంస్థలకు ఆమోదం

బిట్స్ లాంటి సంస్థ ఏర్పాటు కావడం హర్షణీయం

సీఆర్‌డీఏ సమావేశంలో సీఎం చంద్రబాబు నాయుడు

02



తమిళనాట

## పోటెత్తిన ఓటర్లు

ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు

ఓటేసిన సినీనటులు రజనీ, కమల్, అజిత్ తదితరులు

ఓటేసిన చిదంబరం, స్టాలిన్, ఉదయనిధి



**చెన్నై, ఏప్రిల్23(ప్రజా ప్రతిభ):** తమిళనాడు అసెంబ్లీ పోలింగ్ గురువారం ఉదయం ప్రారంభం అయ్యింది. ఓటర్లు ఓటేసేందుకు బారులు తీరారు. పలువురు ప్ముఖులు ముందుగానే వచ్చి ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు హీరోలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సూపర్ స్టార్ రజనీకాంత్ చెన్నైలోని స్టెల్లా మారిస్ కాలేజీలో పోలింగ్ మిగతా 2లో..



## అనంతబాబు వ్యవహారం భగ్గుమన్న దళిత సంఘాలు..

రాష్ట్రవ్యాప్తంగా నిరసన జ్వాలలు

డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో అనంతబాబుపై నిరసనలు

సాక్షులకు డబ్బు ఎర వేసి, బెదిరిస్తున్నారని తీవ్ర ఆరోపణలు

రెండో రోజు రాష్ట్రవ్యాప్తంగా కొనసాగిన ఆందోళనలు

రెండు రోజుల్లో అరెస్ట్ చేయకపోతే ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరిక

మాజీ సీఎం జగన్‌పై దళిత సంఘాల తీవ్ర ఆగ్రహం


**ఏపీ స్టేట్ బ్యూరో, ఏప్రిల్ 23 (ప్రజా ప్రతిభ):** దళిత డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యం హత్య కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా మరోసారి తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ కేసులోని సాక్షులను అనంతబాబు బెదిరించడమే కాకుండా, వారికి డబ్బు ఎర చూపి కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపిస్తూ దళిత సంఘాలు, తెలుగుదేశం పార్టీ నాయకులు రెండో రోజు కూడా తమ నిరసనలను కొనసాగించారు. కాకినాడ నుంచి మొదలుకొని కోస్తా, రాయలసీమ మిగతా 2లో..

ఉత్తరప్రదేశ్‌లో ఘోర రోడ్డు

## ప్రమాదం

అదుపుతప్పి ముందున్న వాహనాలను ఢీకొన్న ట్రక్కు

వాహనాలు ఢీకొనడంతో మంటలు చెలరేగి 11మంది సజీవ దహనం



**లక్నో ఏప్రిల్23(ప్రజా ప్రతిభ):** ఉత్తర్‌ప్రదేశ్ లో ఘోర ప్రమాదం జరిగింది. ఒక ట్రక్కు అదుపుతప్పి పలు వాహనాలను ఢీకొట్టడంతో 11 మంది సజీవ దహనమయ్యారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు లసోడా ప్రాంతం వైపు వెళుతున్న ఓ ట్రక్కు బ్రేకులు ఫెయిల్ అవ్వడంతో అది అదుపుతప్పి ముందువెళుతున్న కారును, కంటైనర్‌ను ఢీకొట్టింది. ఈ క్రమంలో మిగతా 2లో..



సుబ్రహ్మణ్యం హత్య కేసులో ఎమ్మెల్సీ

## అనంతబాబు పరారీ!

సాక్షుల బెదిరింపులు.. ఉక్కుపాదంతో పోలీసుల గాలింపు

ఏడు ప్రాంతాల్లో నాలుగు ప్రత్యేక బృందాల వేట

బెయిల్ రద్దుకు కోర్టులో పిటిషన్.. కీలక విచారణ శుక్రవారం

రాష్ట్రవ్యాప్తంగా దళిత సంఘాల ఆగ్రహ జ్వాలలు

"అనంతబాబును వెంటనే అరెస్ట్ చేయాలి" - నేతల డిమాండ్

**రాజమహేంద్రవరం/కాకినాడ, ఏప్రిల్ 23 (ప్రజా ప్రతిభ):** దళిత యువకుడు సుబ్రహ్మణ్యం హత్య కేసులో ప్రధాన నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ అనంత బాబు కోసం పోలీసులు ముమ్మర గాలింపు చర్యలు చేపట్టారు. సాక్షులను బెదిరించిన అనంతరం పరారైన ఆయనను పట్టుకునేందుకు నాలుగు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ఏడు ప్రాంతాల్లో పోలీసులు విస్తృతంగా శోధిస్తున్నారు. సీసీ కెమెరాల దృశ్యాల ఆధారంగా పోలీసులు విచారణను వేగవంతం చేశారు. విశాఖపట్నం, విజయవాడ ప్రాంతాల్లో మిగతా 2లో..

బెంగాల్లో ఇక

## అధికారం బీజేపీదే

చొరబాట్లను పూర్తిగా నిరోధిస్తాం

ఎన్నికల ప్రచారంలో అమిత్ షా కీలక వ్యాఖ్యలు



**కోల్‌కతా, ఏప్రిల్23(ప్రజా ప్రతిభ):** పశ్చిమ బెంగాల్‌లో ఈసారి అధికారం భాజపాదేనని కేంద్ర హోంమంత్రి అమిత్ షా విశ్వాసం వ్యక్తం చేశారు. తొలి విడత పోలింగ్ ముగుస్తున్న తరుణంలో బెంగాల్ లో తాము పూర్తి మెజార్టీతో ప్రభుత్వం ఏర్పాటు చేయబోతున్నామని వ్యాఖ్యానించారు. తమ ప్రభుత్వం రాగానే చొరబాట్లను పూర్తిగా కట్టడి చేస్తామని అన్నారు. ఇంతకాలం మమతా బెనర్జీ చొనబాట్లను ప్రోత్సహిస్తూ దేశ బవిష్తయ్‌కు సవాల్ విసిరారని మండిపడ్డారు. హుగ్లీ జిల్లాలోని బాలాగఢ్‌లో ఏర్పాటు మిగతా 2లో..

## హంతకుల్ని తయారు చేసే ఫ్యాక్టరీ వైసీపీ

మంత్రి సవిత సంచలన వ్యాఖ్యలు



**అమరావతి, ఏప్రిల్23(ప్రజా ప్రతిభ):** సమాజం కోసం మంచి చేసే నాయకుల్ని తయారు చేసే ఫ్యాక్టరీ తెలుగుదేశం అయితే హంతకుల్ని తయారు చేసే ఫ్యాక్టరీ వైసీపీ అంటూ మంత్రి సవిత వ్యాఖ్యానించారు. హత్యలు చేయటం, సాక్షుల్ని బెదిరించటం, రేటు మాట్లాడటం, కుటుంబ సభ్యులను, జడ్జిలను కూడా బెదిరించాలని చూడటం జగన్‌కు అలవాటు అంటూ మండిపడ్డారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. జగన్ తరహాలోనే వైసీపీ నాయకులు శవరాజకీయాలు చేస్తున్నారని విరుచుకుపడ్డారు. తండ్రి శవం పెట్టుకుని రాజకీయం చేయటం, బాబాయ్ గొడ్డలి పోటు ఘటనలను ఇప్పటికే మిగతా 2లో..

## హిందూ దేవుళ్లపై వ్యాఖ్యలను సహించం

చట్టపరమైన చర్యల కోసం పోరాడుతుంటాం

టీటీడీ బోర్డు సభ్యుడు భాను ప్రకాశ్ రెడ్డి హెచ్చరిక



**తిరుపతి, ఏప్రిల్23(ప్రజా ప్రతిభ):** హిందూ దేవాలయాలు, సంప్రదాయాలపై అవమానకర వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని తిరుమల తిరుపతి దేవస్థానం టీటీడీ బోర్డు సభ్యుడు భాను ప్రకాశ్ రెడ్డి హెచ్చరించారు. సోషల్ మీడియా వేదికలపై హిందూ దేవుళ్లపై అవమానకర వ్యాఖ్యలు పెరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. ఈ అంశంలో న్యాయస్థానాలను ఆశ్రయించి భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ 298 ప్రకారం కేసులు వేస్తామని భాను ప్రకాశ్ హెచ్చరించారు. ఇటీవల అలాంటి మిగతా 2లో..

## గ్రీన్ ఎనర్జీతోనే
# ఏపీకి భవిష్యత్తు

(మొదటిపేజీ తరువాయి)
అనకాపల్లి జిల్లా అదరగొడుతోందని, దేశంలోనే నంబర్ వన్ జిల్లాగా తయారవుతుందని తెలిపారు. రాంబిల్లిలో రూ.5,400 కోట్ల పెట్టుబడితో రెన్యువబుల్ ఎనర్జీ సంస్థ నిర్మిస్తున్న క్లీన్ ఎనర్జీ ప్లాంట్‌కు సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేశారు. ఇటీవలే రూ.1.36 లక్షల కోట్లతో ఆర్సెలర్ మిత్తల్ స్టీల్ కంపెనీకి శంకుస్థాపన చేసినట్లు గుర్తుచేశారు. క్లీన్ ఎనర్జీ ప్లాంట్ ప్రాజెక్టు ద్వారా 2,100 మందికి ప్రత్యక్ష ఉపాధి లభిస్తుంది. అత్యంత వెనుకబడిన తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా దేశంలో ధనిక జిల్లాగా మారింది. ఇప్పటికే విశాఖలో పూర్తిగా పరిశ్రమలు వచ్చాయి. ఇకపై ఏ పెట్టుబడులు వచ్చినా అనకాపల్లి జిల్లాకే వస్తాయి. అనకాపల్లిని మరో రంగారెడ్డి జిల్లాగా చేసే బాధ్యత నాది. రాష్ట్రంలో పెద్దఎత్తున అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. రాంబిల్లిలోని సోలార్ ఇన్‌ఘాట్ వేఫర్ ఉత్పత్తితో విదేశాలపై ఆధారపడే పరిస్థితి పోతుంది. ప్రధాని మోదీ ఆత్మనిర్భర్ భారత్ కలల సాకారానికి ఇదే నిదర్శనం అన్నారు. ఇటీవలే ఆర్సెలార్ స్టీల్ కంపెనీ వచ్చిందన్నారు. ఉత్తరాంధ్రకు ఎన్నో పరిశ్రమలు వస్తున్నాయని.. ఇక ఉద్యోగాల కోసం హైదరాబాద్ వెళ్లాల్సిన అవసరం ఉండదని సీఎం అన్నారు. ఉద్యోగాల కోసం ఏపీకి రావాల్సిన పరిస్థితి తీసుకొస్తామని తెలిపారు. ఏడాదిలోగా ఉత్తరాంధ్రకు గోదావరి నీళ్లు తీసుకొస్తామన్నారు. జులైలో భోగాపురం ఎయిర్‌పోర్టును ప్రారంభిస్తామని సీఎం వెల్లడించారు. వైసీపీ పాలనలో ఎక్కడ చూసినా అవినీతే జరిగిందని ముఖ్యమంత్రి




ఆరోపించారు. 2019-24 మధ్య ఏపీలో విధ్వంసం జరిగిందని విమర్శించారు. విద్యుత్ రంగాన్ని వైసీపీ కుప్పకూల్చిందని మండిపడ్డారు. జగన్ పాలనలో విద్యుత్ ఛార్జీలు పెంచారని.. ఉచితంగా కరెంట్ వచ్చే సోలార్‌ను వినియోగించుకోలేదన్నారు. విద్యుత్ సంస్థలపై రూ.12 వేల కోట్ల భారం మోపారన్నారు. వైసీపీ హయాంలో పరిశ్రమలు వెనక్కిపోయాయని సీఎం అన్నారు. సొంత బాబాయ్‌నే చంపిన చిల్లర పార్టీ వైసీపీ అంటూ మండిపడ్డారు. గుండెపోటుతో వివేకా చనిపోయారని చెప్పారని.. పోస్టుమార్టం తర్వాత గొడ్డలిపోటుగా తేలిందన్నారు. వాళ్లే నేరం చేసి.. ఆ పాపాన్ని తమపై మోపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'మనం నేరస్తులతో రాజకీయం చేస్తున్నాం' అని సీఎం వ్యాఖ్యానించారు. 'ఏపీ పునర్‌నిర్మాణం చేస్తామని చెప్పాం.. చేస్తున్నాం' అని సీఎం చంద్రబాబు తెలిపారు. ప్రజలు తమపై నమ్మకంతో అత్యధిక మెజారిటీతో గెలిపించారన్నారు. కరెంట్ ఛార్జీలు పెంచబోమని చెప్పామన్నారు.

తక్కువ ఖర్చుతో కరెంట్ ఉత్పత్తి జరగాలని.. సోలార్ ఎనర్జీకి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. రైతులే కరెంట్ ఉత్పత్తి చేసుకునే పరిస్థితి రావాలని చెప్పుకొచ్చారు. రెండుమూడేళ్లలో 40 లక్షల ఇళ్లకు రూఫ్‌టాప్ కరెంట్ అందిస్తామని అన్నారు. భవిష్యత్తులో 5 వేల ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. ఏపీకి ఇప్పటికే రూ.5 లక్షల కోట్లకుపైగా పెట్టుబడులు వచ్చాయని.. 22 నెలల్లో 800కి పైగా ప్రాజెక్టులు వచ్చాయని సీఎం తెలిపారు. రూ.22 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు జరిగాయన్నారు. ఎస్సీ, ఎస్టీలకు 2 కిలోవాట్ల వరకు ఉచితంగా ఇస్తామని తెలిపారు. 'ప్రతి ఇంటిపై సోలార్ అమర్చుకోండి.. రాయితీ ఇస్తాం' అని ప్రకటించారు. 23 లక్షల మంది రైతులకు 9 గంటల ఉచిత విద్యుత్, 22 లక్షల మంది ఎస్సీ, ఎస్టీలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని చెప్పారు. రూ.4 వేల కోట్లకుపైగా ట్రూడౌన్ ఛార్జీల భారం తగ్గించామని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.

## హంతకుల్ని తయారు చేసే ఫ్యాక్టరీ వైసీపీ

(మొదటిపేజీ తరువాయి)
చూశామని మంత్రి తెలిపారు. చంపటం, రౌడీలను, గూండాలను తయారు చేయటమే వైసీపీ పనిగా పెట్టుకుందన్నారు మంత్రి. అనంత బాబును జగన్ నెత్తిన పెట్టుకోవటంతోనే దళితుడైన సుబ్రహ్మణ్యంను హత్య చేసి డోర్ డెలివరీ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ సైకో తనానికి పరాకాష్టగా అనంత బాబు వ్యవహారం ఉందన్నారు. సుబ్రహ్మణ్యం హత్య కేసు నిందితులను ఎట్టిపరిస్థితుల్లోనూ ప్రభుత్వం వదలదని స్పష్టం చేశారు. గతంలో ఏమరపాటు ఉండి ఉండొచ్చేమో కానీ ఇప్పుడు ప్రభుత్వం పూర్తి అప్రమత్తతో ఉందన్నారు. జగన్ వల్ల బలయ్యేవారిలో బీసీలు, దళితులే ఎక్కువ మంది ఉన్నారని మంత్రి సవిత పేర్కొన్నారు.

## మూడోరోజు సింగపూర్‌లో మంత్రుల పర్యటన

(మొదటిపేజీ తరువాయి)
ఆధ్వర్యంలో నడుస్తున్న టువాస్ పోర్ట్.. 2040 నాటికి ప్రపంచంలోనే అతిపెద్ద ఆటోమేటెడ్ టెర్మినల్‌గా రికార్డు సృష్టించబోతోంది. ఈ పోర్టులో అమలవుతున్న వినూత్న పద్ధతులను మంత్రుల బృందం ప్రత్యేకంగా అధ్యయనం చేసింది. పోర్టులో కంటైనర్లను ఒక చోటు నుంచి మరొక చోటికి తరలించడానికి ఉపయోగిస్తున్న డ్రైవర్ లేని ఎలక్ట్రిక్ వాహనాల పనితీరును చూసి మంత్రులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. భారీ క్రేన్లను ఆపరేటర్లు నేరుగా కాకుండా.. రిమోట్ కంట్రోల్ ద్వారా నియంత్రించే విధానాన్ని పరిశీలించారు. షిప్పింగ్, లాజిస్టిక్స్ రంగాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, స్మార్ట్ వ్యవస్థల ద్వారా కార్యకలాపాలను ఎలా వేగవంతం చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. ఈ అధ్యయన పర్యటనలో రాష్ట్ర మంత్రులు నారాయణ, బి.సి. జనార్దన్ రెడ్డి, అచ్చెన్నాయుడు, వంగలపూడి అనిత, సత్యకుమార్ యాదవ్, అనగాని సత్యప్రసాద్ పాల్గొన్నారు.

## కృష్ణానదిపై ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణం

**బ్లూ. గ్రీన్‌లివబుల్ సిటీగా నూతన రాజధాని**

**నూతన ప్రాజెక్టులు, ఐకానిక్ వంతెన, విద్యాసంస్థలకు ఆమోదం**

**బిట్స్ లాంటి సంస్థ ఏర్పాటు కావడం హర్షణీయం**

**సీఆర్‌డీఏ సమావేశంలో సీఎం చంద్రబాబు నాయుడు**

**అమరావతి, ఏప్రిల్23(ప్రజా ప్రతిభ):** రాజధానిని అనుసంధానిస్తూ కృష్ణానదిపై నిర్మించే వంతెన ఐకానిక్‌గా ఉండాలని, బ్లూ. గ్రీన్‌లివబుల్ సిటీగా నూతన రాజధానిని నిర్మిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. గురువారం సాయంత్రం ముఖ్యమంత్రి ఆధ్యక్షతన సిఆర్‌డిఏ అథారిటీ సమావేశం జరిగింది. దీనిలో నూతన ప్రాజెక్టులు, ఐకానిక్ వంతెన, విద్యాసంస్థల ఏర్పాటు వంటి అంశాలపై పలు ఆమోదాలు తెలిపారు. ఈ సమావేశానికి సిఆర్‌డిఏ, ఎజిఐసిఎల్, ఆర్థిక, అటవీశాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. పలు ప్రపతిపాదనలపై చర్చించారు. బిట్స్‌పిలానీ లాంటి ప్రతిష్టాత్మక విద్య సంస్థల క్యాంపస్‌లతో అమరావతి నగరం కీలకమైన విద్యా కేంద్రంగా నిలుస్తుందని సిఎం తెలిపారు. ఎపిలో మళ్లీ పెట్టుబడులపై విశ్వాసం వచ్చిందని అభిప్రాయం వ్యక్తం చేశారు. రెన్యూ ఎనర్జీ లాంటి సంస్థలు ఇంగాట్ సోలార్ వేఫర్ ఉత్పత్తికి అనకాపల్లిలో యూనిట్ ఏర్పాటు చేస్తోందని సిఎం తెలిపారు. అలాగే రివర్‌ఫ్రంట్, ఎల్‌పిఎస్ లేఅవుట్ల నిర్మాణం, పనుల పురోగతిపైనా చర్చించారు. గతంలో భూములు పొందిన సంస్థలు పనులు వేగవంతంగా చేస్తున్నాయా లేదా వెంటనే పరిశీలించాలని సిఎం ఆదేశించారు. 2027 నుండి అమరావతి క్యాంపస్ అడ్మిషన్లు ప్రారంభిస్తామని బిట్స్ పిలానీ ప్రతినిధులు సిఎం చంద్రబాబునాయుడికి తెలిపారు. గురువారం వెలగపూడి సచివాయలంలో సిఎం వారు కలిశారు. రాజధాని ప్రాంతంలో నిర్మిస్తున్న క్యాంపస్ పురోగతిపై వివరించారు. అమరావతి క్యాంపస్ ఐకానిక్‌గా నిర్మిస్తున్నామని, క్వాంటం, ఎఐ విభాగాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. క్వాంటం టెక్నాలజీలో స్టార్టప్‌లను ప్రోత్సహించేలా ప్రణాళికలు చేయాలని వారికి సిఎం సూచించారు. క్యాంపస్ కోసం రూ.250 కోట్ల మేర వ్యయం చేస్తున్నామని, మూడుదశలుగా దీన్ని నిర్మిస్తున్నామని వివరించారు. మొత్తం పదివేలమంది చదువుకునేలా క్యాంపస్ ఉంటుందని పేర్కొన్నారు. సమావేశం సందర్భంగా రాజధాని నిర్మాణంలో వివిధ ప్రతిపాదనలపై చర్చ జరిగింది. హరిత, నీలి నగరంగా రాజధాని నిర్మాణం జరుగుతుందని సీఎం చంద్రబాబు అన్నారు. ఏపీపై మళ్లీ పెట్టుబడిదారులకు విశ్వాసం పెరిగిందని చెప్పారు. రాజధానిని అనుసంధానిస్తూ కృష్ణానదిపై.. ఐకానిక్‌గా బ్రిడ్జి నిర్మించాలని సీఎం చంద్రబాబు అధికారులకు సూచించారు.

## అనంతబాబు వ్యవహారం
# భగ్గుమన్న దళిత సంఘాలు..

(మొదటిపేజీ తరువాయి)
మన్యంలోని ఏజెన్సీ ప్రాంతాల వరకు ఆందోళనలు విస్తరించాయి. నిందితుడిని తక్షణమే అరెస్ట్ చేసి, బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ దళిత, గిరిజన సంఘాలు రోడ్డెక్కాయి.

**సిట్ దర్యాప్తుతో వెలుగులోకి వచ్చిన వాస్తవాలు**

గతంలో సుబ్రహ్మణ్యం మృతదేహాన్ని అనంతబాబు కారులో తీసుకొచ్చి అతని కుటుంబ సభ్యులకు అప్పగించడం "డోర్ డెలివరీ హత్య"గా రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ప్రమాదవశాత్తూ చనిపోయాడని చిత్రీకరించే ప్రయత్నం చేసినా, పోస్టుమార్టం నివేదికలో గాయాలు ఉన్నట్లు తేలింది. అయితే, కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం ఈ కేసుపై ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేసింది. సిట్ విచారణలో సుబ్రహ్మణ్యం శరీరంపై ఏకంగా 31 చోట్ల బలమైన గాయాలు ఉన్నట్లు నిర్ధారణ కావడంతో, ఇది అత్యంత కిరాతకమైన హత్య అని తేలింది.

ఈ నివేదిక బయటకు రావడంతోనే అనంతబాబులో భయం మొదలై, సాక్షులను బెదిరించే స్థాయికి దిగజారారని దళిత సంఘాలు ఆరోపిస్తున్నాయి. అమలాపురం, మండపేటలో జరిగిన నిరసనల్లో నిందితుడిని ఉరితీయాలంటూ తీవ్ర స్థాయిలో డిమాండ్లు వినిపించాయి.

**కాకినాడ కేంద్రంగా ఆందోళనలు.. రూ.3 లక్షల సుపారీ ఎర**

బుధవారం కాకినాడలోని వైసీపీ జిల్లా కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టిన దళిత సంఘాల నాయకులు, గురువారం ఇంద్రపాలెం వంతెన వద్ద ఉన్న డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద తమ నిరసనను కొనసాగించారు. ఈ సందర్భంగా "దళిత ద్రోహి జగన్ మోహన్ రెడ్డి" అంటూ నినాదాలతో హోరెత్తించారు. సుబ్రహ్మణ్యం హత్య కేసులో సాక్షులకు అనంతబాబు ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున మొత్తం ముగ్గురికి మూడు లక్షలు సుపారీగా ఎర వేశారని, సాక్ష్యం చెప్పవద్దని బెదిరించారని దళిత నేతలు ఆరోపించారు. కోర్టులో వ్యతిరేకంగా సాక్ష్యం చెబితే "మీ శవాలు కూడా దొరకవు" అంటూ హెచ్చరిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ దర్యాప్తులో సుబ్రహ్మణ్యం శరీరంపై 31 గాయాలు ఉన్నట్లు తేలడంతోనే భయపడి అనంతబాబు ఈ బెదిరింపులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు.

**హంతకుడిపై జగన్‌కు ఎందుకంత ప్రేమ ?**

రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో నిరసనకారులు మాజీ ముఖ్యమంత్రి జగన్ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రంపచోడవరం, అనపర్తి, గోపాలపురం వంటి అనేక నియోజకవర్గాల్లో అంబేద్కర్ విగ్రహాల వద్ద నిరసనలు చేపట్టారు. "ఓట్ల కోసం దళితులను వాడుకుని, దళిత యువకుడి ప్రాణాలు తీసిన హంతకులకు జగన్ కార్పెట్ పరుస్తున్నారు. దారుణంగా కొట్టి చంపి, డోర్ డెలివరీ చేసిన అనంతబాబును వెనకేసుకురావడం దారుణం" అని వారు విమర్శించారు. సామాన్యులకు ఒక చట్టం, అధికార పార్టీ నేతలకు మరో చట్టమా అని ప్రశ్నించారు. వివేకా హత్య కేసు తరహాలోనే ఈ కేసులోనూ సాక్ష్యాలను తారుమారు చేయడానికి కుట్రలు జరుగుతున్నాయని వారు ఆరోపించారు.

# బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపాదే విజయం

**మే4న రాష్ట్రమంతా మిఠాయిలు పంచుతాం**

**ప్రశాంత వాతారణంలో ఎన్నికలు జరగడం విశేషం**

**నదియాలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ**



**కోల్‌కతా, ఏప్రిల్23(ప్రజా ప్రతిభ):** బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా తప్పకుండా విజయం సాధిస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేశారు. మే 4న ఎన్నికల ఫలితాలు వెలువడ్డాక రాష్ట్రమంతా మిఠాయిలు పంచుతామని పేర్కొన్నారు. పశ్చిమ బెంగాల్‌లోని నదియాలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. గతంలో మనం చూసుకుంటే భారీగా ఓటింగ్ జరిగిన ప్రాంతాల్లో భాజపా ఘన విజయం సాధించింది. బెంగాల్‌లో కూడా మే 4న భాజపా చరిత్ర సృష్టించనుంది. ఆ తర్వాత రాష్ట్రమంతా మిఠాయిలు పంచి వేడుక చేసుకుందాం. దాంతో పాటు ఝాల్‌ముఢీ కూడా పంచుతాం. ఈ మధ్యే నేను విన్నాను. ఝాల్‌ముఢీ కొందరికి షాక్ కొట్టించింది. అది నేను తింటే మంట మాత్రం టీఎంసీకి తగిలిందని వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. అయిదు దశాబ్దాలుగా రాజకీయాల్లో ఉన్నానని, ఈ ఎన్నికల్లో మాత్రమే హింస తక్కువగా జరిగిందని పేర్కొన్నారు. ఎన్నికలు ఇంత ప్రశాంతమైన వాతావరణంలో కొనసాగడం కీలకమైన పరిణామం అన్నారు. పశ్చిబెంగాల్ లో అధికారంలో ఉన్న తృణమూల్ కాంగ్రెస్ కి ఝుల్మురి భయంకరమైన షాక్ ఇచ్చిందని ప్రధాని మోడీ అన్నారు. టిఎంసి చొరబాటుదారులకు ఆశ్రయం కల్పించడం, మహా జంగల్ రాజ్ ను పోత్సహిస్తోందని మోడీ ఆరోపించారు. బెంగాల్ లో బిజెపి అధికారంలోకి వస్తే మతువా, నమశూద్ర వర్గాలకు ఆశ్రయం కల్పిస్తామని మోడీ కృష్ణానగర్లో జరిగిన ఎన్నికల ర్యాలీలో హామీనిచచ్చారు.. ఈ ర్యాలీలో మోడీ ప్రసంగించారు. 'మీరు బిజెపి- ఎన్డిఎ విజయ పతాకాన్ని ఎగురవేయాలి. మే 4న బెంగాల్లో బిజెపి విజయోత్సవాలు జరుగుతాయి. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేస్తారు. ఝుల్మురిని కూడా అందజేస్తారు. ఝుల్మురి కొంతమందికి పిడుగులాంటి షాక్ ఇచ్చింది. నేను ఝుల్మురి తిన్నాను. కానీ ఆ ఝల్ (మసాలా) టిఎంసిని తాకింది' అని అన్నారు. బెంగాల్ ప్రజలు టిఎంసి పాలనను వ్యతిరేకిస్తున్నారు. 15 ఏళ్ల క్రితం కమ్యూనిస్టులను వ్యతిరేకించారు. ఇప్పుడు టిఎంసి జంగిల్ రాజ్ కి వ్యతిరేకంగా నిలబడ్డారు. దీనికి అణచివేత దారులు, అవినీతిపరులే జవాబుదారీగా ఉంటారు. మా మంత్రం సబ్కా సాథ్, సబ్కా వికాస్ అని మీకు తెలుసు. మే 4వ తేదీ తర్వాత పశ్చిమ బెంగాల్లో సుపరిపాలనకు కొత్త హామీ ప్రారంభం కానుందని అన్నారు. మతువా సమాజం, నమశ్శూద సమాజం, శరణార్థి కుటుంబాలు టిఎంసికి భయపడాల్సిన పనిలేదు. మీకు ఎవరు హానీ చేయలేరు. ఆశ్రయం, గౌరవం కోరుతూ భారతదేశానికి వచ్చిన వారందరికీ తాను అండగా నిలుస్తారని మోడీ హామీనిచ్చారు. బెంగాల్లో ఏర్పడే బిజెపి ప్రభుత్వం సిఎఎ కింద పౌరసత్వం మంజూరు చేసే ప్రక్రియను వేగవంతం చేస్తోందని మోడీ అన్నారు. దేశంలోని ప్రతి భారత పౌరుడికి దక్కాల్సిన ప్రతి హక్కు, ప్రయోజనం మీకు లభిస్తుందని మోడీ హామీనిచ్చారు.

# హిందూ దేవుళ్లపై వ్యాఖ్యలను సహించం

(మొదటిపేజీ తరువాయి)
వ్యాఖ్యలు చేసిన సినీ నటుడు ప్రకాశ్ రాజ్‌పై రూ.100 కోట్ల పరువు నష్టం దావా వేసినట్లు భాను ప్రకాశ్ రెడ్డి గుర్తు చేశారు. సోషల్ మీడియా ద్వారా హిందూ దేవతలపై విమర్శలు చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు కొనసాగిస్తూనే ఉంటామని హెచ్చరించారు. కొంతమంది హిందూ ధర్మంపై విషం చిమ్ముతూ సోషల్ మీడియా ద్వారా డబ్బులు సంపాదిస్తున్నారని ఆగ్రహించారు. దేవాలయాలు సెక్యులర్ సంస్థలు కాదని..



అవి హిందూ ప్రార్థనా స్థలాలని ఆయన తేల్చి చెప్పారు. ఈ మేరకు దేవాలయాల్లో ఉద్యోగాలు, వ్యాపారాలు హిందువులకు మాత్రమే ఉండాలన్నారు. శ్రీశైలంలో అన్యమతస్తులు సగం జనాభా ఉన్నారన్నారు. దీనిపై దేశవ్యాప్తంగా చర్చ అవసరమని.. మేధావులు, రిటైర్డ్ న్యాయమూర్తులతో సమావేశం నిర్వహిస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో దేవాలయాలపై దాడుల విషయంలో ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్డీఏ కూటమి హిందూ సంప్రదాయాల రక్షణకు కట్టుబడి ఉందని భాను ప్రకాశ్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

## చెదురు ముదురు ఘటనలు మినహా ప్రశాంతం



(మొదటిపేజీ తరువాయి)
294 కాగా, రెండోదైన చివరి విడత పోలింగ్ 142 స్థానాలకు ఏప్రిల్ 29న జరుగనుంది. పోలింగ్ సరళిని చూస్తే అధికార తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ), ప్రతిపక్ష బీజేపీకి మధ్య హోరాహోరీ పోరు జరిగినట్లు తెలుస్తోంది. బెంగాల్ మొదటి విడత ఎన్నికల్లో 1478 మంది అభ్యర్థులు పోటీ చేశారు. బెంగాల్ ఎన్నికల్లో మరోవైపు హింస చెలరేగింది. ముర్షిదాబాద్‌లో టీఎంసీ కార్యకర్తలు ఏయూజేపీ పార్టీ చీఫ్ హుమాయున్ కబీర్‌పై దాడులు చేశారు. సిలిగురిలో టీఎంసీ, బీజేపీ కార్యకర్తల మధ్య ఘర్షణ జరిగింది. కుమార్‌గంజ్‌లో బీజేపీ అభ్యర్థి సువేందు సర్కార్‌పై టీఎంసీ గుండాలు దాడికి పాల్పడ్డారు. మరోవైపు, ఈ ఓటింగ్ చూస్తే ఎస్ఐఆర్ పక్రియ, ఓట్ల తొలగింపుపై ప్రజల కోపాన్ని సూచిస్తోందని ఇది టీఎంసీకి అనుకూలమే అని సీఎం మమతా బెనర్జీ వ్యాఖ్యలు చేశారు. మరోవైపు, మే 4 టీఎంసీకి గుడ్ బై అంటూ బీజేపీ చెబుతోంది. గంటగంటకు పోలింగ్ పెరుగుతుండటంతో అధికార వ్యతిరేక ఓటింగ్ నమోదవుతున్నట్లు రాజకీయ నిపుణులు చెబుతున్నారు.

## తమిళనాట పోటెత్తిన ఓటర్లు



(మొదటిపేజీ తరువాయి)
బూత్ నెంబర్ 237లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇక మక్కల్ నీది మయ్యమ్ (ఎంఎన్ఎం) చీఫ్, ప్రముఖ నటుడు కమల్ హాసన్, ఆయన కుమార్తె శృతిహాసన్ ఆళ్వార్ పేట స్కూల్ కు చేరుకుని తమ ఓటు హక్కుని వినియోగించుకున్నారు. మరో ప్రముఖ నటుడు ఎస్. అజిత్ కుమార్ చెన్నైలోని తిరువాన్మియూర్ లో ఓటు వేశారు. కాగా, ప్రముఖ నటుడు ప్రభు, విక్రమ్ ప్రభు, శివకార్తికేయన్ లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 'ఓటు వేయడం అనేది భారత పౌరుల హక్కు. దయచేసి ఆ ఓటుహక్కును వినియోగించుకోండి' అని ఈ సందర్భంగా హీరో ప్రభు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. తమిళనాడులో మొత్తం 234 స్థానాల్లో ఓటింగ్ జరుగుతోంది. తొలి గంటల్లో పలువురు ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం 11 గంటల వరకు తమిళనాడులో 37.56 శాతం ఓటింగ్ నమోదైంది. శివగంగ ప్రాంతంలోని పోలింగ్ కేంద్రంలో కేంద్ర మాజీ మంత్రి పి. చిదంబరం ఓటేశారు. భాజపా నేత ఖుష్బూ, నటి త్రిష ఓటు హక్కు వినియోగించుకున్నారు. టీవీకే చీఫ్ విజయ్ చెన్నైలో ఓటేశారు. ఆయన తిరుచిరాపల్లి ఈస్ట్, పెరంబూర్ నుంచి పోటీలో ఉన్నారు. తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్, ఆయన భార్య దుర్గా స్టాలిన్, వారి కుమారుడు ఉదయనిధి స్టాలిన్ చెన్నైలో ఓటేశారు.

## బెంగాల్లో ఇక అధికారం బిజెపిదే


(మొదటిపేజీ తరువాయి)
చేసిన రెండో విడత ఎన్నికల ప్రచార సభలో ఆయన ప్రసంగించారు. మే 5న దీదీ ఆట ముగుస్తుంది. భాజపా ప్రభుత్వం పూర్తి మెజార్టీతో ఏర్పాటవుతుంది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ, భద్రతకు చొరబాటుదారులు హాని కలిగిస్తున్నారు. బెంగాల్ యువత ఉద్యోగాలు, పేదల రేషన్‌ను దోపిడీ చేయడంతో పాటు దేశ భద్రతను దెబ్బతీసేందుకు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ఏప్రిల్ 29న (రెండో విడత ఎన్నికల్లో) కమలం గుర్తుపై ఓటేయండి. ఇది మీరు కేవలం ఎవరో ఒకరిని ఎమ్మెల్యేని చేసేందుకో, భాజపా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికో కాదు.. చొరబాటుదారుల నుంచి బెంగాల్‌కు విముక్తి కల్పించడానికి. ఎన్నికల ఫలితాలు వెలువడ్డాక బెంగాల్‌లోకి ఎవరూ చొరబడలేరు. ఇప్పటికే అక్రమ వలసదారులను భాజపా బయటకు పంపిస్తోందని అన్నారు. మరోవైపు, బెంగాల్‌లో జరుగుతున్న తొలి విడత ఎన్నికల్లో భారీగా పోలింగ్ నమోదైంది. మధ్యాహ్నం 3గంటల సమయానికి 78.77శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. మొత్తం 16 జిల్లాల పరిధిలోని 152 నియోజకవర్గాల్లో ఈ రోజు ఉదయం 7గంటలకు పోలింగ్ మొదలైన విషయం తెలిసిందే. చివరి వార్తలు అందేసరికి బెంగాల్లో 79శాతం ఓటింగ్ నమోదైనట్లు తెలుస్తోంది.

## ఉత్తరప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

(మొదటిపేజీ తరువాయి)
కంటైనర్ దానిముందు ప్రయాణికులతో వెళుతున్న ఓ బొలేరును ఢీకొట్టడంతో మంటలు చెలరేగాయి. దీంతో బొలేరోలోని 11 మంది ప్రయాణికులు మంటల్లో చిక్కుకొని సజీవదహనం అయ్యారు. ఈ ప్రమాదానికి కారణమైన ట్రక్కు డ్రైవర్ కూడా తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, అగ్నిమాపక దళాలు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మంటలను అదుపులోకి తీసుకొచ్చి.. డ్రైవర్‌ను ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు తెలిపారు. మృతుల వివరాలు తెలుసుకునేందుకు ప్రయత్నాలు మొదలయ్యాయని, ఈ ఘటనపై పూర్తిస్థాయి దర్యాప్తును కూడా ప్రారంభించినట్లు తెలిపారు. ప్రమాదం నేపథ్యంలో ఈ ప్రాంతంలో వాహనాల రాకపోకలకు ఆటంకం కలగకుండా పోలీసులు చర్యలు చేపట్టారు.

## సుబ్రహ్మణ్యం హత్య కేసులో ఎమ్మెల్సీ అనంతబాబు పరారీ!

(మొదటిపేజీ తరువాయి)
అనంతబాబు సన్నిహితుల నివాసాల్లో సోదాలు నిర్వహించినట్లు సమాచారం. సాక్షులను బెదిరించిన కేసులో ఇప్పటికే పోలీసులు ప్రత్యేక కేసు నమోదు చేశారు.



**బెయిల్ రద్దుకు కోర్టులో పిటిషన్**

ఈ కేసులో సుప్రీంకోర్టు షరతులతో ఇచ్చిన బెయిల్‌ను రద్దు చేయాలని రాజమహేంద్రవరం కోర్టులో ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ ముప్పాళ్ల సుబ్బారావు పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై శుక్రవారం విచారణ జరగనుంది. అదే రోజున హత్య కేసులో అభియోగాల నమోదు ఉండటంతో అనంతబాబు కోర్టుకు హాజరయ్యే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు. హాజరైతే అక్కడికక్కడే అరెస్ట్ చేసే అవకాశముందని సమాచారం.

**దళిత సంఘాల ఆగ్రహం..**

ఎమ్మెల్సీ అనంతబాబు తీరుపై రాష్ట్రవ్యాప్తంగా దళిత సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. కాకినాడలో వైఎస్సార్సీపీ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన చేపట్టగా, అమలాపురంలో ఆందోళనలు నిర్వహించారు. రాజమహేంద్రవరం గోకవరం బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహం సమీపంలో దళిత సంఘాలు, టీడీపీ ఎస్సీ సెల్ నాయకులు నిరసన చేపట్టారు. "అనంతబాబును వెంటనే అరెస్ట్ చేసి, ఎమ్మెల్సీ పదవి రద్దు చేయాలి" అని దళిత సంఘాల నేతలు డిమాండ్ చేశారు.

**మరిన్ని అరెస్టులు..**

సాక్షులను బెదిరించిన కేసులో కడియాల చిన్నబాబు, సతీశ్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఈ కేసులో మరిన్ని కీలక పరిణామాలు చోటుచేసుకునే అవకాశముంది. సుబ్రహ్మణ్యం హత్య కేసు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపుతోంది. పోలీసుల గాలింపు చర్యలు, కోర్టు విచారణ, దళిత సంఘాల నిరసనలతో పరిస్థితి ఉత్కంఠభరితంగా మారింది.

## సెంచూరియన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో

# ఘనంగా 3వ వార్షికోత్సవ వేడుకలు

- ముఖ్య అతిథిగా హాజరైన కొత్తవలస సీఐ సిహెచ్ షణ్ముఖరావు





**శృంగవరపుకోట, ఏప్రి ల్ 23. (ప్రజా ప్రతిభ -ఎం. రమణ)**

కొత్తవలస మండలం చింతలదిమ్మ వద్ద నున్న సెంచూరియన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో మూడవ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తవలస సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎష్ట్ర షణ్ముఖరావు మరియు విశిష్ట అతిథిగా ఎస్సై జోగారావు మరియు సుపథ గుప్తా తైక్వాండో ఇంటర్నేషనల్ కోచ్ ములపర్తి ప్రకాష్ హాజరయ్యారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ షణ్ముఖరావు మాట్లాడుతూ యువత ప్రస్తుతం డ్రగ్స్ కు మరియు మొబైల్ కు దూరంగా ఉండాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం చిన్నారులందరూ వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని వివిధ రకాల నృత్యాలతో అలరించారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లు మరియు మెడల్స్ ఇచ్చి సత్కరించారు కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బగాది రమణ మరియు కరెస్పాండంట్ పైడి ప్రసాద్ లు మరియు ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు తల్లిదండ్రులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# వేతనాల పెంపు, వేసవి సెలవులపై వినతి

- వేతనాల పెంపు కోసం అంగన్వాడీ సిబ్బంది విజ్ఞప్తి
- మే నెలకు పూర్తిస్థాయి వేసవి సెలవుల డిమాండ్
- సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని హామీ



**జీలుగుమిల్లి, ఏప్రిల్ 23 (ప్రజా ప్రతిభ) :**

పోలవరం నియోజకవర్గంలోని బర్రింకలపాడు క్యాంపు కార్యాలయంలో అంగన్వాడీ వర్కర్లు, సహాయకులు, మినీ వర్కర్లు తమ సమస్యల పరిష్కారం కోసం వినతి పత్రం సమర్పించారు. వేతనాల పెంపు, వేసవి సెలవుల మంజూరు వంటి ప్రధాన అంశాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా సిబ్బంది తమ సమస్యలను వివరంగా తెలియజేశారు. 2019 నుంచి ఇప్పటివరకు వేతనాల్లో ఎలాంటి పెంపు జరగలేదని, ఇదే సమయంలో నిత్యావసర వస్తువుల ధరలు పెరగడంతో జీవనం కష్టంగా మారిందని తెలిపారు.తక్కువ వేతనాలతో కుటుంబాలను పోషించడం కష్టసాధ్యమైందని, ప్రస్తుతం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. తమ పరిస్థితిని ప్రభుత్వం గుర్తించి తక్షణమే వేతనాలను పెంచేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. చిన్నారుల సంరక్షణలో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నప్పటికీ తగిన గుర్తింపు, ఆర్థిక భద్రత లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇక ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో అంగన్వాడీ కేంద్రాలకు చిన్నారులు హాజరు కావడం కష్టంగా మారిందని తెలిపారు. చిన్నారుల ఆరోగ్యం దృష్ట్యా మే నెల మొత్తం వేసవి సెలవులు మంజూరు చేయాలని కోరారు. ఈ నిర్ణయం తీసుకుంటే పిల్లలకు, సిబ్బందికి ఉపశమనం కలుగుతుందని పేర్కొన్నారు.ఈ రెండు ప్రధాన డిమాండ్లపై ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకునేలా చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు. సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు, ప్రాజెక్టు సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి బాలలే రేపటి పౌరులుగా తీర్చిదిద్దుతున్న

## అల్లసాని పెద్దన్న పురపాలక సంఘ ప్రాథమిక పాఠశాల

**తుని ,ఏప్రిల్ 23 ( ప్రజా ప్రతిభ):**

తుని సీతారాంపురం పురపాలక సంఘం ప్రాథమిక పాఠశాల గా పిలువబడే స్కూళ్లకు సురేష్ కుమార్ గారు స్కూల్ హెడ్మాస్టర్ గా వ్యవహరిస్తూ ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నారు. అలాగే నేడు. స్కూల్ వార్షికోత్సవ వేడుకలు చాలా ఘనంగా నిర్వహించారు చిన్న పిల్లల సైతం వారి డాన్స్, డిబేట్, పద్యాలు,పాటలు మరియు పాఠశాల యొక్క విశిష్టతను తెలియజేశారు. తుని సంబంధించి ఎంతోమంది ప్రముఖులు మేధావులు, రాజకీయ వేత్తలు, మరియు గౌరవప్రదమైన ప్రభుత్వ ఉద్యోగి హోదాలో ఉన్నట్టుగా వెల్లడించారు.




అలాగే పాఠశాల అభివృద్ధికి ప్రభుత్వం ఇంకొన్ని వసతులు ఏర్పాటు చేయాలని వేడుకున్నారు. ఈ వేడుకకు పిల్లల తల్లిదండ్రులు సైతం ఆసక్తి చూపించారు. ఒక కార్పొరేట్ స్కూల్లో ఏ విధమైన వేడుకలు జరుగుతాయో అందుకు ఎందులోనూ తీసిపోకుండా ఈ స్కూల్ యొక్క అన్ని విషయాలలో ముందడుగు ఉంటుందని తెలియజేశారు.అనంతరం పిల్లలచే వేదిక విచేసిన తల్లితండ్రులకు ,పెద్దలకు విందు ఏర్పాటు చేయడం జరిగినది.

# శాతనకోటలో 'నల్ల' దందా..!

- శ్రీశైలం ప్రాజెక్టు భూములపై మట్టి మాఫియా పంజా
- నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న యంత్రాంగం?
- శ్రీశైలం ప్రాజెక్టు భూములను కబళిస్తున్న అక్రమార్కులు ఎవరు?
- అధికారుల కళ్లెదుటే మట్టి దోపిడీ..
- పర్మిషన్లు లేవు కానీ పొక్లెయిన్లకు అడ్డు లేదా?
- రాజకీయ అండతోనే రాజాధిరాజ్యం
- వందల ట్రాక్టర్ల మట్టి తరలుతున్నా తహసీల్దార్ స్పందన ఏది?





**నంద్యాల బ్యూరో ఏప్రిల్ 23, ప్రజా ప్రతిభ :**

నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం పగలు రేయి తేడా లేకుండా నదీ తీర ప్రాంతంలో అక్రమ తవ్వకాలు ఆగేదెప్పుడు. ప్రభుత్వ ఆస్తులు, ముఖ్యంగా శ్రీశైలం ప్రాజెక్టుకు సంబంధించిన విలువైన భూములు అక్రమార్కులకు కాసులు కురిపించే గనులుగా మారిపోయాయా అనే తలంపులు ప్రజలు నుంచి వస్తున్నాయి. నందికొట్కూరు మండలం శాతనకోట గ్రామంలో గత నాలుగు రోజులుగా నల్లమట్టి దోపిడీ యథేచ్ఛగా సాగుతుంటే పట్టించుకునే నాథుడే లేడా? రాజకీయ నాయకుల అండదండలు పుష్కలంగా ఉండటంతో, ఎటువంటి అనుమతులు లేకుండానే నదీ తీర ప్రాంతాల్లో ఎక్స్కవేటర్లు (పొక్లెయిన్లు) పెట్టి మరీ మట్టిని తవ్వేస్తుంటే యంత్రాంగం ఏం చేస్తోంది.

విచిత్రమేమిటంటే, ఈ అక్రమ తవ్వకాలు జరుగుతున్న ప్రదేశానికి కూతవేటు దూరంలోనే గ్రామ సచివాలయం ఉండి కూడా ప్రయోజనం ఏముంది. అక్కడే వీఆర్వోలు, ఇతర సిబ్బంది తిరుగుతున్నా.. వందల కొద్దీ ట్రాక్టర్లు మట్టిని తరలిస్తూ కళ్లముందే కనిపిస్తున్నా అధికారులకు ఎందుకు కనిపించడం లేదు? ఈ నిర్లక్ష్యం వెనుక ఉన్న అసలు మతలబు ఏంటి? సారవంతమైన నల్లమట్టిని ఇతర గ్రామాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్న అక్రమార్కులపై గ్రామస్థులు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోవడం వెనుక తీవ్ర విమర్శలు వెలువడుతున్నాయి.

**తహసీల్దార్ మాటలు.. క్షేత్రస్థాయిలో చేతలు సున్నా ఎందుకు?**

ఈ విషయంపై తహసీల్దార్ శ్రీనివాసులు గారిని వివరణ కోరగా, తాము ఎవరికీ ఎటువంటి అనుమతులు ఇవ్వలేదని చెబుతున్నారు. అనుమతులు లేనప్పుడు మరి తవ్వకాలు ఎలా సాగుతున్నాయి? అక్రమ మైనింగ్‌ను తక్షణమే నిలిపివేస్తామన్న హామీలు కాగితాలకే పరిమితమైన అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. క్షేత్రస్థాయిలో మాత్రం తవ్వకాలు ఆపకపోవడానికి కారణం ఎవరు? కేవలం మాటలకే పరిమితమై, అక్రమార్కులకు పరోక్షంగా సహకరిస్తున్న అధికారుల తీరుపై రైతుల ఆగ్రహానికి సమాధానం చెప్పే వారెవరు అని అధికారులను ప్రశ్నిస్తున్నారు.

**నిష్పాక్షిక విశ్లేషణ - ఇదేనా పద్ధతి?**

నందికొట్కూరు ప్రాంతంలో సాగుతున్న ఈ మట్టి మాఫియా వెనుక ఉన్న అసలు సూత్రధారులు ఎవరు? అధికారులకు అందుతున్న ముడుపుల వాటా ఎంత అనే విషయాలను ప్రశ్నించకుండా వదిలిపెట్టే ప్రసక్తే ఉందా? ప్రభుత్వ ఆస్తులను దోచుకుంటూ, చట్టాన్ని చుట్టచుట్టేస్తున్న వీరి ఆగడాలను నిలదీయకపోవడం ఇదేనా పద్ధతి అంటూ ప్రజల నుంచి విమర్శనలు వస్తున్నాయి. ప్రభుత్వ భూములను, నదీ తీర ప్రాంతాలను నాశనం చేస్తూ ప్రకృతి సంపదను దోచుకుంటున్న వారిని చట్టానికి దొరకకుండా పోనిచ్చేది లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఈ అక్రమ తవ్వకాలను అడ్డుకుంటారా.. లేక బాధితుల పక్షాన సాగే పోరాటాన్ని ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉంటారా అని ప్రజలు ఎదురు చూస్తున్నారు.

# పెట్రో సంక్షోభం..!

- జిల్లాలో మూత పడుతున్న పెట్రోల్ బంకులు
- పెట్రోల్, డీజిల్ ధరలు రూ.28 మేర పెరగవచ్చంటూ వార్త
- పెట్రోల్ ఉందంటే బారులు తీరుతున్న వాహనాలు
- పెట్రోల్ లేక అవస్థలు ఎదుర్కుంటున్న వాహన దారులు
- మధ్యలోనే నిలిచి పోతున్న వాహనాలు






**నంద్యాల బ్యూరో ఏప్రిల్ 23, ప్రజా ప్రతిభ :**

నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం మండలంలో ఉండే పెట్రోల్ బంకుకు వెళ్లినా నో స్టాక్ బోర్డులే దర్శనం ఇచ్చాయి. పెట్రోల్, డీజిల్ కొరతలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పెట్రోల్ నిల్వలు లేక నందికొట్కూరు, జూపాడు బంగ్లా, పాములపాడు మండలలో ఫిల్లింగ్ స్టేషన్లు (పెట్రో బంకులు) మూత పడ్డాయి. ఇందులో 90 శాతం ప్రభుత్వ రంగ చమురు సంస్థలకు చెందినవే. పెట్రోల్ కొరత లేదని, వినియోగదారులు రెట్టింపు ఇంధనం తీసుకెళ్తుండడం వల్ల ప్రాంతాల్లో ఇబ్బందులు వస్తున్నాయని వాహనదారులు పేర్కొంటున్నారు.ఏ పెట్రోల్ బంక్ లో చూసినా పెట్రో నిల్వలు లేక నో స్టాక్ బోర్డులు కనిపిస్తున్నాయి. జిల్లాలో అధికారిక లెక్కలు ప్రకారమే 9 పెట్రోల్ బంకులు పెట్రోల్, డీజిల్ నిల్వలు లేక మూత పడ్డాయి. ఒకటి రెండు బంకుల్లో పెట్రోల్ ఉందని తెలియగానే వాహనదారులు పరుగులు పెడుతున్నారు. పలు చోట్లు ఘర్షణలు చోటుచేసుకుంటున్నాయి.

**పెట్రోల్ రాకపోతే అవస్థలే :**

జిల్లాలో పెట్రోల్ 6 లక్షలు లీటర్లు, డీజిల్ 7 లక్షల లీటర్లు నిల్వలు ఉన్నాయని అధికారులు తెలిపారు. వారి లెక్కలు ప్రకారమే ఇది రెండు రోజులకు మించి సరిపోదు. గురువారం సాయంత్రంలోగా డీలర్లకు పెట్రోల్, డీజిల్ సరఫరా చేయకపోతే సగానికిపైగా పెట్రో బంకులు మూతపడే ప్రమాదం ఉంది. జిల్లా కేంద్రం ఉమ్మడి జిల్లాలో ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. గ్రామీణ ప్రాంతాలో ఉండే పెట్రోల్, డీజిల్ బంకులు మూతపడుతున్నాయి.

**ఎందుకీ పరిస్థితి..!**

అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య యుద్ధం భారత ఇంధన సరఫ రా వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతున్నదని ఓ చమురు సంస్థ ప్రతినిధి పేర్కొన్నారు. దీనికి తోడు ఆర్థిక సంవత్సరం ముగింపు సందర్భంగా ఇంధన సంస్థలు రుణం ఇవ్వకపోవడంతో, నగదు చెల్లిస్తేనే ట్యాంకర్లలో పెట్రోలు నింపుతున్నా యి. ప్రైవేట్ సంస్థలు పెట్రోల్, డీజిల్ లీటరుపై రూ. 4-5 వరకు పెంచాయి. రేపోమాపో ప్రభుత్వ రంగ సంస్థలు కూడా పెంచే అవకాశం ఉందని సమాచారం.

## రోడ్డు భద్రత, సైబర్ నేరాలు, డ్రగ్స్, మహిళల

# భద్రతపై అనపర్తి పోలీసుల అవగాహన

**రాజమహేంద్రవరం, ఏప్రిల్ 23 (ప్రజా ప్రతిభ) :**

తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు ఈస్ట్ జోన్ డిఎస్పి బి. విద్య సూచనలతో అనపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ సుమంత్ మరియు అనపర్తి ఎస్సై శ్రీను నాయక్ ఈరోజు అనపర్తి లోని జిబిఆర్ కాలేజీలో విద్యార్థులకు మరియు పీరా రామచంద్రపురం గ్రామస్తులకు రోడ్డు భద్రత, సైబర్ నేరాలు, డ్రగ్స్ దుష్ప్రభావాలు, మహిళలపై జరిగే నేరాలు, బాల్య వివాహాలు వంటి ముఖ్య అంశాలపై వివరంగా అవగాహన కల్పించారు. అదేవిధంగా, విద్యార్థులు లక్ష్యసాధనతో చదువులు కొనసాగిస్తూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.- విద్యార్థుల్లో చట్ట అవగాహన, నైతిక విలువలు పెంపొందించే కార్యక్రమాలు.- మహిళలు, పిల్లలపై జరిగే నేరాలపై అవగాహన కల్పన.- సైబర్ నేరాలు, డ్రగ్స్ దుష్ప్రభావాలపై హెచ్చరికలు.- యువతలో లక్ష్య సాధన, ప్రభుత్వ ఉద్యోగాలపై మార్గనిర్దేశం. వంటి అనేక అంశాలను వీడియో ప్రొజెక్టర్ ద్వారా షార్ట్ ఫిలింలో




చూపించి వాళ్ళలో అవగాహన కల్పించడం జరిగింది.ఈ అవగాహన కార్యక్రమం ద్వారా ప్రజల్లో మరింత భద్రతపై చైతన్యం పెంపొందించడమే లక్ష్యమని అనపర్తి పోలీసులు తెలియజేశారు.

# పోలవరం పాఠశాలలో వైభవంగా క్రీడోత్సవాలు

- విద్యార్థుల ప్రతిభకు వేదికగా క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలు
- ముఖ్య అతిథిగా క్రీడా సంస్థ డైరెక్టర్ పాల్గొన్నారు
- విజేతలకు పతకాలు, ప్రశంస పత్రాల అందజేత






**పోలవరం ప్రతినిధి, ఏప్రిల్ 23 (ప్రజా ప్రతిభ) :**
పోలవరం గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వార్షిక క్రీడోత్సవాలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి క్రీడా సంస్థ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన క్రీడా పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. వివిధ క్రీడా విభాగాల్లో పోటీలు నిర్వహించగా, విద్యార్థుల ఉత్సాహం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ప్రేక్షకులను ఆకట్టుకుని కార్యక్రమానికి మరింత రుచిని తెచ్చాయి. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, నాటికలు, గీతాలు హాజరైన వారిని మెప్పించాయి. విద్యార్థుల సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం ఈ ప్రదర్శనల ద్వారా స్పష్టంగా కనిపించాయి. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి ఎంతో దోహదపడతాయని తెలిపారు. క్రమశిక్షణ, పట్టుదల, సమన్వయం వంటి లక్షణాలు క్రీడల ద్వారా అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పతకాలు, ప్రశంస పత్రాలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు కార్యక్రమాన్ని ఆనందంగా ఆస్వాదించారు. పాఠశాలలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొని కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## ఎమ్మెల్సీ అనంతబాబును
# వెంటనే అరెస్టు చేయాలి

- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఆకుమర్తి చిన్న డిమాండ్



**రాజమహేంద్రవరం, ఏప్రిల్ 23 (ప్రజా ప్రతిభ) :**
రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన వీధి సుబ్రహ్మణ్యం హత్య కేసులో ప్రధాన నిందితుడు, ఎమ్మెల్సీ అనంతబాబును వెంటనే అరెస్టు చేయాలని మాదిగ రాజకీయ పోరాట సమితి (MRPS) వ్యవస్థాపక అధ్యక్షులు ఆకుమర్తి చిన్న మాదిగ డిమాండ్ చేశారు. గురువారం రాజమండ్రి గోకవరం బస్టాండ్ వద్ద ఉన్న బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకుమర్తి చిన్న మాట్లాడుతూ, తన సొంత కారు డ్రైవర్‌ను అత్యంత కిరాతకంగా హత్య చేసి, మృతదేహాన్ని 'డోర్ డెలివరీ' చేసిన ఘటన జరిగి మూడేళ్లు గడుస్తున్నా, నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. ఈ కేసులోని ప్రధానాంశాలు ఆయన ప్రస్తావిస్తూ కేసు నుంచి తప్పుకోవాలని సాక్షులను, బాధితులను అనంతబాబు అనుచరులు బహిరంగంగానే బెదిరిస్తున్నారని ఆరోపించారు. కొంతమంది అధికారులు నిందితుడిని కేసు నుంచి తప్పించేందుకు ప్రయత్నిస్తున్నారని, ఇది రాజ్యాంగ విరుద్ధమని ధ్వజమెత్తారు. కాకినాడ సమీరా అపార్ట్‌మెంట్ వద్ద బాధితులను చంపుతామని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, వెంటనే బాధితులకు, సాక్షులకు పోలీస్ రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రధాన డిమాండ్లు గా, కేసులో ఏ-1 ముద్దాయిగా ఉన్న అనంతబాబును, ఏ-2 గా ఉన్న ఆయన భార్యను తక్షణమే అరెస్టు చేయాలి. హత్య వెనుక ఉన్న కుట్రదారులందరినీ చట్టం ముందు నిలబెట్టాలి. దళిత (మాదిగ) కుటుంబాలకు రాష్ట్రంలో రక్షణ కల్పించాలిని డిమాండ్ చేశారు. నిరసన అనంతరం ఈ అంశంపై జిల్లా జడ్జికి వినతిపత్రం ఇచ్చేందుకు బయలుదేరిన ఆకుమర్తి చిన్న మరియు ఎమ్మార్పీఎస్ నాయకులను త్రీ టౌన్ పోలీసులు అడ్డుకున్నారు. దీంతో అక్కడ స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. సాక్ష్యం చెప్పేందుకు ధైర్యంగా ముందుకు వచ్చిన వారికి ఎమ్మార్పీఎస్ అండగా ఉంటుందని ఈ సందర్భంగా నేతలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కట్టా రాములు, మద్దాల యేసు పాదం, దొండపాటి కృష్ణాపర్, రాచర్ల మురళి, వుడమల నాగేశ్వరరావు, బోయినపల్లి సుందరయ్య, బొడ్డపాటి నాగేశ్వరరావు, తాతపూడి రాజేష్, ఎల్లబెల్లి ఝాన్సీ, మన్యలదుర్గ, పెండ్యాల కుమారి, కొత్తలంక రమణ, మాతా మాలతి తదితరులు పాల్గొన్నారు.

# పోషన్ ఫక్వాడ్ కార్యక్రమం..చిన్నారుల ఆరోగ్యానికి సమగ్ర చైతన్యం

- చిన్నారుల పోషణ, మెదడు అభివృద్ధిపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు
- గర్భిణీలు, బాలింతలకు సమతుల ఆహారంపై మార్గదర్శనం
- అంగన్వాడీ, ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో నిర్వహణ

**జీలుగుమిల్లి, ఏప్రిల్ 23 (ప్రజా ప్రతిభ) :**
జీలుగుమిల్లి మండలంలోని కామయ్యపాలెం సెక్టార్‌లో బుట్టాయగూడెం ప్రాజెక్టు పరిధిలో పోషన్ ఫక్వాడ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల తల్లులకు పోషకాహారం ప్రాముఖ్యతపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ముఖ్యంగా శిశువుల జననం నుంచి ఆరు సంవత్సరాల వయస్సు వరకు సరైన పోషణ, సంరక్షణ ఎంతో కీలకమని వివరించారు. ఈ దశలో పిల్లల మెదడు అభివృద్ధి వేగంగా జరుగుతుందని, అందువల్ల పోషకాహారం, శుభ్రత, టీకాలు వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని సూచించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాల్లో భాగంగా సమతుల ఆహారం తయారీ విధానం, స్థానికంగా లభించే పోషక పదార్థాల వినియోగం, తల్లి పాల ప్రాముఖ్యత, రక్తహీనత నివారణ, శుభ్రత పాటించే విధానాలు వంటి అంశాలపై వివరించారు. చిన్నారుల ఎదుగుదలను పర్యవేక్షించే విధానం, ఆరోగ్య పరీక్షల ప్రాముఖ్యతను కూడా తెలియజేశారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని తల్లులకు సూచించారు. గ్రామస్థాయిలో పోషణపై చైతన్యం పెంపు ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమాన్ని సూపర్వైజర్ వి. లక్ష్మీదేవమ్మ పర్యవేక్షణలో నిర్వహించగా అంగన్వాడీ ఉపాధ్యాయులు, ఆరోగ్య సిబ్బంది చురుకుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలు తల్లులకు ప్రత్యక్షంగా సూచనలు అందిస్తూ, పిల్లల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. గ్రామ మహిళలు, గర్భిణీలు, బాలింతలు పెద్ద సంఖ్యలో హాజరై పోషణపై అవగాహన పొందారు. కార్యక్రమం ద్వారా గ్రామాల్లో ఆరోగ్యంపై సానుకూల దృక్పథం పెంపొందినట్లు తెలిపారు.




## మహిళా బిల్లుపై బీజేపీ
# తప్పుడు ప్రచారం మానుకోవాలి

-ఎంపీ పురంధరేశ్వరి వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతల ఆగ్రహం



**రాజమహేంద్రవరం, ఏప్రిల్ 23 (ప్రజా ప్రతిభ) :**
మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలో బీజేపీ ప్రభుత్వం, ఎంపీ పురంధరేశ్వరి చేస్తున్న అసత్య ప్రచారాలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండించింది. దేశంలో మహిళా సాధికారత కోసం నిరంతరం కృషి చేస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అని, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు ఎప్పుడూ రిజర్వేషన్లకు అనుకూలంగానే ఉన్నారని కాంగ్రెస్ రాజమండ్రి అర్బన్ జిల్లా అధ్యక్షుడు బాలేపల్లి మురళీధర్ స్పష్టం చేశారు. గురువారం మున్సిపల్ కాలనీలోని పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా బీజేపీ ద్వంద్వ నీతిని ఎండగట్టారు. మహిళా బిల్లు సాకుతో రాజ్యాంగంలోని 131వ అధికరణానికి సవరణ చేసి, డీలిమిటేషన్ ద్వారా రాజకీయ లబ్ధి పొందాలని బీజేపీ చూస్తోందని మురళీధర్ ఆరోపించారు. అందుకే 'ఇండి' కూటమి ఎంపీలు ఆ నిబంధనలను వ్యతిరేకించారని వివరించారు. డీలిమిటేషన్ పేరుతో ఉత్తర భారత రాష్ట్రాల్లో సీట్లు పెంచుకుని, దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేయాలని చూడటం బీజేపీ కుట్రలో భాగమేనని విమర్శించారు. 2023లో బిల్లు పాస్ అయినా, దాని అమలుపై ఇప్పటికీ స్పష్టత లేదని, డీలిమిటేషన్ ప్రక్రియ పూర్తి కావడానికి ఏళ్లు పడుతుందని.. మరి మహిళా బిల్లు ఎప్పుడు అమలు చేస్తారని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ పుణ్యమా అని ఎంపీగా గెలిచి, కేంద్ర మంత్రి పదవి అనుభవించిన పురంధరేశ్వరి.. ఇప్పుడు పార్టీ మారి కాంగ్రెస్ అగ్రనేతలపై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. ఈ సమావేశంలో పీసీసీ ఉపాధ్యక్షుడు ఎస్.మార్టిన్ లూథర్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు మోతా శారద, నిడదవోలు కో-ఆర్డినేటర్ మేడవరపు భద్రం దొర, డాక్టర్స్ సెల్ చైర్మన్ రాజశేఖర్, సింధియా రాణి, దేవత సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీపై బురదజల్లడం మానుకోకపోతే తగిన గుణపాఠం చెబుతామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు.

## ప్రభుత్వాలు మారిన అభివృద్ధి
# శున్యం అనడానికి నిదర్శనం

- సిరిపురం జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రాంగణం



**ప్రత్తిపాడు/తుని, ఏప్రిల్ 23(ప్రజా ప్రతిభ) :**




ఏలేశ్వరం మండలం సిరిపురం గ్రామంలో సుమారు 30 సంవత్సరాలపైబడికొనసాగుతున్న స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ నందు కనీస వసతులకి సైతంనోచుకోకపోవడం విద్యార్థిని విద్యార్థుల కి సైతం అంతుచిక్కని సమస్య గా మారింది. వివరాల్లోకి వెళితే స్థానిక హై స్కూల్ నందు గ్రామం లో విద్యార్థిని విద్యార్థులేకాకుండాచుట్టువక్కల గ్రామాలనుంచి సుమారు 400కు పైబడి స్కూల్ నందు చదువుతున్నారు. గ్రామంలో డంపింగ్ యార్డ్ లేక స్కూలు ఆవరణ చుట్టూ కుప్పలు తెప్పలుగా చెత్తను వేయడం వల్ల విద్యార్థినీ విద్యార్థుల అనారోగ్యానికి శాపం గా మారుతుంది. ప్రధానంగా విద్యార్థినులకుఊ బాత్రూం వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల, అర కోర ఉన్నప్పటికీ శుభ్రత లోపించడం వల్ల విద్యార్థినీ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకుగురవుతున్నారు. టైం కి వచ్చామా. పాఠాలు చెప్పామాజీతాలుతీసుకున్నామా టైం కి వెళ్ళిపోయామ.. అన్నట్లుస్కూల్వాతావరణాన్ని పట్టించుకోని ఉపాధ్యాయుల వైఖరి ఒకవైపు ఎన్నిసార్లు కంప్లైంట్ ఇచ్చిన సరే పట్టించుకోని అధికారుల వైఖరి మరోవైపు ప్రభుత్వం విద్యార్థినీ విద్యార్థులకు అందించే నాటి అమ్మఒడి నుంచి నేటి తల్లి కి వందనం వరకు ఇచ్చే 15 వేలు కి 2 వేలు ప్రత్యేకించి స్కూల్లో మరమ్మత్తుల కోసంఅని స్కూల్ శుభ్రత కోసం అని తీసుకుంటున్న డబ్బులు ఏమైపోతున్నట్టు. స్కూలు ఆవరణలో పెట్టిన సిసి కెమెరాలుఏమయ్యాయి. అసలు విద్యార్థిని విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించని స్కూల్ యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న తల్లిదండ్రులు. గ్రామంలో ఉన్న చెత్తని అంత తీసుకొచ్చి స్కూల్ఆవరణలో వేయడం పట్ల పంచాయతీ అధికారుల పనితీరు కళ్లకు కట్టినట్లు కనిపిస్తుంది.

## యర్రవరం జిల్లా పరిషత్
# పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు





**ప్రత్తిపాడు/తుని, ఏప్రిల్23 (ప్రజా ప్రతిభ) :**
పి.ఎం.శ్రీ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో పాఠశాల వార్షిక దినోత్సవం అంగరంగ పాఠశాల ప్రధానోపాధ్యాయులు యన్.కన్నబాబు అధ్యక్షతన పాఠశాల వార్షికోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. పీఎం శ్రీ కార్యక్రమాల కింద నిర్వహించిన విద్యా వైజ్ఞానిక విహారయాత్రలు, జాతీయ పండుగల వేడుకలు, నో బ్యాగ్ డే కార్యక్రమాలు, స్వచ్ఛ ఆంధ్ర -- స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాలు, ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యక్రమాలు తదితర అంశాలను వివరించారు. అలాగే పాఠశాలలో మౌలిక వసతుల అభివృద్ధి, జి.ఎఫ్.ఎల్.ఎన్., బ్రిడ్జ్ కోర్స్ అమలు, తల్లిదండ్రులు--పాఠశాల యాజమాన్య కమిటీ సమావేశాలు, విద్యార్థుల విద్యా మరియు సహ పాఠ్యాంశాలలో సాధించిన ప్రగతి, వైద్య ఆరోగ్య కార్యక్రమాలు, జల్ పక్వాడ కార్యక్రమం, భారతీయ జనగణన 2027 స్వీయ గణాంక విధానం వంటి అంశాలపై తల్లిదండ్రులు, విద్యార్థులకు విపులంగా అవగాహన కల్పించారు. పాఠశాల అభివృద్ధికి సమాజ భాగస్వామ్యం ఎంతో కీలకమని, అందరూ తమ వంతు సహకారం అందించాలని ప్రధానోపాధ్యాయులు కోరారు. విద్యాశాఖ ఆదేశాల మేరకు వేసవి సెలవుల సమయంలో అభ్యసనలో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తర్ఫీదు, ఎన్ఎంఎంఎస్, నవోదయ ప్రవేశ పరీక్షలకు శిక్షణ, స్పోకెన్ ఇంగ్లీష్, శాస్త్రీయ నృత్యం, సంగీతం వంటి అంశాలలో వేసవి శిక్షణా శిబిరం నిర్వహించనున్నట్లు తెలియజేశారు. ఈ అవకాశాన్ని గ్రామంలోని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ సభ్యులు సంఘం రమేష్, రత్న కుమారి, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. భారతీయ జనగణన 2027 సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖన పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. చివరిగా విద్యార్థులు సమాజ సందేశాత్మక గీతాలు, జానపద నృత్యాలు, విద్యా ప్రేరణాత్మక కార్యక్రమాలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. కార్యక్రమాల రూపకల్పనలో విశేష కృషి చేసిన వ్యాయామ శాస్త్ర ఉపాధ్యాయురాలు జి.స్వరూపారాణి ప్రధానోపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

# దర్జాగా అరకులోయ దసుధ
# లాడ్జి ఎదురుగాగిరిజనేతరుడు అక్రమ కట్టడాలు

- అక్రమ కట్టడాలను నివారించడంలో
విఫల మౌతున్న స్థానిక రెవెన్యూ శాఖ
- పంచాయితీ ప్రత్యేక అధికారులు 1/70 చట్టానికి తూట్లు





**అరకులోయ, ఏప్రిల్ 23( ప్రజా ప్రతిభ):**

ప్రముఖ పర్యాటక కేంద్రమైన అరకులోయ పట్టణం రైల్వే రిక్వెస్ట్ స్టాపు వద్ద ఉన్న దాసుధ లాడ్జి ఎదురుగా ఓ గిరిజనేతరుడు చర్చగా అక్రమ నిర్మాణ పనులు శర వేగంగా జరుగుతున్నప్పటికీ స్థానిక రెవెన్యూ శాఖ మరియు పెదలబు డు పంచాయితీ ప్రత్యేక అధికారులుపట్టించుకోవడంలే ని స్థానిక గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అరకు లోయ పట్టణంలో 1/7 చట్టాన్ని తూట్లు పొడుస్తూ యదేచ్ఛగా అక్రమణా నిర్మాణాలు చేపడుతున్న అరికట్టడంలో సంబంధిత శాఖ అధికారులు చర్యలు చేపట్టకపోవడం వల్లే యదేచ్ఛగా అక్రమకట్టడాలుజరుగుతున్నాయని పలు రాజకీయ పార్టీల నాయకులు మహిళా సంఘాలు, ఆదివాసి గిరిజన సంఘాలు వ్యతిరేకిస్తున్నప్పటికీ స్థానిక రెవిన్యూ మరియు పంచాయతీ ప్రత్యేక అధికారులు మాత్రం చట్టాలను అమలు చేయకపోవడం విచారకరమని స్థానిక మహిళలు చెబుతున్నారు. పట్టణంలో దర్జాగా ఓ గిరిజనేతరుడు బహిరంగంగా అక్రమ కట్టడాలు చేస్తున్నప్పటికీ సంబంధిత అధికారులకు కనిపించకపోవడం ఏమటని ఈ ప్రాంత స్థానికులు చర్చించుకుంటున్నారు. అలాగే పద్మాపురం పంచాయతీ ఎండపల్లి వలస గంగమ్మ తల్లి గుడి ఎదురుగా బినామీ పేరుతో అక్రమ నిర్మాణాలు చేస్తున్న స్థానిక పద్మాపురం విఆర్ఓ గాని పంచాయతీ ప్రత్యేక అధికారి గాని అక్రమ కట్టడాలను అరికట్టడం లేదని చుట్టుపక్కల నివాసం ఉంటున్న పలువురు ప్రజలు చర్చించుకుంటుండడం విశేషం. అయితే అరకులోయ పట్టణం అలాగే ఎండపల్లి వలస పట్టణంలో యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు మాత్రం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తుండడం వల్ల ఆయా అధికారుల తీర్పట్ల ఆమ్యాన్లు తీసుకుంటున్నట్లు పలు గిరిజన సంఘాలతో పాటు మహిళా సంఘాలు చెబుతున్నారు. అక్రమ కట్టడాలను నిర్వహిస్తున్న మేస్త్రులు సైతం ఆయా అధికారులు కళ్ళు గప్పుతూ అధికారులను మంచిగా చేసుకొని పనులు చేస్తున్నారని బహిరంగంగానే స్థానికులు చర్చించుకుంటున్నారు. అరకులోయ పట్టణములు అలాగే పట్టణంలో దర్జాగా అక్రమ నిర్మాణం జరుగుతున్న కాని రెవెన్యూ గాని పంచాయతీ అనుమతులు లేకుండానే నిర్మాణం చేపడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా రెండు ప్రాంతాలలో గిరిజ నేతలు అక్రమంగా నిర్మిస్తున్న అక్రమ కట్టాడాలని నిలిపివేయాల్సిందిగా ఈ ప్రాంతస్థానికులు కోరుతున్నారు.

## చిలకల గడ్డ అంగన్వాడీ
## సెంటర్‌లో కలజాతర కార్యక్రమం

- ముఖ్యతిధిగా అనంతగిరి (ఎం పి పి )టీ. మితుల





**అనంతగిరి, న్యూస్ :అరకులోయ,ఏప్రిల్ 23:(ప్రజాప్రతిభ ):**

అనంతగిరి మండలం చిలకలగెడ్డ గ్రామం నందు అంగన్వాడి సెంటర్ పరిధిలో కళా జాతర ప్రోగ్రామ్ అనేది ఏర్పాటు చేయడమైనది. ఈ ప్రోగ్రాం లో ముఖ్యతిదిగా పాల్గొన్న ఎం పి పి మితుల మాట్లాడుతూ పోషన్ పక్వాడ భాగంగానిర్వహించిన కార్యక్రమం చాలా మంచి ఆలోచన దీన్ని మనం సద్వినియోగం చేసుకోవాలని బాల్యవివాహాలు గూర్చి పౌష్టిక ఆహారం గూర్చి అలాగే అంగన్వాడి సెంటర్ ను ఎవరైతే లబ్ధిదారులు ఉంటారో వాళ్లకు వచ్చే (ఐవిర్ ఎస్) గూర్చి అలాగే ఆడవాళ్ళకి చదువుకోవడం ఎంత అవసరమనేది అలాగే మొబైల్స్ పిల్లలు వాడకూడదు అని జంక్ ఫుడ్ బయట దొరికే ఆహార పదార్థాలు తినకూడదని అలాగే ఆడపిల్ల అయితే 18 సంవత్సరాలుమగ పిల్లలై అయితే 21 సంవత్సరాలు నిండితేగాని పెళ్లి చేసుకోకూడదు చాలా చక్కగా వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్నా. అనంతగిరి సిడిపిఓ ఎన్.సుగుణ మాజీ సర్పంచ్ ఎం.అప్పారావు ఐసిడిఎస్ సూపర్వైజర్ జి కృష్ణవేణి పంచాయతీ కార్యదర్శి సచివాలయం స్టాప్ గ్రామ పెద్దలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లా కలెక్టర్ ని హైడ్రోపవర్
## ప్రాజెక్ట్ వ్యతిరేక పోరాట కమిటీ సభ్యులు



**అరకులోయ, ఏప్రిల్ 23 ( ప్రజా ప్రతిభ ):**

అల్లూరి సీతారామరాజు జిల్లా అరకువేలి, అనంతగిరి, హుకుంపేట మండలానికి చెందిన హైడ్రోపవర్ ప్రాజెక్ట్ ప్రభావిత పంచాయితీ వ్యతిరేక కమిటీ సభ్యులు మరియు గిరిజన సంఘం ఆధ్వర్యంలో అల్లూరి జిల్లా కలెక్టర్ ని కలసి హైడ్రోపవర్ ప్రాజెక్ట్ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జిఓలు 51,13,02లను వెంటనే రద్దుచేయాలనీ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి. అప్పలనర్స పోరాట కమిటీ కన్వీనర్ మజ్జి.కృష్ణంరాజు, మజ్జి. సురేష్ మజ్జివలస,బస్కి పంచాయితీ కన్వీనర్ బురిడీ. దశరద్, అనంతగిరి కన్వీనర్ ఎస్. కొండలరావు భూర్జ పంచాయితీ ఎంపీటీసీ, మధ్య హరి, సోనాభ పంచాయితీ సర్పంచ్, ఎంపీటీసీ, మాజీ సర్పంచ్ బొజ్జన్న తదితరులు పాల్గొన్నారు.

## మే 5న కొయ్యూరులో
## ఏపీయూడబ్ల్యూజే జిల్లా మహాసభ

- రాష్ట్ర కార్యదర్శి సీహెచ్ బీల్ స్వామి



**కొయ్యూరు, ఏప్రిల్ 23, (ప్రజా ప్రతిభ):**

ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఏపీయూడబ్ల్యూజే) జిల్లా మహాసభను మే నెల 5వ తేదీన కొయ్యూరు మండలంలో నిర్వహించనున్నట్లు ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి సీహెచ్ బీల్ స్వామి తెలిపారు. ఈమేరకు, కొయ్యూరు మండల విలేఖరులు, సీనియర్ జర్నలిస్టులు, చింతపల్లి ప్రెస్ క్లబ్ కార్యదర్శి డీ.పద్మరాజు, స్టేట్ కౌన్సిల్ మాజీ సభ్యులు, పందిరి సత్యనారాయణ, శ్రీనివాస మూర్తి, కే.సత్యనారాయణ, ఎం.దొరబాబు, జే.సత్యనారాయణ, ఎన్.సత్తిబాబు, టీ.లవకుశ, వీ.వర సూర్య తదితరులతో గురువారం కొయ్యూరులో సమావేశమయ్యారు. మహాసభ ఏర్పాట్లపై చర్చించారు. అనంతరం మహాసభ వేదికను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, భారత గిరిజన సాయుధ పోరాటానికి ఊపిరిలూదిన అల్లూరి సీతారామరాజు నడయాడిన నేల కొయ్యూరు మండల కేంద్రంలో ఏపీయూడబ్ల్యూజే జిల్లా మహాసభను నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర యూనియన్ అధ్యక్షులు ఐవీ సుబ్బారావుతో నేరుగా మాట్లాడి ఈ తేదీని ఖరారు చేయడం జరిగిందన్నారు. మహాసభ నిర్వహణకు సంబంధించి సూచనలు చేశారు. సభ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## దళితుల స్మశాన వాటికల
## సమస్యలను పరిష్కరించాలి

- ఎస్సీ కమిషన్ ఛైర్మన్‌కు కెవిపిఎస్ విన్నపం



**మార్కాపురం జిల్లా ప్రతినిధి / కొండ్రు వెంకటేశ్వర్లు, ఏప్రిల్ 23( ప్రజా ప్రతిభ)**

మార్కాపురం ప్రాంతంలోని దళితులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను, ముఖ్యంగా స్మశాన వాటికల దుస్థితిని వెంటనే పరిష్కరించాలని కోరుతూ కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి మార్కాపురం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కే.ఎస్ జోహార్ కి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి జవాజి రాజు మాట్లాడుతూ, మార్కాపురం పట్టణంలోని 10 బ్లాక్‌లకు సంబంధించిన స్మశాన వాటిక ప్రస్తుతం నీటి కుంటగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.వర్షాకాలంలో నీరు నిలిచిపోవడం వల్ల చనిపోయిన వారిని పూడ్చడానికి వీలు లేకుండా పోతోంది. ఆ సమయంలో శవాలను ఇతర ప్రాంతాలకు తీసుకువెళ్లాల్సిన దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడుతోంది. సదరు స్మశాన స్థలంలో మట్టి పోసి చదును చేయాలని, చుట్టూ రక్షణ గోడ (కాంపౌండ్ వాల్) నిర్మించి, నీటి సౌకర్యం కోసం డీ–బోర్ ఏర్పాటు చేయాలని కోరారు. స్మశాన వాటికకు హద్దులు నిర్ణయించి, భూ అక్రమదారుల నుండి కాపాడాలని జవాజి రాజు విజ్ఞప్తి చేశారు. అక్కడ కూడా రక్షణ గోడ, డీ–బోర్ సౌకర్యం కల్పించాలని కోరారు.మార్కాపురం ప్రాంతంలోని పలు గ్రామాల్లో దళితులు స్మశాన స్థలం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా చింతకుంట్ల, గజ్జలకొండ, మాలింతపాడు, మిటమినిపల్లె తర్లుపాడు మండలంలోని సూరేపల్లి, గానుగపెంట, గొల్లపల్లె.వినతి పత్రాన్ని స్వీకరించిన ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కే.ఎస్. జోహార్ సానుకూలంగా స్పందించారు. త్వరలో జరగబోయే అభివృద్ధి కమిటీ సమావేశాల్లో ఈ అంశాలను చర్చించి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కొండేటి నగేష్, గుంటూరు విక్టర్, జమ్ముల నాగరాజు, బొప్పూరి నాగరాజు, బొప్పూరి సుధాకర్, బెజవాడ దేవ సహాయం, రెడ్డిపోగు గురయ్య, నిశనం పాపయ్య, కటికల వినోద్, వినుకొండ సునీల్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మా బాల నాగయ్య, బి. ఆదామ్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## విజయ భాస్కర్ రెడ్డిని
## పరామర్శించిన అన్నా రాంబాబు

**మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , ఏప్రిల్ 23,(ప్రజా ప్రతిభ):**

ప్రకాశం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న, మార్కాపురం మండలం దరిమడుగు గ్రామానికి చెందిన జవ్వాజి విజయ భాస్కర్ రెడ్డి అనారోగ్యంపై, ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే , మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు .విజయ భాస్కర్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్న అన్నా రాంబాబు, అవసరమైన అన్ని వైద్య సేవలు



అందించాలని సూచించాడు. చికిత్సలో ఎలాంటి లోపాలు ఉండకూడదని స్పష్టంగా పేర్కొంటూ, రోగి త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష వ్యక్తం చేశాడు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన ఆయన, పార్టీ తరఫున అవసరమైన సహాయం అందిస్తామని భరోసా ఇచ్చాడు. గ్రామానికి చెందిన నాయకులు, అనుచరులు కూడా ఆసుపత్రికి చేరుకుని పరిస్థితిని తెలుసుకుంటూ ఆందోళన వ్యక్తం చేశారు.స్థానికంగా గుర్తింపు పొందిన వ్యక్తి అనారోగ్యానికి గురవడంతో దరిమడుగు గ్రామంలో ఆవేదన నెలకొంది.ఆయన త్వరగా కోలుకుని ప్రజల్లోకి రావాలని గ్రామస్తులు ఆకాంక్షిస్తున్నారు.

## జనగణన అవగాహనకు
## విద్యార్థుల్లో పోటీ ఉత్సాహం



**మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , ఏప్రిల్ 23, (ప్రజా ప్రతిభ):**

మార్కాపురం జిల్లా, కొనకనమిట్ల మండలం, మర్రిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జనగణనపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్ పోటీలను ఘనంగా నిర్వహించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సూరె నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థుల్లో నాగమణి, చిన్న అలేఖ్య, పెద్ద అలేఖ్య, గురు షైనీ, ఎం శివకృష్ణ, మోహన్ మురళి, మోహన్ కృష్ణ, చంద్రమౌళి, అఖిల్ రాజు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను సాధించారు. ఒక్కో స్థానానికి ముగ్గురు చొప్పున విద్యార్థులను ఎంపిక చేసి వారికి మెడల్స్ అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన ప్రధానోపాధ్యాయుడు సూరె నాగేశ్వరరావు, ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే జనగణన దేశ అభివృద్ధికి కీలకమని తెలిపారు. ఒక ప్రాంతంలోని ప్రతి వ్యక్తి, వారి నివాసం, సామాజిక, ఆర్థిక పరిస్థితులపై సమగ్ర సమాచారం సేకరించడం ద్వారా ఖచ్చితమైన డేటా సిద్ధమవుతుందని వివరించారు. ఈ డేటా ఆధారంగా ప్రభుత్వ విధానాలు రూపొందుతాయని చెప్పారు.మండల అకడమిక్ కమిటీ సభ్యుడు మండ్ల రామాంజనేయులు మాట్లాడుతూ, జనగణనలో సామాజిక, ఆర్థిక, భౌతిక అంశాలకు సంబంధించిన మొత్తం 34 వివరాలు సేకరించబడతాయని తెలిపారు. ప్రతి కుటుంబం యొక్క మౌలిక వసతులు, ఆర్థిక స్థితిగతులు నమోదు చేయడం ద్వారా సమగ్ర చిత్రాన్ని పొందవచ్చని చెప్పారు.పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, మర్రిపాలెం కాంప్లెక్స్ సిఆర్ఎంఎటి శ్రీనివాసులు అభినందించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, అవగాహన పెంపొందిందని నిర్వాహకులు తెలిపారు.

## శ్రీ సీతారామచంద్రస్వామి
## తిరుణాళ్లలో కేపీ నాగార్జున రెడ్డి



**మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , ఏప్రిల్ 23,(ప్రజా ప్రతిభ ):**

మార్కాపురం జిల్లా,,గిద్దలూరు మండలం, తంబలపల్లె గ్రామంలో నిర్వహించిన శ్రీ సీతారామచంద్రస్వామి తిరుణాళ మహోత్సవం భక్తి శ్రద్ధలతో వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా గిద్దలూరు వైస్సార్సీపీ నియోజకవర్గ ఇంచార్జ్ కే.పి. నాగార్జున రెడ్డి ఆలయాన్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి సన్నిధిలో కుటుంబ సమేతంగా హాజరై ఆశీస్సులు పొందారు. తిరుణాళ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. వేద మంత్రాల నడుమ అర్చకులు నిర్వహించిన పూజా కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. గ్రామస్థులు, పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని భక్తి భావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా నాగార్జున రెడ్డి మాట్లాడుతూ, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామాల్లో ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ సంప్రదాయాలను కాపాడుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సారె వెంకట నాయుడు, గిద్దలూరు పట్టణ కన్వీనర్ మానం బాలి రెడ్డి, మండల కన్వీనర్ బత్తేమ్ ఓబుల్ రావు, రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కార్యదర్శి చేరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, నాయకులు శిరుమని రామాంజనేయులు, ఈదుల పాండురంగ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమం నిర్వహణ

**మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , ఏప్రిల్ 23,(ప్రజా ప్రతిభ):**

మార్కాపురం మండలం బిరుదుల నరవ గ్రామంలో ప్రకృతి వ్యవసాయం, ఎల్ నినో ప్రభావాలపై రైతు సేవా కేంద్ర సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం ప్రారంభంలో పిఎండిఎస్ విధానాన్ని అమలు చేసిన బి. గోవిందమ్మ రైతు పొలాన్ని సందర్శించి పంట పరిస్థితులను పరిశీలించారు.తరువాత మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో జరిగిన శిక్షణలో వ్యవసాయ విస్తరణ అధికారి కే. బుజ్జి బాయి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా భూసారం తగ్గకుండా పర్యావరణానికి అనుకూలంగా సాగు చేయవచ్చని వివరించారు. రసాయన ఎరువులు, పురుగు మందులు ఉపయోగించకుండా సహజ వనరులు, పశుసంపద ఆధారంగా పంటలు సాగు చేయడం వల్ల రైతులకు తక్కువ ఖర్చుతో మంచి దిగుబడులు లభిస్తాయని తెలిపారు. నేల ఆరోగ్యాన్ని కాపాడటంతో పాటు సేంద్రీయ కర్బన శాతం పెరిగి మొక్కలకు అవసరమైన పోషకాలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు.ఈ సందర్భంగా బ్రహ్మాస్త్రం తయారీ విధానాన్ని వివరించారు. ఒక పాత్రలో పది లీటర్ల నీరు తీసుకుని ఐదు రకాల ఆకులను మెత్తగా నూరి కలిపి మరిగించి కషాయం తయారు చేయాలని తెలిపారు. చల్లారిన తర్వాత వడకట్టి ఆరు లీటర్ల ద్రావణాన్ని రెండు వందల లీటర్ల నీటిలో కలిపి పది లీటర్ల ఆవు మూత్రం జోడించి ఒక ఎకరానికి పిచికారీ చేయాలని సూచించారు.ఈ ద్రావణం మూడు నెలల వరకు నిల్వ ఉండి ఆకు తినే పురుగులు, గొంగళి పురుగులను నియంత్రించడంలో సహాయపడుతుందని తెలిపారు.ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ లలితమ్మ మాట్లాడుతూ పిఎండిఎస్ విధానం, విత్తన గుళికల ప్రాముఖ్యతపై వివరించారు. విత్తన గుళికల ద్వారా వాతావరణ మార్పులను తట్టుకునే శక్తి పెరుగుతుందని, వ్యాధులు, పురుగుల నుంచి రక్షణ లభిస్తుందని చెప్పారు.విత్తనాలను బీజామృతంతో శుద్ధి చేసి బంకమట్టి, ఘనజీవామృతం పొడి, బూడిద పొరలతో గుళికలు తయారు చేయాలని సూచించారు. ఈ విధంగా తయారైన విత్తనాలు ఆరు నెలల వరకు జీవంతో నిల్వ ఉండి తక్కువ



వర్షపాతం ఉన్నా మొలకెత్తే సామర్థ్యం కలిగి ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో డౌట్ ప్రూఫ్ నమూనాలు, ఆఫ్ మూన్ నమూనాలపై కూడా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఎం. సునీల్ నాయక్, మాస్టర్ ట్రైనర్ లలితమ్మతో పాటు మండలంలోని రైతు సేవా కేంద్రాల సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రమాదకర మలుపుల
## వద్ద కాన్వెక్స్ మిర్రర్లు ఏర్పాటు



**మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , ఏప్రిల్ 23,(ప్రజా ప్రతిభ):**

మార్కాపురం జిల్లా, ప్రమాదాలు ఎక్కువగా చోటుచేసుకునే మలుపుల వద్ద భద్రతా చర్యల భాగంగా, కాన్వెక్స్ మిర్రర్లను ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు, డీఎస్పీ నాగరాజు సూచనలతో పెద్దారవీడు మండలంలోని, పలు ప్రమాదకర మలుపుల వద్ద ఈ మిర్రర్లు అమర్చడం జరిగింది. పెద్దారవీడు ఎస్ఐ సైదుబాబు ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా,మలుపుల వద్ద ఎదురుగా వచ్చే వాహనాలు ముందుగానే స్పష్టంగా కనిపించేలా సౌకర్యం కల్పించారు. ముఖ్యంగా సన్నని రహదారులు, ఎత్తైన మలుపులు ఉన్న ప్రదేశాల్లో ఈ మిర్రర్లు ఎంతో ఉపయోగకరంగా ఉండనున్నాయి.రాత్రివేళల్లో, పొగమంచు సమయంలో డ్రైవర్లు ఎదురుగా వచ్చే వాహనాలను గుర్తించడంలో ఇబ్బందులు పడుతుంటారు. ఈ నేపథ్యంలో కాన్వెక్స్ మిర్రర్లు ఏర్పాటు చేయడం వల్ల ప్రమాదాల అవకాశాలు గణనీయంగా తగ్గుతాయని పోలీసులు భావిస్తున్నారు. స్థానికులు కూడా ఈ చర్యను స్వాగతిస్తున్నారు.రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు పోలీసులు నిరంతరం చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటిస్తూ, వేగ నియంత్రణతో వాహనాలు నడపాలని సూచించారు. డ్రైవర్లు జాగ్రత్తగా ప్రయాణించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని పేర్కొన్నారు.ప్రజల ప్రాణ భద్రతే లక్ష్యంగా ఇటువంటి చర్యలు కొనసాగుతాయని తెలిపారు.

## భగీరథ మహర్షి జయంతి
## వేడుకల్లో అన్నా రాంబాబు



**ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఏప్రిల్ 23, (ప్రజా ప్రతిభ):**

మార్కాపురం పట్టణంలో భగీరథ వంశస్తుల సేవా సంఘం ఆధ్వర్యంలో, శ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జ్ అన్నా రాంబాబు హాజరై, భగీరథ మహర్షి విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భగీరథ మహర్షి త్యాగం, అచంచల సంకల్పం, అపారమైన దీక్ష ప్రతి మనిషికి ఆదర్శమని అన్నారు. గంగను భూమికి తీసుకువచ్చిన ఆయన మహోన్నత కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని పేర్కొన్నారు. లక్ష్య సాధనలో



ఎంతటి అడ్డంకులు ఎదురైనా వెనుదిరగకుండా కృషి చేయాలని, సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భగీరథ మహర్షి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. సేవా సంఘం సభ్యులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, భగీరథ వంశస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహర్షి సేవలను స్మరించుకున్నారు. యువతలో చైతన్యం కలిగించేలా కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం సభలో పలువురు నాయకులు భగీరథ మహర్షి జీవితం, ఆయన చేసిన తపస్సు, గంగావతరణం వంటి విశిష్ట అంశాలను వివరించారు. సమాజంలో ఐక్యత, సేవా భావం పెంపొందించుకోవాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. కార్యక్రమం ముగింపులో పాల్గొన్న వారికి ప్రసాదం పంపిణీ చేశారు.

## యాళ్లురి వారి వివాహ
## మహోత్సవంలో పాల్గొన్న అన్నా రాంబాబు




**మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , ఏప్రిల్ 23, (ప్రజా ప్రతిభ):**

మార్కాపురం జిల్లా, గిద్దలూరు పట్టణంలో యాళ్లురి కుటుంబ వివాహ మహోత్సవం, అట్టహాసంగా నిర్వహించబడింది. పట్టణంలోని ముత్తుముల భాస్కర్ రెడ్డి కళ్యాణమండపం వేదికగా యాళ్లురి నారాయణరెడ్డి, రమాదేవి దంపతుల కుమారుడు శశాంక్ వివాహం వర్షితతో శుభముహూర్తంలో వైభవంగా జరిగింది. వివాహ మండపం పూలతో అలంకరించబడగా, వేద మంత్రోచ్చారణల మధ్య సాంప్రదాయ పద్ధతుల్లో వివాహ కార్యక్రమం సాగింది. ఈ వివాహ వేడుకకు గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే , మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు హాజరయ్యాడు. వధూవరులను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం ఆనందభరితంగా, సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించాడు. కుటుంబ సభ్యులతో ముచ్చటిస్తూ, కొత్త జీవితంలో పరస్పర అవగాహన, గౌరవం ఎంతో ముఖ్యమని సూచించాడు. వివాహానికి ప్రాంతీయ నాయకులు, పార్టీ కార్యకర్తలు, బంధుమిత్రులు, ఆత్మీయులు పెద్ద సంఖ్యలో హాజరై వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమం మొత్తం ఆనందోత్సాహాల మధ్య సాగగా, అతిథులకు సాంప్రదాయ విందు ఏర్పాటు చేశారు.వివాహ వేడుక సందర్భంగా స్థానికంగా ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. కుటుంబ సభ్యులు వచ్చిన అతిథులను ఆత్మీయంగా ఆహ్వానిస్తూ, కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు వధూవరులకు అభినందనలు తెలియజేస్తూ, వారి భవిష్యత్తు శ్రేయోభిలాషించారు.

## దశదినకర్మలో పాల్గొని
## నివాళులర్పించిన వైఎస్ఆర్సిపి నాయకులు

**- ప్రకాశం జిల్లా వైఎస్ఆర్సిపి**
**అధ్యక్షుడు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి**
**- జిల్లా పరిషత్ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ**



**ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఏప్రిల్ 23, (ప్రజా ప్రతిభ):**

ప్రకాశం జిల్లా, చీమకుర్తి మండలంలో గోగినేని వెంకటేశ్వర్లు కుటుంబంలో, చోటుచేసుకున్న విషాద ఘటన నేపథ్యంలో,నిర్వహించిన డాక్టర్ గోగినేని పూజిత మాదాల దశదినకర్మ కార్యక్రమం, గురువారం భావోద్వేగ వాతావరణంలో జరిగింది. కుటుంబ సభ్యులు, బంధువులు, సన్నిహితులు పెద్ద సంఖ్యలో హాజరై మృతురాలికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి దర్శి నియోజకవర్గ ఎమ్మెల్యే , ప్రకాశం జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి హాజరై, మృతురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయనతో పాటు జిల్లా పరిషత్ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, చీరాల ఇంచార్జ్ కరణం వెంకటేష్ బాబు, మాజీ మంత్రి, సంతనూతలపాడు నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ మేరుగు నాగార్జున, ఒంగోలు పార్లమెంటు పరిశీలకుడు బత్తుల బ్రహ్మానంద రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు గోగినేని కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ కఠిన సమయంలో ధైర్యంగా నిలబడాలని సూచించారు. మృతురాలి సేవలు, వ్యక్తిత్వం గురించి గుర్తుచేసుకుంటూ ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. గ్రామ ప్రజలతో కలిసిమెలిసి ఉండే స్వభావం, సేవాభావం కలిగిన వ్యక్తిగా పూజిత మాదాల గుర్తుండిపోతారని పలువురు పేర్కొన్నారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి మన్నం శ్రీధర్ బాబు, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి తెల్లమేకల గాంధీ, చిన్నపరెడ్డి మస్తాన్ రెడ్డి, బూసరపల్లి సొసైటీ మాజీ చైర్మన్ కత్తి రమణారెడ్డి, నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షుడు బొడ్డు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. భారీగా పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు హాజరై కుటుంబానికి సంఘీభావం తెలిపారు.

## వివాహ వేడుకకు హాజరై వధూవరులను
## ఆశీర్వదించిన కేపీ.నాగార్జున రెడ్డి



**మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , ఏప్రిల్ 23, (ప్రజా ప్రతిభ):**

మార్కాపురం జిల్లా, గిద్దలూరు పట్టణం, నరవ రోడ్‌లోని శ్రీ రామ కళ్యాణ మండపంలో గురువారం నిర్వహించిన యాలూరి నారాయణ రెడ్డి కుమారుని వివాహ వేడుక ఘనంగా జరిగింది. ఈ వేడుకకు గిద్దలూరు నియోజకవర్గ ఇంచార్జి కె.పి. నాగార్జున రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. వివాహ కార్యక్రమం సంప్రదాయబద్ధంగా, కుటుంబ సభ్యులు మరియు ఆహ్వానితుల సమక్షంలో ఆనందోత్సాహాల మధ్య కొనసాగింది. ఈ సందర్భంగా నాగార్జున రెడ్డి వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి దాంపత్య జీవితం సుఖశాంతులతో నిండాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా ముచ్చటించి, వారి ఆనందంలో భాగస్వామ్యమయ్యారు.ఈ కార్యక్రమానికి వైఎస్సార్సిపి పార్టీకి చెందిన పలువురు నాయకులు, స్థానిక ప్రముఖులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమం సజావుగా కొనసాగేందుకు నిర్వాహకులు చేసిన ఏర్పాట్లు ప్రశంసనీయంగా నిలిచాయి.వివాహ వేడుకలో పాల్గొన్న అతిథులు వధూవరులను ఆశీర్వదిస్తూ, వారి భవిష్యత్తు జీవితం విజయవంతంగా ఉండాలని కోరుకున్నారు. మొత్తం కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో, ఆనందభరితంగా ముగిసింది.

## అకుంఠిత దీక్షకు ప్రతీక భగీరథ మహర్షి





**మార్కాపురం జిల్లా బ్యూరో / లుంజల శేఖర్ , ఏప్రిల్ 23, (ప్రజా ప్రతిభ):**

మార్కాపురం జిల్లా, అకుంఠిత దీక్ష, అచంచల పట్టుదలకు ప్రతీకగా నిలిచిన మహర్షి భగీరథుడని,జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత అన్నారు. గురువారం మార్కాపురం పట్టణంలోని విద్యుత్ కార్యాలయం సమీపంలో, భగీరథ మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహర్షి విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, మహోన్నత లక్ష్య సాధన కోసం భగీరథుడు వేల సంవత్సరాలు తపస్సు చేసి గంగానదిని భూమిపైకి తీసుకురావడంలో సఫలీకృతుడయ్యాడని వివరించారు. బ్రహ్మదేవుని అనుగ్రహం కోసం ఒంటి కాలుపై దీక్షతో తపస్సు చేసిన ఆయన జీవితం మనకు ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు.సంకల్ప బలం ఉంటే అసాధ్యమేమీ లేదనే సందేశాన్ని భగీరథ మహర్షి చరిత్ర అందిస్తుందని, విద్యార్థులు, యువత ఆయన ఆదర్శాలను అనుసరించాలని సూచించారు.భావితరాలకు ఈయన గొప్పతనాన్ని చేరవేయాల్సిన బాధ్యత సమాజంపై ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు పీవీ కృష్ణారావు, ఉప్పర, సగర సంఘాల నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంతోనే ఆరోగ్యప్రదమైన పంటలు

**- వ్యవసాయ అధికారి కె. ప్రకాష్ రావు**




**మార్కాపురం జిల్లా ప్రతినిధి / కొండ్రు వెంకటేశ్వర్లు ఏప్రిల్ 23( ప్రజా ప్రతిభ)**

ప్రస్తుత తరుణంలో రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి, ప్రకృతి వనరులతో పండించే సాగు పద్ధతులే రైతులకు, వినియోగదారులకు మేలు చేకూరుస్తాయని వ్యవసాయ అధికారి కె. ప్రకాష్ రావు అన్నారు. రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో రైతు సేవా కేంద్రం సిబ్బందికి మరియు సి.ఎన్.ఎఫ్ ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి ఏర్పాటు చేసిన రెండు రోజుల శిక్షణా కార్యక్రమం గురువారం ఘనంగా ప్రారంభమైంది.మొదటి రోజు శిక్షణలో భాగంగా వ్యవసాయ అధికారి ప్రకాష్ రావు మాట్లాడుతూ.. ఎటువంటి రసాయనాలు వాడకుండా, అందుబాటులో ఉన్న సహజ వనరులతో తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడిని ఎలా సాధించవచ్చో వివరించారు. పశుసంపదను పెంపొందించుకుంటూ, ప్రతి రైతు తనకున్న భూమిలో కనీసం కొంత భాగంలోనైనా ప్రకృతి వ్యవసాయం చేయాలని పిలుపునిచ్చారు. దీనివల్ల విషరహిత ఆహారం లభించడమే కాకుండా, సాగు ఖర్చు తగ్గి రైతు ఆర్థికంగా బలపడతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ ప్రభాకర్ మాట్లాడుతూ మండలంలోని 11 గ్రామ పంచాయతీల్లో ఇప్పటికే ప్రకృతి వ్యవసాయాన్ని ప్రారంభించామని వెల్లడించారు. ప్రతి ఏటా సాగు భూమిని క్రమంగా ప్రకృతి వ్యవసాయం కిందకు తీసుకువచ్చి, రసాయన రహిత ఉత్పత్తులను ప్రజలకు అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ శిక్షణలో భాగంగా ప్రకృతి వ్యవసాయ పద్ధతులు, కషాయాల తయారీ, భూసార రక్షణ వంటి అంశాలపై సిబ్బందికి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ విభాగం ప్రతినిధులు, వివిధ గ్రామాల రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యర్రగొండపాలెం ప్రభుత్వ ఆసుపత్రి దుస్థితి

## - ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆగ్రహం, ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు

**ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఏప్రిల్ 23, (ప్రజా ప్రతిభ):**

మార్కాపురం జిల్లా, యర్రగొండపాలెం నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి దుస్థితి వెలుగులోకి వచ్చింది.ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అకస్మాత్తుగా ఆసుపత్రిని తనిఖీ చేయడంతో,అక్కడి వాస్తవ పరిస్థితులు బయటపడ్డాయి. ఆసుపత్రిలోని ప్రతి వార్డును పరిశీలిస్తూ, రోగులతో నేరుగా మాట్లాడిన ఆయనకు అనేక సమస్యలు బయటపడ్డాయి. రోగులు, వారి కుటుంబ సభ్యులు ఆసుపత్రిలో భోజన సదుపాయం తీవ్రంగా నాసిరకం స్థాయిలో ఉందని, సమయానికి ఆహారం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అందిస్తున్న ఆహారం నాణ్యత కూడా చాలా దారుణంగా ఉందని, రోగులకు తగిన పోషకాహారం అందడం లేదని తెలిపారు. కొంతమంది రోగులు శుభ్రత లోపం కారణంగా ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పరిశుభ్రత విషయంలో కూడా పరిస్థితి ఆందోళనకరంగా ఉందని ఎమ్మెల్యే గమనించారు. వార్డుల్లో చెత్త పేరుకుపోవడం, మరుగుదొడ్లు సరిగా శుభ్రం చేయకపోవడం, తాగునీటి సదుపాయం సక్రమంగా లేకపోవడం వంటి సమస్యలు స్పష్టంగా కనిపించాయి. ఆసుపత్రిలో కనీస పరిశుభ్రత ప్రమాణాలు కూడా పాటించకపోవడం పై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. వైద్య సేవల విషయంలో కూడా అనేక లోపాలు ఉన్నట్లు ఆయన గుర్తించారు.కొంతమంది వైద్యులు సమయానికి హాజరుకావడం లేదని, రోగులకు తగిన శ్రద్ధ చూపడం లేదని ఫిర్యాదులు వచ్చాయి. నర్సింగ్ సిబ్బంది కొరత, ఔషధాల లభ్యత లోపం వంటి అంశాలు కూడా ఎమ్మెల్యే దృష్టికి వచ్చాయి. ఈ పరిస్థితులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే, ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను కఠినంగా హెచ్చరించారు. రోగులకు అందించాల్సిన సేవలు సక్రమంగా అందించకపోవడం పూర్తిగా నిర్లక్ష్యమని, ఇది అసహనీయమని అన్నారు. తాను మళ్లీ తనిఖీకి వచ్చే సమయానికి అన్ని లోపాలను సరిదిద్దాలని, లేకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఆసుపత్రిలో ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే తెలియజేయాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. రోగుల ఆరోగ్యం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోదని ఆయన హెచ్చరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వంపై కూడా ఎమ్మెల్యే తీవ్ర విమర్శలు చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేయాల్సిన బాధ్యతను విస్మరించి, ఆరోగ్య రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం



చేస్తున్నారని ఆరోపించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు దారుణ స్థితిలో ఉన్నాయని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.పెద్ద పెద్ద హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తున్నారని, కానీ నేలస్థాయిలో మాత్రం కనీస సదుపాయాలు కూడా కల్పించలేకపోతున్నారని విమర్శించారు.ప్రభుత్వ ఆసుపత్రులు ప్రజలకు చివరి ఆశ్రయం కావాల్సిన సమయంలో, అవి ఈ స్థాయికి పడిపోవడం బాధాకరమని పేర్కొన్నారు.తక్షణ చర్యలు తీసుకుని ఆసుపత్రి పరిస్థితిని మెరుగుపరచాలని, లేకపోతే ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురవుతుందని ఎమ్మెల్యే హెచ్చరించారు. యర్రగొండపాలెం ప్రభుత్వ ఆసుపత్రి పరిస్థితిపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతుండగా, అధికారులు తీసుకునే చర్యలపై ఇప్పుడు అందరి దృష్టి నిలిచింది.

## ఏబీఎం పాలెంలో వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్



**ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఏప్రిల్ 23,(ప్రజా ప్రతిభ):**

మార్కాపురం జిల్లా, పెద్ద దోర్నాల మండలం దోర్నాల టౌన్ పరిధిలోని ఏబీఎం పాలెంలో, యాలకపాటి పెద్ద లక్ష్మయ్య కుమార్తె వివాహ వేడుక వైభవంగా జరిగింది. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొని, బంధుమిత్రులు, ఆత్మీయులు భారీ సంఖ్యలో హాజరై ఆనందోత్సాహాలతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వివాహానికి యర్రగొండపాలెం నియోజకవర్గ శాసనసభ్యుడు తాటిపర్తి చంద్రశేఖర్ హాజరై వధూవరులను ఆశీర్వదించాడు. ఈ సందర్భంగా వధూవరులకు శుభాకాంక్షలు తెలుపుతూ, వారు సుఖసంతోషాలతో కూడిన దాంపత్య జీవితం గడపాలని ఆకాంక్షించారు. కుటుంబ విలువలు, పరస్పర గౌరవం, సహనం వంటి లక్షణాలు దాంపత్య జీవితాన్ని ఆనందంగా నిలబెడతాయని పేర్కొన్నారు. వివాహ వేడుకలో సంప్రదాయ పద్ధతిలో కార్యక్రమాలు నిర్వహించబడగా, గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. పల్లె సంస్కృతి, సంప్రదాయాలకు అనుగుణంగా జరిగిన ఈ వేడుకలో వధూవరుల కుటుంబాలు అతిథులను ఆత్మీయంగా ఆహ్వానించి, సత్కరించారు. వివాహ మండపం అందంగా అలంకరించబడగా, సంగీతం, మంగళవాయిద్యాలతో వేడుక మరింత శోభాయమానంగా నిలిచింది.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమం మొత్తం ప్రశాంత వాతావరణంలో, క్రమశిక్షణతో సాగింది. గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మాడుగుల హల్వా దుకాణం ప్రారంభంలో అన్నా రాంబాబు




**ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఏప్రిల్ 23, (ప్రజా ప్రతిభ):**

ఒంగోలు పట్టణంలోని ట్రంక్ రోడ్డులో,మాడుగుల హల్వా నూతన దుకాణం ప్రారంభం సందర్భంగా, స్థానికంగా ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. గిద్దలూరు ప్రాంతానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకుడు, పెండ్యాల హనుమంత కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన, ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జ్ అన్నా రాంబాబు పాల్గొన్నారు. దుకాణాన్ని ప్రారంభించిన అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు వ్యాపారం అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరగడంలో ఇలాంటి వ్యాపార సంస్థలు కీలక పాత్ర పోషిస్తాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రజలకు నాణ్యమైన ఆహార పదార్థాలు అందుబాటులోకి రావడం సంతోషకరమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రారంభోత్సవం సందర్భంగా మాడుగుల హల్వా రుచి చూసిన వారు ప్రత్యేకంగా ప్రశంసించారు. కార్యక్రమం మొత్తంగా ఉత్సాహంగా, సందడిగా సాగింది.

## వైసీపీ సీనియర్ నాయకుడు చెన్నారెడ్డి పరామర్శించిన తాటిపర్తి



**ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఏప్రిల్ 23, (ప్రజా ప్రతిభ):**

మార్కాపురం జిల్లా, యర్రగొండపాలెం పట్టణంలోని రవీంద్ర ఉదయ్ హాస్పిటల్‌లో అనారోగ్యంతో,చికిత్స పొందుతున్న గంజివారిపల్లి గ్రామానికి చెందిన, వైసీపీ సీనియర్ నాయకుడు గంజి చెన్నారెడ్డిని యర్రగొండపాలెం నియోజకవర్గ శాసనసభ్యుడు తాటిపర్తి చంద్రశేఖర్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన చెన్నారెడ్డి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. చెన్నారెడ్డి పార్టీకి చేసిన సేవలను గుర్తుచేసుకుంటూ, పార్టీ నాయకులకు ఆయన ఒక మార్గదర్శకుడని తెలిపారు. ఇలాంటి కష్టకాలంలో పార్టీ తరపున పూర్తి సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నడకపై పన్ను నిర్ణయంపై ఆగ్రహం

### - ప్రభుత్వంపై సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు.

**ప్రకాశం జిల్లా బ్యూరో / కుందూరు శ్రీనివాసరెడ్డి, ఏప్రిల్ 23 (ప్రజా ప్రతిభ):**



ఆంధ్రప్రదేశ్‌లో కొత్త పన్నుల విధానంపై రాజకీయ వర్గాలతో పాటు, సాధారణ ప్రజల్లోనూ అసంతృప్తి రోజురోజుకు పెరుగుతోంది. ముఖ్యంగా ఆరోగ్య పరిరక్షణలో భాగంగా చేసే నడకపై, పన్ను విధించాలనే నిర్ణయం తీవ్ర చర్చకు దారితీసింది. మార్కాపురం పట్టణానికి చెందిన వైస్సార్సీపీ సోషల్ మీడియా, షైక్ అయూబ్ ఈ విషయంపై స్పందిస్తూ ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా విమర్శించారు. గతంలో అధికారంలో ఉన్న నేతలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారు, ఇప్పుడు తాము అమలు చేస్తున్న విధానాలపై సమాధానం చెప్పాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు.ప్రజల సాధారణ జీవన విధానానికి సంబంధించిన అంశాలపై, పన్నులు విధించడం సమంజసం కాదని అభిప్రాయం వ్యక్తం చేశారు. విశాఖపట్నం నగరంలోని జీఎంసీ పార్కులు, శివాజీ పార్క్, మున్సిపల్ పార్కులు తదితర ప్రదేశాల్లో నడకకు వచ్చే వారిపై సంవత్సరానికి రూ.720 వసూలు చేయాలనే ప్రతిపాదన వెలుగులోకి రావడం ప్రజల్లో చర్చనీయాంశమైంది. ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి చేసే నడకపై కూడా పన్ను విధించడం సరైనదేనా అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే పెరుగుతున్న జీవన వ్యయాలు, నిత్యావసర వస్తువుల ధరలు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో కొత్తగా విధిస్తున్న పన్నులు మరింత భారంగా మారుతున్నాయని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. వివిధ రంగాల్లో వరుసగా పన్నులు పెరగడం వల్ల మధ్యతరగతి, పేదవర్గాలపై ప్రభావం ఎక్కువగా పడుతోందని విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం పన్నుల ద్వారా వచ్చే ఆదాయాన్ని ప్రజా సేవల మెరుగుదలకు వినియోగిస్తోందా అనే సందేహాలు కూడా వ్యక్తమవుతున్నాయి. పన్నుల అసలు ఉద్దేశ్యం ఏమిటి, వాటి ద్వారా సాధించాలనుకుంటున్న లక్ష్యాలు ఏమిటి అన్న విషయాలను స్పష్టంగా వెల్లడించాలని ప్రజలు కోరుతున్నారు. ఇక రాజకీయ పరంగా కూడా ఈ అంశం వేడెక్కుతోంది. గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, ప్రస్తుతం అమలు చేస్తున్న విధానాలు పరస్పరం విరుద్ధంగా ఉన్నాయనే ఆరోపణలు వస్తున్నాయి. అదేవిధంగా, ప్రస్తుతం శాసనసభ స్పీకర్‌గా ఉన్న అయ్యన్న పాత్రుడు, గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని, కొడుకులు అని, అసభ్యకర పదజాలంతో సంబోధించిన ఘటనలను, కూడా షైక్ అయూబ్ ప్రస్తావిస్తూ, అలాంటి వ్యాఖ్యలు వారి వ్యక్తిత్వాన్ని ప్రతిబింబిస్తున్నాయని విమర్శించారు. ప్రజా జీవితంలో ఉన్న నాయకులు మర్యాదపూర్వకంగా ప్రవర్తించాల్సిన బాధ్యత ఉందని అన్నారు. రాష్ట్రంలో పన్నుల విధానం పై కొనసాగుతున్న వివాదం మరింత ముదురుతోంది.

## పొలంలో ప్రమాదం..

### - గాయపడిన నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్యే తాటిపర్తి.



**ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఏప్రిల్ 23, (ప్రజా ప్రతిభ):**

మార్కాపురం జిల్లా, యర్రగొండపాలెం మండలం,పాలుట్ల గ్రామంలో ప్రమాదవశాత్తు పొలంలో పని చేసుకుంటూ గాయపడిన, సీనియర్ వైస్సార్సీపీ నాయకుడు జెండావత్ రాజేశ్వర నాయక్ ను,యర్రగొండపాలెం నియోజకవర్గ శాసనసభ్యుడు తాటిపర్తి చంద్రశేఖర్ పరామర్శించారు. ప్రమాదంలో గాయపడిన రాజేశ్వర నాయక్ వద్దకు చేరుకున్న ఎమ్మెల్యే, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాధితుడికి ధైర్యం చెప్పిన ఎమ్మెల్యే, అవసరమైన వైద్య సహాయం అందించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. పార్టీ నాయకుడిగా గ్రామంలో ఎన్నో సేవలు అందించిన రాజేశ్వర నాయక్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో వైస్సార్సీపీ స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. గాయపడిన నాయకుడిని చూసేందుకు గ్రామస్థులు కూడా పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. నాయకుడి ఆరోగ్యం మెరుగుపడాలని కోరుతూ వారు మద్దతు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ పనుల సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, ఇటువంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా అప్రమత్తంగా ఉండాలని స్థానికులకు సూచనలు ఇచ్చారు.

## వెంకటరమణ టింబర్ డిపో ప్రారంభం

### - ముఖ్య అతిథి గా, యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్



**ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఏప్రిల్ 23, (ప్రజా ప్రతిభ):**

మార్కాపురం జిల్లా, యర్రగొండపాలెం పట్టణంలోని, మాచర్ల రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన వెంకటరమణ టింబర్ డిపో ప్రారంభోత్సవం గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి యర్రగొండపాలెం నియోజకవర్గ శాసనసభ్యుడు తాటిపర్తి చంద్రశేఖర్ హాజరై రిబ్బన్ కట్ చేసి డిపోను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పట్టణంలో కొత్త వ్యాపార సంస్థలు స్థాపించడం ప్రాంతీయ అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ఇలాంటి సంస్థలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. వ్యాపారులు నాణ్యమైన సేవలు అందిస్తూ ప్రజల విశ్వాసాన్ని పొందాలని సూచించారు.ప్రారంభోత్సవానికి వైస్సార్సీపీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. డిపో యాజమాన్యం అతిథులను ఆహ్వానించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం సందర్భంగా పట్టణంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. స్థానికులు కొత్త వ్యాపారం ప్రారంభంపై హర్షం వ్యక్తం చేశారు.

## అనుపమ వివాహ మహోత్సవంలో బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి.



**ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఏప్రిల్ 23, (ప్రజా ప్రతిభ):**

ప్రకాశం జిల్లా, సంతనూతలపాడు మండలంలో, దుంపా చిన యలమందారెడ్డి కుమార్తె అనుపమ వివాహ వేడుక అత్యంత వైభవంగా జరిగింది. వివాహ కార్యక్రమానికి జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, మాజీ మంత్రి మేరుగ నాగార్జున హాజరై వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు, బంధుమిత్రులు హాజరై వేదికను కిటకిటలాడించారు. సంప్రదాయ పద్ధతుల్లో నిర్వహించిన ఈ వివాహం అందరినీ ఆకట్టుకుంది. వేదికను పూలతో అందంగా అలంకరించి, మంగళ వాద్యాల మధ్య కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వివాహ వేడుకలో అతిథులను ఆత్మీయంగా ఆహ్వానించి, సాంప్రదాయ రీతిలో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హాజరైన నాయకులు మాట్లాడుతూ, కుటుంబ విలువలు, సంప్రదాయాలు ఇలాంటి శుభకార్యాల ద్వారా కొనసాగుతాయని, సమాజంలో ఐక్యతను పెంపొందించే పాత్ర ఇవి పోషిస్తాయని తెలిపారు. వివాహానికి విచ్చేసిన అతిథుల కోసం విస్తృతంగా భోజన విందు ఏర్పాటు చేసి, అన్నివర్గాల వారికి సత్కారం చేశారు. కార్యక్రమం ప్రారంభం నుండి ముగింపు వరకు క్రమశిక్షణగా, ఆనందోత్సాహాల మధ్య సాగింది. వివాహ వేడుకలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి భవిష్యత్తు జీవితం సుఖసంతోషాలతో నిండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమం సంతనూతలపాడు ప్రాంతంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, స్థానికంగా చర్చనీయాంశమైంది.

# జగన్మోహన్ రెడ్డిని కలిసిన ప్రజాప్రతినిధులు

### - యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్.

**పల్నాడు జిల్లా అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణ రెడ్డి.**

ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఏప్రిల్ 23 (ప్రజా ప్రతిభ):
పులివెందుల పట్టణంలో జరిగిన పర్యటన సందర్భంగా, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ సిఎం వైయస్ జగన్మోహన్ రెడ్డిని పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. పర్యటన నేపథ్యంలో, రాజకీయ చైతన్యంతో కళకళలాడింది. నాయకుల రాకపోకలతో ప్రధాన వీధులు కిక్కిరిసిపోయాయి. ఈ సందర్భంగా పులివెందుల క్యాంపు కార్యాలయంలో, యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్, జగన్మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీలు ఆత్మీయ వాతావరణంలో జరిగాయి. పర్యటన సందర్భంగా పార్టీ శ్రేణులు భారీగా తరలి వచ్చారు. నాయకుల రాకతో స్థానికంగా ఉత్సాహం నెలకొంది. ఈ కార్యక్రమంలో కడప జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి, మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్ భాషా, మైదుకూరు ఎమ్మెల్సీ రామచంద్ర రెడ్డి, పల్నాడు జిల్లా అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణ రెడ్డి, యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్, ఆలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి, ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి, మాజీ మేయర్ పాక సురేష్, వీర ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. పలువురు జిల్లా, మండల స్థాయి నాయకులు కూడా హాజరయ్యారు. అదేవిధంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మొత్తంగా పులివెందుల పర్యటన పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. నాయకులు పరస్పరం మర్యాదపూర్వకంగా



కలుసుకోవడం, కార్యకర్తల భాగస్వామ్యం పెరగడం ఈ పర్యటనకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.


## వడ్డాదిలో ప్రభుత్వ భూముల పరిరక్షణకు వినతి



**బుచ్చయ్యపేట, ఏప్రిల్23, ప్రజాప్రతిభ.**

వడ్డాది గ్రామంలోని ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ బుచ్చయ్యపేట మండల తహశీల్దార్ లక్ష్మికి, ఎంపీడీఓ కార్యాలయ ఏఓకు వడ్డాది పీఏసీఎస్ చైర్మన్ మరియు టీడీపి టౌన్ అధ్యక్షుడు దొండా నరేష్ వినతి పత్రం అందజేశారు.
?ఈ సందర్భంగా దొండా నరేష్ మాట్లాడుతూ.. గ్రామంలోని విలువైన ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ స్థలాలను ఆక్రమించాలని చూసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. పబ్లిక్ అవసరాల కోసం కేటాయించిన భూములను ఎవరైనా ఆక్రమిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వడ్డాది టీడీపి టౌన్ ఉపాధ్యక్షులు ముత్యాల సూరిబాబు, టీడీపి సీనియర్ నాయకులు కోరుకొండ గురుమూర్తి, తలారి శంకర్, దండి లక్ష్మణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శర వేగంగా తాండవ రోడ్డు నిర్మాణ పనులు



**నాతవరం, ఏప్రిల్ ,23,(ప్రజా ప్రతిభ),**

నాతవరం మండలం తాండవ రహదారి నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ రోడ్డు గత కొంతకాలంగా అధ్వానంగా మారడంతో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఇరిగేషన్ పరిధిలో ఉన్న ఈ రోడ్డును రోడ్లు భవనాల శాఖ లో బదిలీ చేయడంతో రూ,3.5 కోట్లు నిధులు మంజూరు చేయడంతో ఈ మేరకు ఫిబ్రవరి నెలలో ఈ రోడ్డు నిర్మాణ పనులకు స్పీకర్ అయ్యన్న శ్రీకారం చుట్టారు దీంతో ఈ రోడ్డు నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి

## మోదమ్మ ఆలయానికి మైక్ సెట్ వితరణ



**మాడుగుల, ఏప్రిల్ 23 ప్రజా ప్రతిభ:**

మాడుగుల మండలం గాదిరాయిలో నూతనంగా నిర్మించిన మోదకొండమ్మ ఆలయానికి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు శ్రీనాథు శ్రీనివాసరావు, ఆయన కుమారుడు స్వరూప్ కలిసి మైక్ సెట్ను మాజీ ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు చేతుల మీదుగా విరాళంగా ఆలయానికి అందించారు. ఈ కార్యక్ర మంలో కే.కోటపాడు జెడ్పిటిసి ఈర్లే అనురాధ, ఎంపీపీ రాజారాం, మాజీ ఎంపీపీ పెదబాబు, వైసిపి పట్టణ అధ్యక్షులు బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, వీరందరినీ ఆలయ నిర్వాహకులు అద్దేపల్లి జగ్గారావు, మాజీ సర్పంచ్ పెంటకోట జగన్నాధరావు ఘనంగా సాలువ కప్పి సత్కరించారు. అనంతరం మోదకొండమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పర్రే రామునాయుడు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గాదిరాయిలో మోదకొండమ్మ ఆలయం ప్రారంభం
మాడుగుల,ఏప్రిల్ 23 ప్రజా ప్రతిభ:
మండలంలో గాదిరాయి గ్రామంలో గ్రామస్తుల సహాయ సహకారాలతో శ్రీమోదకొండమ్మ ఆలయం గురువారం ఉదయం వేద పండితుల మంత్రాలతో ఘనంగా ప్రారంభించారు. రెండు రోజులు పాటు గ్రామంలో కలశ ఊరేగింపు, హోమం నిర్వహించి ఆలయాన్ని ప్రారంభించారు. చుట్టుపక్కల ప్రాంతాల నుండి భక్తులు తరలివచ్చి మోదకొండమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం భారీ ఎత్తున అన్నసమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అమ్మవారి విగ్రహాన్ని ముకుందపురం గ్రామానికి చెందిన ఎలిశెట్టి రాంబాబు అద్భుతంగా నిర్మాణం చేయడంతో శిల్పి రాంబాబును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్దేరు రిజర్వాయర్ చైర్మన్ అద్దేపల్లి

## వడదెబ్బ నివారణకు విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం





**మాడుగుల, ఏప్రిల్ 23 ప్రజా ప్రతిభ:**

మాడుగుల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆయుష్ విభాగముగుల గ్రంథాలయంలో గురు వారం ఉదయం ఆంధ్ర ప్రదేశ్ ఆయుష్ విభాగం యం. కోడూరు ఉచిత హోమియో వైద్యశాల డాక్టర్ మౌనిక ఆధ్వర్యంలో విద్యార్థు లకు ఎండాకాలంలో తీసు కోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి గ్రంథాలయానికి వచ్చిన విద్యార్థులకు గ్రామస్తులకు వివరించారు. అనంతరం కొన్ని మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది అరుణ, లీల, జగదీష్తో పాటు లైబ్రేరియన్ యడ్ల వేంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

## పోషక విలువలతో కూడిన ఆహారపదార్థాలతో పిల్లలకి ఆరోగ్యం





**నాతవరం, ఏప్రిల్,23,(ప్రజా ప్రతిభ)**

పిల్లలకు పోషక ఆహార పదార్థాలు తో బిడ్డకు ఆరోగ్యకరంగా ఉంటుందని అంగన్వాడి సెక్టార్ సూపర్వైజర్ కమిలి విజయ్ కుమారి అన్నారు గురువారం నాతవరం అంగన్వాడి కేంద్రంలో పోషక పక్వాడ ముగింపు రోజు కావడంతో మండల కేంద్రంలో బాలింతలకు గర్భిణీలకు కిశోర బాలికలకు పోషక ఆహార పదార్థాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం ర్యాలీగా పురవీధుల్లో తిరిగారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు మార్తి సత్యవతి, వెంకటలక్ష్మి, రాజేశ్వరి వసంత బాలింతలు గర్భిణీలు కిషోర బాలికలు తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసిన ఇంచార్జ్ రాయిపురెడ్డి



**మాడుగుల ఏప్రిల్ 23 ప్రజా ప్రతిభ**

అనకాపల్లి జిల్లా రాంబిల్లి లో రెన్యూ సోలార్ ఎనర్జీ ప్లాంట్ శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుని హెలిపాడ్ వద్ద మాడుగుల నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ రాయిపురెడ్డి కృష్ణ మర్యాదపూర్వకంగా కలుసుకొని స్వాగతం పలికారు. నియోజకవర్గ సమస్యలు గురుంచి చర్చించంచీరూ.

## రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలి మృతి

### - పార్థివదేహానికి ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ నివాళులు



**ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఏప్రిల్ 23,(ప్రజా ప్రతిభ):**

మార్కాపురం జిల్లా, యర్రగొండపాలెం పట్టణంలోని ఇజ్రాయిల్పేటకు చెందిన కొర్రపోలు మరియమ్మ రోడ్డు ప్రమాదంలో మరణించడంతో, ఆ ప్రాంతంలో విషాద వాతావరణం నెలకొంది. మృతురాలు మాజీ డీలర్ కొర్రపోలు గురువయ్య తల్లి, యర్రగొండపాలెం మండల విద్యార్థి విభాగ అధ్యక్షుడు, కొర్రపోలు చక్రపాల్ నానమ్మ. ప్రమాదవశాత్తు జరిగిన ఈ ఘటన స్థానికులను తీవ్రంగా కలిచివేసింది. సమాచారం అందుకున్న వెంటనే యర్రగొండపాలెం నియోజకవర్గ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్, మృతురాలి ఇంటికి చేరుకుని పార్థివదేహానికి పూలమాలలు అర్పించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ దుఃఖాన్ని ధైర్యంగా ఎదుర్కోవాలని ఆత్మస్థైర్యం నూరిపోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మరియమ్మ సాదాసీదా జీవితం గడిపిన ఆదర్శ మహిళ అని పేర్కొన్నారు. గ్రామంలో అందరితో అనుబంధం కలిగి, కుటుంబానికి అండగా నిలిచిన వ్యక్తిగా ఆమెను గుర్తుచేశారు. ఆమె మృతి కుటుంబానికి మాత్రమే కాకుండా గ్రామానికి కూడా తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైస్సార్సీపీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని మృతురాలికి నివాళులు అర్పించారు. గ్రామస్థులు కూడా విచారం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు మరింత జాగ్రత్తలు అవసరమని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేశారు. అధికారులు తగిన చర్యలు తీసుకుని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరుతున్నారు.

## నూతన గృహ ప్రవేశంలో పాల్గొన్న బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి



**ప్రకాశం జిల్లా బ్యూరో / కుందురు శ్రీనివాసరెడ్డి, ఏప్రిల్ 23, (ప్రజా ప్రతిభ):**

ప్రకాశం జిల్లా,దర్శి మండలం,బోట్లపాలెం గ్రామంలో శాగం కిరణ్ కుమార్ రెడ్డి, నూతన గృహ ప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి ఎమ్మెల్యే, ప్రకాశం జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షుడు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి హాజరై కుటుంబ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా నూతన గృహంలో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో వారు పాల్గొన్నారు. అనంతరం గృహ యజమానికి, కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం సందర్భంగా గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. గ్రామ పెద్దలు, యువకులు, పాల్గొని కార్యక్రమానికి మరింత వైభవం చేకూర్చారు.

## గాదిరాయిలో మోదకొండమ్మ ఆలయం ప్రారంభం



**మాడుగుల,ఏప్రిల్ 23 ప్రజా ప్రతిభ:**

మండలంలో గాదిరాయిగ్రామంలో గ్రామస్తుల సహాయ సహకారాలతో శ్రీమోదకొండమ్మ ఆలయం గురువారం ఉదయం వేద పండితుల మంత్రాలతో ఘనంగా ప్రారంభించారు. రెండు రోజులు పాటు గ్రామంలో కలశ ఊరేగింపు, హోమం నిర్వహించి ఆలయాన్ని ప్రారంభించారు. చుట్టుపక్కల ప్రాంతాల నుండి భక్తులు తరలివచ్చి మోదకొండమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం భారీ ఎత్తున అన్నసమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అమ్మవారి విగ్రహాన్ని ముకుందపురం గ్రామానికి చెందిన ఎలిశెట్టి రాంబాబు అద్భుతంగా నిర్మాణం చేయడంతో శిల్పి రాంబాబును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్దేరు రిజర్వాయర్ చైర్మన్ అద్దేపల్లి జగ్గారావు, మాజీ సర్పంచ్ పెంటకోట జగన్నాధరావు, మాజీ ఉప సర్పంచ్ గట్రెడ్డి బాడ్జి, అనపగడ్డి అప్పారావు, అనుపోజు వెంకటరమణ, శ్రీనాధు కన్నయ్యశెట్టి, ధర్మిశెట్టి శ్రీను, శనివాడ రమణబాబు, రావాల సత్తిబాబు, పెంటకోట భాస్కరరావు, సియాద్రి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

https://prajaprathibha.com RNI: APTEL 2013/54721
ప్రజా ప్రతిభ
ఆంధ్రప్రదేశ్ జిల్లాలు
AndhrapradeshDistricts
Praja Pratibha News
శుక్రవారం
24 ఏప్రిల్ 2026

# ఉత్తరాంధ్రలో ప్రతిరోజూ పెట్టుబడుల పండుగే

- అనకాపల్లిని మరో రంగారెడ్డి జిల్లాగా మారుస్తాం
- 160 గిగా వాట్ల రెన్యూవబుల్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యంలో 50 శాతానికి పైగా సాధించాం
- విద్యుత్ భారాన్ని భరిస్తున్నాం... విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తున్నాం
- నాడు ప్రొక్లెయిన్లతో కూల్చివేతలు... నేడు అభివృద్ధి పనులు
- అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధి లక్ష్యంగా పని చేస్తున్నాం
- కిల్లర్ పార్టీని దూరంగా పెట్టండి









**అనకాపల్లి జిల్లా బ్యూరో/రాంబిల్లి (జర్నలిస్ట్ నాగేశ్వరరావు) ప్రజా ప్రతిభ, ఏప్రిల్ 23:**

ప్రజలపై విద్యుత్ భారాన్ని వేయకుండా... ఆ భారాన్ని ప్రభుత్వం భరిస్తోందని... అలాగే విద్యుత్ ఛార్జీలను తగ్గించేందుకు కృషి చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. జాతి నిర్మాణంలో భాగంగా రెన్యూవబుల్ ఎనర్జీ రంగాన్ని ప్రొత్సహిస్తున్నామని సీఎం చెప్పారు. అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం జెడ్ చింతువలో రెన్యూ ఎనర్జీ గ్లోబల్ సంస్థకు చెందిన రెండు ప్లాంట్ల ఏర్పాటుకు సీఎం చంద్రబాబు నాయుడు గురువారం భూమిపూజ నిర్వహించారు. రూ.5,400 కోట్లతో రెన్యూ ఎనర్జీ గ్లోబల్ సంస్థ రాంబిల్లి పెట్టుబడులు పెట్టనుంది. సోలార్ ఇంగాట్-వేఫర్ తయారీ యూనిట్, హైబ్రిడ్ క్యాప్టివ్ రెన్యువబుల్ పవర్ ప్రాజెక్టు పనులకు సీఎం చంద్రబాబు భూమి పూజ చేశారు. రూ.4,200 కోట్లతో 6.5 గిగావాట్ల సోలార్ ఇంగాట్-వేఫర్ తయారీ యూనిట్, రూ.1200 కోట్లతో 125 మెగావాట్ల హైబ్రిడ్ క్యాప్టివ్ రెన్యువబుల్ పవర్ ప్రాజెక్టును రెన్యూ ఎనర్జీ గ్లోబల్ సంస్థ ఏర్పాటు చేయనుంది. ఈ రెండు ప్రాజెక్టులను రెండేళ్లలో పూర్తి చేసేలా లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ప్రాజెక్టుల ద్వారా 2100 మందికి ఉద్యోగ అవకాశాలు రానున్నాయి. భూమిపూజ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..."అనకాపల్లి జిల్లా భారీ పెట్టుబడులతో అభివృద్ధిని ఆకర్షిస్తోంది. పెట్టుబడుల్లో ఈ జిల్లా భారత్‌లోనే అగ్రస్థానానికి చేరుతుంది. ఇటీవలే ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ ఇండియా స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు శంకుస్థాపన జరిగింది. ఇప్పుడు రూ.5,400 కోట్ల పెట్టుబడులతో రెన్యూ ఎనర్జీ సంస్థ 6.5 గిగావాట్ల ఇన్ గాట్ సోలార్ వేఫర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తోంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రంగారెడ్డి జిల్లా వెనుకబడిన ప్రాంతం. కానీ ఇప్పుడు ఆ జిల్లానే అత్యంత సంపద కలిగిన ప్రాంతంగా మారింది. విశాఖ సమీపంలోని అనకాపల్లి మరో రంగారెడ్డి జిల్లాగా తయారవుతుంది. కేంద్ర మాజీమంత్రి యశ్వంత్ సిన్హా కుమారుడు సుమంత్ సిన్హా ఈ సోలార్ వేఫర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న రంగాన్ని ఎంచుకుని వ్యాపారం మొదలు పెట్టారు... ఇప్పుడు పెట్టుబడులు పెట్టడానికి ఏపీని ఎంచుకున్నారు. రెన్యూ ఎనర్జీ కేంద్ర కార్యాలయాన్ని కూడా ఇక్కడే ఏర్పాటు చేయాలని ఆ సంస్థను కోరుతున్నాను. రెన్యూ ఎనర్జీనే కాదు... జాతీయ అంతర్జాతీయ సంస్థలను ఏపీలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానిస్తున్నాం. ఏపీలో పెట్టుబడులు పెడితే సురక్షితంగా ఉంటాయి. ఏపీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పారిశ్రామిక వేత్తలను కోరుతున్నా. గడచిన 22 నెలల్లో 802 ఎంఓయూలు చేసుకున్నాం... వాటిపై నిరంతరం సంప్రదింపులు చేస్తున్నాం. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా అనుమతులు ఇస్తున్నాం. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ ద్వారా సుపరిపాలన అందిస్తున్నాం. 2019-24 మధ్య పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామిక వేత్తలు భయపడ్డారు. వేధింపులు, అవినీతి పెద్ద ఎత్తున జరిగింది. 2024లో మీరు వేసిన ఒక్క ఓటుతో ప్రజల్లో అభద్రత, ఆందోళనను తొలగించాం. ఎన్డీఏ బ్రాండ్‌తో ఏపీలో విశ్వాసం తిరిగి వచ్చింది. పరిశ్రమలకు, పెట్టుబడులకు భరోసా వచ్చింది. పారిశ్రామిక వేత్తలకు సహకరిస్తూ భూములు ఇచ్చిన వారికి ప్రభుత్వం అండగా ఉంటుంది. ఉత్తరాంధ్రలో ప్రతి రోజూ పెట్టుబడుల పండుగ. ఈ నెల 28 తేదీన 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్ ఏఐ డేటా సెంటర్‌కు శంకుస్థాపన చేయబోతున్నాం. జూలైలో భోగాపురం విమానాశ్రయం అందుబాటులోకి రాబోతోంది. లారస్ ల్యాబ్ రూ.5 వేల కోట్ల పెట్టుబడితో ముందుకు వస్తోంది. ప్రధాని మోదీ సహకారంతో విశాఖ ఉక్కును కాపాడుకున్నాం. రైల్వే జోన్‌ను కూడా ఏర్పాటు చేసుకున్నాం. విశాఖ-రాజమహేంద్రవరం మధ్య కార్గో కోసం నాలుగు రైల్వేలైన్ల స్పీడ్ రైల్ కారిడార్ వస్తోంది. ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం వేరే రాష్ట్రాలకు వెళ్లాల్సిన అవసరం లేదు. ఇతర రాష్ట్రాల నుంచే ఇక్కడికి వచ్చి ఉపాధి పొందే పరిస్థితి తెస్తాం. ఈ రెన్యూ ఎనర్జీ ప్లాంట్‌తో నన్ను విశ్వసించిన యువతకు ఉద్యోగాలు ॰6:03 జూఎ, 23/04/2026ర ం91 96668 30404: వస్తున్నాయి."అని ముఖ్యమంత్రి చెప్పారు.

**రెన్యూవబుల్ ఎనర్జీతో జాతి నిర్మాణం**

"అభివృద్ధి సూచికల్లో విద్యుత్ వినియోగం కూడా ఓ భాగం. ఎంత విద్యుత్ వినియోగిస్తే అంత అభివృద్ధి సాధించినట్టే. అందుకే రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లను పెద్ద ఎత్తున ఏర్పాటు చేసేలా ప్రొత్సహిస్తున్నాం. గత పాలకులు విధ్వంసం చేసిన ఆంధ్రప్రదేశ్‌ను పునర్నిర్మాణం చేయాలన్న లక్ష్యంతోనే కూటమి ప్రజా ప్రభుత్వం సుపరిపాలన అందిస్తోంది. సీఐఐ భాగస్వామ్య సదస్సులో రెన్యూ ఎనర్జీ వేలకోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది. అనంతపురం, కర్నూలు జిల్లాల్లో ఇప్పటికే సౌర, పవన విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది. రాంబిల్లిలో సౌర ఫలకాలు తయారవుతాయి. విద్యుత్ సంస్కరణల్ని ప్రారంభించింది మేమే. ఆ ఫలితాలు అందరికీ అందుతున్నాయి. ఏపీలో 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇప్పటికే 90 గిగావాట్ల మేర విద్యుత్ ఉత్పత్తి చేసేలా పనులు గ్రౌండ్ అయ్యాయి. రూ.5.95 లక్షల కోట్లు ఈ రంగంలో పెట్టుబడులు వచ్చాయి., ఎంఓయూలు సిద్ధమైపోయాయి. ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ రూ.1.85 లక్షల కోట్ల పెట్టుబడులతో ముందుకు వస్తోంది. గ్రీన్ ఈవీ వాహనాలు తీసుకువచ్చేలా చర్యలు చేపట్టాం. ఆర్టీసీ కూడా 1,050 బస్సులు తీసుకువస్తోంది. భవిష్యత్తులో ఆర్టీసీ బస్సులన్నీ ఈవీ బస్సులే. పేదలకు కూడా ఆర్టీసీ బస్సుల్లో తిరిగే సౌకర్యాన్ని అందుబాటులోకి తెస్తాం. రాష్ట్రంలో 5 వేల ఛార్జింగ్ స్టేషన్లను రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేయబోతున్నాం. ప్రతీ ఇంటిపైనా విద్యుత్ ఉత్పత్తి కోసం పీఎం సూర్యఘర్ కింద సౌర ఫలకాలు ఏర్పాటు చేసుకోవాలి. 40 లక్షల ఇళ్లకు సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అటు రైతులు కూడా పీఎం కుసుమ్ కింద సోలార్ పంపు సెట్లు ఏర్పాటు చేసుకోవాలి. ఎక్కడ ఉత్పత్తి చేసిన విద్యుత్ అక్కడే వాడుకునే పరిస్థితి ఉంటే ట్రాన్స్ మిషన్ నష్టాలు కూడా ఉండవు. రెన్యూవబుల్ ఎనర్జీ ఉత్పత్తి అంటే... జాతి నిర్మాణమే. అలాంటి మంచి కార్యక్రమానికి సహకరిస్తున్న రెన్యూ సంస్థను అభినందిస్తున్నాను. ప్రస్తుతం యుద్ధం జరుగుతోంటే... గ్యాస్ కోసం ఇబ్బందులు పడాల్సి వస్తోంది. దేశీయంగానే విద్యుత్ ఉత్పత్తి సహా ఇతర అంశాల్లో మనం ముందంజలో ఉంటే... అంతర్జాతీయంగా వచ్చే ఇబ్బందులను తట్టుకునే పరిస్థితి ఉంటుంది. అందుకే ప్రధాని మోదీ రెన్యూవబుల్ ఎనర్జీని ప్రొత్సహిస్తున్నారు."అని సీఎం చంద్రబాబు చెప్పారు.

**గత ప్రభుత్వ తప్పులను సరి చేస్తున్నాం...**

"పేదల ప్రయోజనాల కోసమే ప్రభుత్వం కట్టుబడి ఉంది. ప్రజలకు సుపరిపాలన అందేలా చర్యలు తీసుకుంటున్నాం. విద్యుత్ రంగం సహా వివిధ వ్యవస్థల్లో గత ప్రభుత్వ తప్పిదాలు సరి చేస్తున్నాం. 2019-24లో పీపీఏలు రద్దు చేసి, నిర్వహణా లోపంతో అధిక ధరకు విద్యుత్ కొనుగోలు చేసి విద్యుత్ వ్యవస్థను ధ్వంసం చేశారు. పీపీఏల రద్దు కారణంగా విద్యుత్ వాడుకోకుండానే రూ.9 వేల కోట్ల ప్రజాధనం కట్టాల్సి వచ్చింది. ప్రజలపై రూ. 32 వేల కోట్ల భారాన్ని గత పాలకులు వేశారు. ట్రూ అప్ ఛార్జీలు పేరుతో భారీగా ప్రజల నుంచి డబ్బులు వసూలు చేశారు. గత పాలకులు వేసిన ట్రూ అప్ ఛార్జీలను... మేం చరిత్రలో తొలిసారిగా ట్రూ డౌన్ అమలు చేశాం. దీంతో పాటు ట్రూ అప్ భారాన్ని కూడా ప్రజలపై మోపకుండా ప్రభుత్వమే భరిస్తోంది. రూ.15,795 కోట్లు ఛార్జీల భారం పెంచకుండా ప్రభుత్వమే భరించేలా నిర్ణయం తీసుకున్నాం. విద్యుత్ ఛార్జీలు పెంచబోమని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకే నిలబెట్టుకుంటున్నాం. ఇప్పుడు మళ్లీ చెబుతున్నాం... విద్యుత్ ఛార్జీలను ఎట్టి పరిస్థితుల్లోనూ పెంచం. గత పాలకులు ఎక్కువ వడ్డీలకు అప్పులు తెచ్చారు. వాటిని రీషెడ్యూలు చేస్తున్నాం. అన్ని ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేస్తున్నాం. రాజధాని అమరావతి...

## ముఖ్యమంత్రి సభలో ఆకట్టుకున్న ఎమ్మెల్యే ప్రసంగం..




**రాంబిల్లి ప్రజా ప్రతిభ ఏప్రిల్ 23 :**

యలమంచిలి నియోజవర్గం..ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ప్రసంగం అందరినీ ఆకట్టుకుంది.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్ కుమార్ కామెంట్స్ఒకప్పుడు హైద్రాబాద్ సాఫ్ట్వేర్ మాత్రమే కాదు అమెరికా లో కూడా సాఫ్ట్వేర్ సిటీ లు కట్టిన దేశానికి దిక్సూచివిజనరీ లీడర్ చంద్ర బాబు అమరావతి ఒక నగరాన్ని సృష్టిస్తే ఏపీ అంతా ప్రతి ంఘుతీవ ఫీట్ కి ఏం తేవాలి అనేది అతని దృష్టి ఏపీ లో ఏ మూలకి వెళ్లినా అభివృద్దే వెయ్యి సం లు అయినా కూడా ఒక చరిత్ర గా రాంబిల్లి, అచ్యుతాపురం లో కేవలం అగ్రిమెంట్ లు మాత్రమే కాదు ఓపెనింగ్ లు ఇక్కడ కి వచ్చిన అన్ని కంపెనీలకి అతిథి దేవో బవ అంటూ వెల్కమ్ సీబీఎన్ విజనరీ నీ ప్రతి అంగుళం లో కూడా నేను ఎమ్మెల్యే గా వున్నపుడే ఎన్టిపిసి ప్రధాని తో శంకుస్థాపన ప్రతి నెల మూడు సం లు సిబిఎన్ రావాలి అన్ని కంపెనీ లు ప్రారంభించి చేయాలి ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రొవైడ్అచ్యుతాపురం అనకాపల్లి రోడ్ 6నెలల్లో రెడీ.. భోగాపురం ఎయిర్ పోర్ట్ కి 65నీ లు లో రీచ్ శారద నది తీరాన బుద్ధుడు, ప్రాచీన దైవ క్షేత్రం శివుడు, కొండకర్లలో ఆవ ఉన్న ప్రాంతం ఈ ప్రాంతం లో రెన్యూ ఎనర్జీ రావడం 2100కుటుంబాలకు ఉపాధి అవకాశాలు కలుగుతున్నాయి అంటూవి ఆర్ సపోర్ట్ యు.. సిబిఎన్ అండ్ అదర్స్పవన్ కళ్యాణ్ మోదీ థాంక్యూ వెరీమచ్ సి బి ఎన్ నాయకత్వం సిబిఎన్ నాయకత్వం జైహింద్... అంటూ ఆయన ప్రసంగాన్ని ఉత్సాహంగా ముగించారు.

## ముఖ్యమంత్రి కి ఘన స్వాగతం పలికిన చైర్మన్, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి ప్రగడ..

**అనకాపల్లి జిల్లా బ్యూరో/రాంబిల్లి (జర్నలిస్ట్ నాగేశ్వరరావు)**



ప్రజా ప్రతిభ ఏప్రిల్ 23: అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలంలో రెవెన్యూ సోలార్ ఎనర్జీ సంస్థ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కేంద్రంలో పరిశ్రమలు అభివృద్ధి చెందడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం యోగక్షేమాలపై పలు విషయాలు పై చంద్రబాబు ప్రగడను ఆరా తీశారు.

## ఉపమాక పాలకవర్గానికి అభివృద్ధి సేవలకు గుర్తింపుగా ఘన వీడ్కోలు

### - పదవీకాలం ముగింపు సందర్భంగా

### సర్పంచ్‌తో సహా పాలకవర్గ సభ్యులకు శాలువాలతో సత్కారం



**నక్కపల్లి, ఏప్రిల్ 23, (ప్రజా ప్రతిభ) :**

ఉపమాక గ్రామ పంచాయతీ పాలకవర్గం పదవీకాలం ముగిసిన సందర్భంగా గురువారం గ్రామంలో ఘనంగా వీడ్కోలు, సన్మాన కార్యక్రమం నిర్వహించారు. గత ఐదేళ్లుగా గ్రామాభివృద్ధికి పాలకవర్గం అందించిన సేవలను గుర్తుచేసుకుంటూ నక్కపల్లి (పిఎసిఎస్) చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి తో పాటు గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు వారిని ఘనంగా సత్కరించారు.సర్పంచ్ ప్రగడ వీరబాబుతో పాటు పాలకవర్గ సభ్యులు పొన్నాడ ఉమా, తోట కుమారి, పోలవరపు గోవిందు, గోగులపాటి గుర్రాజు, మామిడి చంద్రయ్య, మామిడి రవణమ్మ, ఎలమంచిలి వెంకటేష్, కోన అప్పారావు, మన బాల లక్ష్మి, యిసరపు లక్ష్మి, బొడ్డపు రాజులకు శాలువాలు కప్పి, పూల బొకేలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాల్లో పాలకవర్గం కీలకపాత్ర పోషించారని ఈ సందర్భంగా కొప్పిశెట్టి బుజ్జి కొనియాడారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో నక్కపల్లి మండల పరిషత్ ఏఓ సీతారామరాజు, పంచాయతీ కార్యదర్శి జయప్రకాష్, ఉపమాక గ్రామ టీడీపీ అధ్యక్షుడు కొప్పిశెట్టి శ్రీను, టీడీపీ, జనసేన నాయకులు గుద్దాటి సత్యనారాయణ, గొర్ల రవి, కొంకిపూడి దొరబాబు, కోరుకొండ వరాహలరావు, ఎలమంచిలి బుజ్జి, ఎలమంచిలి జోగారావు, ఎలమంచిలి శ్రీను, కొప్పిశెట్టి వాసు, తోలేటి శ్రీనివాస్, తోట అప్పారావు, పాము గణేష్, ఎలమంచిలి చందర్రావు, మామిడి బాబ్జి, మనబాల బుజ్జి, గోకులపాటి కనక, మేడిశెట్టి దుర్గ తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమం ఆద్యంతం ఆత్మీయ వాతావరణంలో సాగింది. పాలకవర్గ సభ్యులు తమ పదవీకాలంలో సహకరించిన గ్రామస్తులకు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## యనమల రామకృష్ణుడిని పరామర్శించిన జనసేన నేత "శ్రావణి సాయి"



**నక్కపల్లి, ఏప్రిల్ 23, (ప్రజా ప్రతిభ)**

మాజీ మంత్రి, సీనియర్ రాజకీయ నేత యనమల రామకృష్ణుడు ఇటీవల హైదరాబాద్‌లోని ఓ ప్రముఖ ఆసుపత్రిలో గుండె శస్త్రచికిత్స చేయించుకుని విజయవంతంగా కోలుకున్నారు. చికిత్స అనంతరం వైద్యుల సూచనల మేరకు కొద్దిరోజులు విశ్రాంతి తీసుకున్న ఆయన, మంగళవారం తుని నియోజకవర్గంలోని తేటగుంట క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు.ఈ విషయం తెలుసుకున్న తుని నియోజకవర్గ జనసేన పార్టీ వీరమహిళ విభాగం నాయకురాలు శ్రావణి సాయి బుధవారం తేటగుంట క్యాంపు కార్యాలయానికి వెళ్లి యనమలను మర్యాదపూర్వకంగా పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. శస్త్రచికిత్స అనంతరం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆరా తీశారు. యనమల త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని తిరిగి ప్రజా సేవలో చురుగ్గా పాల్గొనాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా శ్రావణి సాయి మాట్లాడుతూ, "రాష్ట్ర రాజకీయాల్లో విశేష అనుభవం కలిగిన యనమల రామకృష్ణుడు ఆరోగ్యంగా తిరిగి రావడం ఎంతో సంతోషకరం. ఆయన నిండు నూరేళ్లూ ఆయురారోగ్యాలతో ప్రజలకు సేవలందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని ఆమె తెలిపారు.

## రామచంద్రమ్మ మెరుపుల సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే



**అనకాపల్లి జిల్లా బ్యూరో/ఎలమంచిలి ప్రజా ప్రతిభ (జర్నలిస్ట్ నాగేశ్వరావు )ఏప్రిల్ 13:**

ఎలమంచిలి పట్టణంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ రామచంద్రమ్మ అమ్మవారి మెరుపు జాతర మహోత్సవం పురస్కరించుకొని ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏటా ఘనంగా నిర్వహించే రామచంద్రం మెరుపు ఉత్సవం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భారీ విద్యుత్ దీపాలంకరణ బాణాసంచా ఏర్పాటు చేసినట్లు కొత్త కమిటీ సభ్యులు తెలిపారు. అంతేకాకుండా పలువురు ప్రముఖులు అమ్మవారిని దర్శించుకుని తెల్లవారుజాము నుండి భక్తులు పసుపు కుంకమలు సమర్పించుకున్నారు. కార్యక్రమంలో కూటమి జనసేన నేతలు పాల్గొన్నారు

# వెంకటరాజుపురంలో సరస్వతి దేవి విగ్రహావిష్కరణ

**దేవరాపల్లి, ఏప్రిల్ 23 (ప్రజా ప్రతిభ):**

మండలంలోని వెంకటరాజుపురం ప్రాధమిక పాఠశాలలో చదువుల తల్లి సరస్వతీ దేవి విగ్రహావిష్కరణ కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. సరస్వతీ దేవి విగ్రహాన్ని మండల విద్యాశాఖ అధికారి వి.వి. ఈశ్వరరావు ఆవిష్కరించారు. స్థానిక స్కూల్ కమిటీ చైర్మన్ అల్లీఖాన్ మీరాభి ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన ఈ విగ్రహానికి ఎంఈవోతో పాటు మాజీ సర్పంచ్ దాసరి సంతోష్ కుమార్ పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాఠశాల అభివృద్ధి కోసం సొంత నిధులతో బీరువా, క్రీడా సామాగ్రి, మంచినీటి సదుపాయం కల్పించిన మాజీ సర్పంచ్ దాసరి సంతోష్ కుమార్ సేవలను ఎంఈవో, ప్రధానోపాధ్యాయురాలు ఆదిరెడ్డి ఉమ, ఉపాధ్యాయుడు కె. వరహాలరావు తదితరులు ప్రశంసించారు.ఈ సందర్భంగా పాఠశాలకు నిరంతర సహకారం అందిస్తున్న సంతోష్ కుమార్, విగ్రహ ప్రతిష్టకు సహకరించిన అల్లీఖాన్ మీరాభి, మహమ్మద్ దంపతులను ఎంఈవో, తెనుగుపూడి హైస్కూల్ హెచ్ఎం డి.ఎస్.ఎస్.వి. ప్రసాద్, స్థానిక హెచ్ఎంలు, గ్రామ పెద్దలు, యువజన సభ్యులు సాలువాలు పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వరదపురెడ్డి పైడితల్లి, తాడి అప్పారావు, మాజీ స్కూల్ కమిటీ చైర్మన్లు లెక్కల అప్పలనాయుడు, లెక్కల రాము, వనుము వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## ముగిసిన జనగణన శిక్షణా తరగతులు




**నాతవరం, ఏప్రిల్,23, ప్రజా ప్రతిభ.**

గురువారంతో మండల కేంద్రం నాతవరంలో 2027 జన గణన మూడు విడతలగా ఇన్యూమరేటర్లకు శిక్షణా తరగతులు గురువారంతో ముగిసినట్లు పర్యవేక్షకులు నాతవరం డిప్యూటీ తహసిల్దార్ టీ,వీ, ఎల్, రాజు తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఓ ఉలబాల రాజబాబు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాదామీ సిబ్బంది వెలుగు సిబ్బంది వీఆర్వోలు వీఆర్ఏలు రెవెన్యూ సిబ్బంది సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## దేవరాపల్లిలో ముగిసిన
## ఏపీఆర్జేసీ, పాలీసెట్ ఉచిత శిక్షణ

**- ప్రణాళికాబద్ధమైన చదువుతోనే విజయశిఖరాలు**

**- ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు కె.వి. రమణ**



**దేవరాపల్లి, ఏప్రిల్ 23(ప్రజా ప్రతిభ):**

ప్రణాళికాబద్ధంగా చదివితే ఉత్తమ ఫలితాలు సాధించడం సులభమని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు కె.వి. రమణ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఉషోదయ స్కూల్లో గత 20 రోజులుగా నిర్వహించిన పాలిటెక్నిక్, ఏపీఆర్జేసీ ఉచిత శిక్షణ ముగింపు సందర్భంగా గురువారం జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సమయాన్ని వృథా చేయకుండా క్రమశిక్షణతో చదువుతూ పరీక్షలకు సిద్ధమైతే విజయాన్ని అందుకోవచ్చని ఆయన సూచించారు.ఈ నెల 24న జరగనున్న ఏపీఆర్జేసీ, 25న నిర్వహించే పాలీసెట్ పరీక్షలకు సంబంధించిన ముఖ్య సూచనలు, పరీక్షా వ్యూహాలను విద్యార్థులకు వివరించారు. పెద్దాడ వెంకట రమణ మాస్టర్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ప్రతి ఏడాది నిస్వార్థంగా ఉచిత కోచింగ్ అందిస్తూ మంచి ఫలితాలు సాధిస్తున్న ఐక్యవేదిక సభ్యులను అభినందించారు.వేచలపు అప్పలనాయుడు మాస్టారు మాట్లాడుతూ.. గత ఏడాది 20 మంది విద్యార్థులు ఈ కోచింగ్ ద్వారా మెరుగైన ర్యాంకులు సాధించి మండలానికి కీర్తి తీసుకురావడం గర్వకారణమని అన్నారు. ఉపాధ్యాయులు పెద్దాడ వెంకటరమణ, వేచలపు అప్పలనాయుడు, సీఆర్టీఈ గంగాధర్ లను నిర్వాహకులు విద్యార్థుల సమక్షంలో శాలువలతో సత్కరించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా ఉపాధ్యక్షుడు కొరుపోలు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రైవాడ సాయిబాబా ఆలయంలో అన్న సమారాధన



**దేవరాపల్లి, ఏప్రిల్ 23(ప్రజా ప్రతిభ):**

మండలంలోని రైవాడ జలాశయం సమీపంలో ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో ప్రతి గురువారం నిర్వహిస్తున్న అన్నసమారాధన కార్యక్రమం భక్తుల ఆదరణతో కొనసాగుతోంది. గ్రామానికి చెందిన కొంతమంది భక్తులు ప్రారంభించిన ఈ అన్నదాన కార్యక్రమం ప్రస్తుతం దాతల సహకారంతో మరింత విస్తరించింది. దాతలు అందిస్తున్న విరాళాలతో ప్రతి వారం భక్తులు, మహిళలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి వంటలు సిద్ధం చేసి, ఆలయానికి వచ్చే భక్తులకు అన్నప్రసాదంగా పంపిణీ చేస్తున్నారు. గురువారం జరిగిన అన్నదాన కార్యక్రమం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షురాలు అవుగడ్డ సత్యవేణి (నాయుడమ్మ) ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల బీజెపి కమిటీ సభ్యుడు శీర రమణ అన్నసమారాధనకు అవసరమైన పూర్తి ఖర్చును విరాళంగా అందించగా,బీజేపీ మండల అధ్యక్షురాలు నాయుడమ్మ పెరుగు, స్వీట్లు సమకూర్చారు. ముందుగా స్థానిక బీజేపీ శ్రేణులతో కలిసి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, అన్నదాన వడ్డన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు చల్లా లక్ష్మి, చల్లా తాతీయులు తదితరులు పాల్గొన్నారు.

## 8వ పోషణ్ పక్వాడ
## కార్యక్రమం పై అవగాహన






**పలమనేరు ఏప్రిల్ 23( ప్రజా ప్రతిభ)**

పలమనేరు పట్టణంలో గాంధీనగర్ అంగనవాడి కేంద్రం నందు 8వ పోషణ్ పక్వాడ కార్యక్రమం పై అవగాహన సదస్సు నిర్వహించినట్లు ఐ సి డి ఎస్, సూపర్వైజర్ నజ్మా గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఐ సి డిఎస్ ,సి డి పి ఓ ఉమారాణి ఆదేశాల మేరకు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ నజ్మా మాట్లాడుతూ పోషణ్ పక్వాడ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం , తయారు విధానానం దాని వలన కలిగే లాభాలను అక్కడ హాజరైన పిల్లల తల్లిదండ్రులకు , స్థానికులకు క్లుప్తంగా వివరించామని తెలిపారు. ఈవారం థీమ్ గురించి ఈ నెల 9వ తేదీ నుండి 23వ తేదీ వరకు ప్రతి అంగన్వాడి కేంద్రంలో నిర్వహిస్తామన్నారు.తండ్రులు కథలు చెప్పి చిన్నారుల్లో అక్షరాస్యతను ప్రోత్సహించే విధంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. పిల్లల్లో గర్భధారణ, రెండు సంవత్సరాల వరకు తల్లి పోషణ, శిశు సంరక్షణ, 2 సంవత్సరాలు వరకు పిల్లల్లో కలిగే బృహర్దశ వంటి విషయాలను క్లుప్తంగా వివరించారు. ఆట, పాటల వైపు పిల్లలను ఆకర్షింప చేయాలని, స్క్రీన్, టీవీ, స్మార్ట్ ఫోన్ లకు దూరంగా ఉంచాలన్నారు. పిల్లలకు జంక్ ఫుడ్ నుండి హెల్తీ ఫుడ్ వైపు మళ్లించాలని తల్లిదండ్రులను కోరారు. జీవితపు మొదట ఆరు సంవత్సరాల్లో జరిగే మెదడు అభివృద్ధి గురించి అక్కడ వచ్చిన స్థానికులకు క్లుప్తంగా వివరించారు. బాల్య వివాహాలు నివారణకు పిల్లల తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని కోరారు. అదేవిధంగా బాలురు తో పాటు బాలికలను అన్ని రంగాల్లో సమానంగా ఉండేటట్లు చూడాలని పిలుపునిచ్చారు. గర్భవతులు, బాలింతలు క్రమము తప్పకుండా అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే పౌష్టికాహారాన్ని వాడాలన్నారు. అనంతరం పోషణ్ పక్వాడకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. మెప్మా సీఈవో బాబా మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడటం వలన ప్రజా ఆరోగ్యాలకు ఇబ్బంది కలుగుతుందని అందుకే ప్రతి ఒక్కరూ కాటన్ సంచులను, మట్టి , స్టీల్ కుండలు వాడాలన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు, సంఘమిత్రలు, స్థానికులు పాల్గొన్నారు.

## రైతును రారాజును
## చేయడమే ముఖ్యమంత్రి ధ్యేయం

**- ఏఎంసీ చైర్మన్ జిఎం రాజు.**

**రామకుప్పం మార్చి 23,(ప్రజా ప్రతిభ)**

రామకుప్పం మినీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు కుప్పం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జిఎం రాజు పేర్కొన్నారు. గురువారం ఆయన రామకుప్పం సమీపంలోని ప్రభుత్వ వ్యవసాయ మినీ మార్కెట్ యార్డులో స్థానిక పత్రిక విలేకరులతో మీడియా సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతును రారాజుగా మార్చాలి అన్న దృఢ సంకల్పం రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి తన పాలన సాగిస్తోందని రైతులకు మరియు వ్యాపారస్తులకు కావలసిన సౌకర్యాలను యుద్ధ ప్రాతిపదికన చేపడుతున్నట్లు పేర్కొంటూ దీనికి తోడు రైతులు కూడా తాము పండించిన అన్ని వ్యవసాయ ఉత్పత్తులను మినీ మార్కెట్ యాడ్ ద్వారా తమ వ్యాపార లావాదివీలను చేపట్టాలని పిలుపునిచ్చారు. పక్కన ఉన్న వీకోట మార్కెట్ కు ఏ విధంగా కూడా తీసుపోని రీతిలో రామకుప్పం మినీ



మార్కెట్ యార్డులో రైతుల పండించిన ఉత్పత్తులకు గిట్టుబాటు ధర అందే విధంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మండలంలో మరి ఎక్కడైనా కూడా వ్యాపారస్తులు తమ మండీలను తెరిచి వ్యవసాయపత్తుల వ్యాపారం సాగిస్తే అటువంటి వారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు, కుప్పం నియోజకవర్గంలో ఇదివరకే మామిడి రైతులకు సబ్సిడీ ధరలపై మామిడి కాయల కవర్లను అందిస్తున్నామని వీటి కోసమే దాదాపు 70 లక్షల రూపాయల సబ్సిడీని ఇదివరకు ఇవ్వడం జరిగింది అన్నారు. త్వరలో రామకుప్పం సమీపాన నిర్మించ తలపెట్టిన కార్గో విమానాశ్రయాన్ని దృష్టిలో ఉంచుకొని నియోజకవర్గ వ్యాప్తంగా పలుచోట్ల వ్యవసాయ గోదాములను మరియు గిడ్డంగులను నిర్మిస్తున్నట్లు పేర్కొంటూ కుప్పం నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న రైతుల మరియు ప్రజల సాగు మరియు తాగునీటి కోసం ఇదివరకే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృష్ణా జలాలను భగీరథ ప్రయత్నంతో తీసుకొచ్చారని దీంతో నియోజకవర్గంలోని ప్రతి రైతు వ్యవసాయం లాభ సాటిగా చేసుకోవడానికి వీలుంటుంది అన్నారు, ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పవన్ కుమార్, టిడిపి సీనియర్ నేత, ప్రముఖ న్యాయవాది వాసు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో
## ఒకరి మృతి ఒకరి గాయాలు

**నాతవరం ఏప్రిల్,23,(ప్రజా ప్రతిభ)**



గురువారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి మరొకరికి గాయాలు సంఘటన చోటుచేసుకుంది దీనికి సంబంధించి నాతవరం ఎస్ఐ వై ,తారకేశ్వరరావు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి గాంధీ నగరం గ్రామానికి చెందిన చిట్టురూ శంకర్ (48) తల్లి చి ట్టురూ గౌరమ్మ,(80), వీరిద్దరూ ద్విచక్ర వాహనంపై గాజువాక నుండి తిరిగి వస్తుండగా తాండవ జంక్షన్ దగ్గరకు వచ్చేసరికి పంది అడ్డంగా రావడంతో వాహనం అదుపుతప్పి రోడ్డుమీద పడిపోవడంతో ఇద్దరికీ తలకు బలమైన కావడంతో నర్సీపట్నం ఏరియా హాస్పిటల్ తరలించి మెరుగైన వైద్యం నిమిత్తం విశాఖపట్నం తరలిస్తుండగా మార్గ మధ్యలో తాళ్లపాలెం దగ్గరికి వెళ్లేసరికి తల్లి గౌరమ్మ మృతి చెందింది శంకర్ను గాజువాక ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నట్లు ఎస్సై తెలిపారు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నర్సీపట్నం ఏరియా హాస్పిటల్ తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నాతవరం పోలీసులు తెలిపారు

## ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో
## అట్టహాసంగా సాగిన ఫేర్వెల్ పార్టీ





**బుచ్చయ్యపేట, ఏప్రిల్ 23, ప్రజా ప్రతిభ.**

మండలంలో ఉన్న బుచ్చయ్యపేట గ్రామంలో స్థానిక జాజిమొగ్గల ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో ప్రధానోపాధ్యాయులు జాజిమొగ్గల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విద్యార్థుల వీడ్కోలు వేడుక (ఫేర్వెల్ పార్టీ) అత్యంత వైభవంగా జరిగింది. పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు.కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాజిమొగ్గల శ్రీనివాసరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.?ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ,.. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పదవ తరగతి అనేది విద్యార్థి జీవితంలో కీలక మలుపు అని, కష్టపడి చదివి పాఠశాలకు మరియు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు.ఉదయం 9:30 గంటల నుండి 12 గంటల వరకు నర్సరీ నుండి నాల్గవ తరగతి వరకు అనంతరం 4 గంటల నుండి 8 గంటల వరకు 5వ తరగతి నుండి 9వ తరగతి విద్యార్థుల ఆటపాటలతో విద్యార్థులు తమ సీనియర్ల కోసం నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థుల నృత్యాలు, పాటలు మరియు నాటికలు వేడుకలో సందడి నింపాయి.?పదవ తరగతి విద్యార్థులు తమ పాఠశాల ప్రయాణాన్ని, ఉపాధ్యాయులతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు జ్ఞాపికలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.?"విద్యార్థులు కేవలం మార్కుల కోసమే కాకుండా, విలువలతో కూడిన జ్ఞానాన్ని సంపాదించి సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలి.?ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో
## ఘనంగాతల్లిదండ్రులకు పాద పూజా



**వెంకటగిరి, ఏప్రిల్ 23(ప్రజా ప్రతిభ ):**

వెంకటగిరి పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో హ్యాపీ క్లబ్ 2.0 ఫ్యామిలీ ఫెస్ట్ లో భాగంగా గురువారం తల్లిదండ్రులకు విద్యార్థులుచే పాదపూజ కార్యక్రమం నిర్వహించారు.

అత్యంత భక్తిశ్రద్ధలతో తల్లిదండ్రులకు వారి పిల్లలు పాదపూజ నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రిన్సిపాల్ జె. పరంధామయ్య మాట్లాడుతూ మా పాఠశాలలో విద్య తో పాటు సంస్కృతి సంప్రదాయం విలువలతో కూడిన విద్యను నేర్పాలనే ప్రధాన ఆశయంతో మా యాజమాన్యం సూచనల మేరకు ఇలాంటి కార్యక్రమాలు తమ పాఠశాలలో తరచుగా నిర్వహిస్తుంటామని అదేవిధంగా తల్లిదండ్రులు ప్రత్యక్ష దైవాలని విద్యార్థులకు వారి తల్లిదండ్రులె హీరోలని, వారి తర్వాతే ఎవరైనా అని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. సమాజంలో సమాజంలో ముఖ్యంగా వృద్ధులను ఆదరిస్తే వృద్ధ ఆశ్రమాలు కనుమరుగవుతాయని, ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి హాజరైన తల్లిదండ్రులు మాట్లాడుతూ పాదపూజ కార్యక్రమం తమకు చాలా ఆనందాన్ని ఇచ్చిందని,తమ పిల్లలకు మంచి అలవాట్లు పట్ల స్కూల్ యాజమాన్యం పునాది వేస్తున్నారని,ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన పాఠశాల యాజమాన్యానికి సిబ్బందికి వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన సాంస్కృతి కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో బ్రాంచ్-2 ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ ఇన్చార్జిలు,పెంచల రాజా, మునిచంద్ర,ఉమామహేశ్వరి రమ్య సాయి ఏ. ఓ.రమణ, విద్యార్థులు వారి తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కుప్పం నూతన కంప్యూటర్ సైన్స్ ల్యాబ్ ప్రారంభోత్సవం



**ఏప్రిల్ 23 కుప్పం ( ప్రజా ప్రతిభ)**

స్థానిక ప్రభుత్వా డిగ్రీ కళాశాల కుప్పం నందు గురువారం రోజున నూతన కంప్యూటర్ సైన్స్ ల్యాబ్ ప్రారంభోత్సవాన్ని శాసనమండలి సభ్యులు, ప్రభుత్వ విప్ డా కంచర్ల శ్రీకాంత్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ శ్రీ ఎల్ బి ప్రదీప్ కుమార్ తెలిపారు. ప్రధానమంత్రి ఉచిత శిక్ష అభియాన్ పథకం కింద సుమారు 76 లక్షలతో కూడిన కంప్యూటర్ ల్యాబ్ పరికరాలను కొనుగోలు చేసి ల్యాబ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ ఇంతకు ముందు ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులందరికీ అందుబాటులోకి నూతన సాంకేతిక విద్యను అందించడం కోసం ఈ సైన్స్ ల్యాబ్ ను ప్రారంభించడం చాలా సంతోషదాయకంగా ఉందని తెలిపారు. అలాగే కళాశాల ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న సర్వేగంగా జరుగుతున్న మహిళా వసతి గృహాన్ని మే 31వ తేదీ లోపు అందుబాటులోకి తీసుకురావడానికి సంబంధిత అధికారులకు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్టిసి వైస్ చైర్మన్ మునిరత్నం కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా సి రాజ్యలక్ష్మి, డా కె మాధవి పీఎం ఉషా కోఆర్డినేటర్ శ్రీ వి నారాయణమూర్తి, డా ఏ చంద్రబాబు, కంప్యూటర్ సైన్స్ అధ్యాపకులు పెరుమాళ్ ,దివ్య , రోజా తదితర అధ్యాపకులు అధ్యాపకేతరులు విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. విద్యార్థులు నూతనంగా ఏర్పాటు చేసిన కంప్యూటర్ సైన్స్ ల్యాబ్ కు ప్రిన్సిపల్ కు అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు.

# మాజీ సీఎం నాదెండ్ల భాస్కర్ రావు మృతికి జనసేన నేతల సంతాపం



**నెల్లూరు బ్యూరో ఏప్రిల్ 23(ప్రజా ప్రతిభ):**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తండ్రి నాదెండ్ల భాస్కర్ రావు మరణం పట్ల ఉమ్మడి నెల్లూరుజిల్లా జనసేన నేతలు తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు. హైదరాబాదులోని వారి నివాసంలో గురువారం భాస్కర్ రావు భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వంలో మంత్రి నాదెండ్ల మనోహర్ కి పితృవియోగం కలగడం అత్యంత బాధాకరమన్నారు. ఈ కష్ట సమయంలో మనోహర్ , వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో పరిపాలనా దక్షులుగా నాదెండ్ల భాస్కర్ రావు చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. తండ్రి ఆశయాలకు అనుగుణంగా మనోహర్ ప్రజాసేవలో కొనసాగుతున్న తరుణంలో వారికి మార్గదర్శిగా ఉన్న తండ్రిని కోల్పోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. నాదెండ్ల భాస్కర్ రావు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ ఈ కష్ట సమయంలో వారి కుటుంబానికి ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. నెల్లూరు నగర అధ్యక్షులు దుగ్గిసెట్టి సుజయ్ బాబు, జనసేన ఆత్మకూరు నియోజకవర్గం ఇంచార్జి నలిశెట్టి శ్రీధర్, సూళ్లూరుపేట నియోజకవర్గ ఇంచార్జి, నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్, ఉదయగిరి సమన్వయకర్త, రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కొట్టే వెంకటేశ్వర్లు, లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా ఉపాధ్యక్షుడు తీగల చంద్రశేఖర్ లు కూడా నాదెండ్ల భాస్కర్ రావు భౌతికకాయానికి నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

# మానవతా స్వచ్ఛంద సంస్థ

**- ఆధ్వర్యంలో ప్రతిభకు పురస్కారం...**

**ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ఘన సన్మానం...**



**వెంకటగిరి, ఏప్రిల్ 23(ప్రజా ప్రతిభ ):**

వెంకటగిరి పట్టణంలోని మదర అకాడమీ హై స్కూల్ ప్రాంగణంలో విద్యా విజయాల సంబరాలతో కళకళలాడింది. మానవతా స్వచ్ఛంద సంస్థ వెంకటగిరి శాఖ ఆధ్వర్యంలో ఇటీవల ప్రకటించిన జూనియర్, సీనియర్ ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో టౌన్ పరిధిలోని అన్ని జూనియర్ కళాశాలల నుంచి అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ఘన సన్మానం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి శాఖ చైర్మన్ డా. బి.కె. ప్రసాద్ అధ్యక్షత వహించగా, తిరుపతి జిల్లా కోఆర్డినేటర్ డా. వి.వి. రమణారెడ్డి, సంస్థ సెక్రటరీ కె. ప్రభాకర్, ట్రెజరర్ ఎం. సతీష్ బాబు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. డైరెక్టర్లు జ్యోతీశ్వరరావు, బి. సత్యనారాయణ, అద్దంకి విజయలక్ష్మి, తోట పవన్ సాయి, కె. రవీంద్రబాబు మరియు సభ్యులు ఏ. మల్లమ్మ, బి. మాధవి తదితరులు ఈ వేడుకను మరింత ఘనతతో నిర్వహించారు. నెల్లూరు కేఏసీ జూనియర్ కాలేజీలో హెచ్ఈసీ గ్రూప్‌లో చదువుతున్న విజువల్లిచాలెంజ్డ్ విద్యార్థిని భవానీ పూజిత. 500 మార్కులకు 488 మార్కులు సాధించి అందరి ప్రశంసలు అందుకుంది. ఆమె పట్టుదల, కృషి ఈ వేడుకకు ప్రేరణగా నిలిచింది. అనంతరం వివిధ కళాశాలల నుంచి టాపర్స్ గా నిలిచిన విద్యార్థులకు ,వారి తల్లిదండ్రుల సమక్షంలో ఘన సన్మానం చేసి అభినందించారు. జేపీ ఛానల్ అధినేత సునీల్ బాబు నాయుడు, మోడల్ స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వరి, సుంకర రవికుమార్ తదితరులు పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలిపారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, కళాశాలల అధ్యాపకులు పెద్ద ఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం అనంతరం హాజరైన వారికి బిస్కెట్లు, కూల్‌డ్రింక్స్ పంపిణీ చేశారు.
విద్యార్థుల ప్రతిభను వెలుగులోకి తీసుకువచ్చి ప్రోత్సహిస్తున్న మానవతా స్వచ్ఛంద సంస్థ కార్యక్రమం అందరికీ ఆదర్శంగా నిలిచింది.

# ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ ను కలిసిన ఎమ్మెల్యే కురుగొండ్ల...

**వెంకటగిరి,ఏప్రిల్ 23(ప్రజా ప్రతిభ ):**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ (ఏ. పి . యస్. డేబల్యూ. యస్ ) చైర్మన్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రావి వెంకటేశ్వరరావు ని వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గుంటూరులోని కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో, చైర్మన్ ను ఎమ్మెల్యే కురుగొండ్ల పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా వెంకటగిరి నియోజకవర్గ పరిధిలోని రైతాంగ ప్రయోజనాలు, గిడ్డంగుల సౌకర్యాల మెరుగుదల మరియు ఇతర స్థానిక అంశాలపై వారు చర్చించారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు పండించిన పంటలకు సరైన నిల్వ సౌకర్యాలు కల్పించడంలో కార్పొరేషన్ పాత్ర కీలకమని,



# పొన్నాంగూరు గ్రామంలోని ఎంపీపీ ఎస్ పాఠశాలలో నిర్వహించిన వార్షికోత్సవం

**- విద్యా, సాంస్కృతిక విలువలను ప్రతిబింబిస్తూ అతి వైభవంగా**



**ఏప్రిల్ 23 కుప్పం (ప్రజా ప్రతిభ)**

ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రధానోపాధ్యాయురాలు ప్రియా మాట్లాడుతూ, విద్య అనేది పిల్లల జీవితాన్ని మార్చే శక్తి అని, ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదువుకుని మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. ఐదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు పలుకుతూ, వారు ఉన్నత లక్ష్యాలను సాధించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ముఖ్య అతిథిగా హాజరైన పాఠశాల నిర్వహణ కమిటీ అధ్యక్షుడు ఎంపీ ప్రకాష్ మాట్లాడుతూ, విద్యతో పాటు నైతిక విలువలు, బాధ్యతా భావం ప్రతి విద్యార్థిలో ఉండాలని, అదే నిజమైన విద్య అని తెలిపారు. గ్రామీణ విద్యాభివృద్ధి ప్రతి ఒక్కరి బాధ్యత అని, తల్లిదండ్రులు పిల్లల చదువుపై మరింత శ్రద్ధ వహించాలని సూచించారు. వేసవి సెలవుల్లో పిల్లలు సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మంచి అలవాట్లు అలవరుచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్త బాలాజీ, ఉపాధ్యాయులు మహేశ్వరి , పవన్ కుమార్ సార్, తల్లిదండ్రుల కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# చదువు జీవితాన్ని మారుస్తుంది..... సురేష్ గురు






**నెల్లూరు బ్యూరో ఏప్రిల్ 23(ప్రజా ప్రతిభ):**

తల్లిదండ్రులు కష్టాలు పడిన పిల్లలను చదివిస్తే మీ జీవన శైలిలో మార్పు వస్తుందని యూట్యూబర్, యాక్టర్ గుండు బోయిన సురేష్ గురు పేర్కొన్నారు. గూడూరు రూరల్ మండలం గొల్లపల్లి గ్రామ సమీపం వద్ద అమృత ఎడ్యుకేషన్ నిర్వహిస్తున్న వెందోటి సౌజన్య రెడ్డి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ 26వ వార్షిక ఉత్సవం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలపై చదువు కోసం ఎంత ఖర్చు పెట్టినా అంతకంటే ఎక్కువ సమాజంలో పేరుతో పాటు మీ కుటుంబాన్ని ఉన్నత స్థితికి చేరుతుందని తెలిపారు. నేను 26 సంవత్సరాలుగా ఈ స్కూల్ ని చూస్తున్న చక్కని విద్యుత్ తో పాటు డిసిప్లేన్ లో పిల్లల్ని పెంచడం జరుగుతుందని తెలిపారు. ఆ రోజుల్లో నా తల్లిదండ్రులు కష్టపడి నన్ను చదివించారు కాబట్టే నేడు నేను ఈ స్థితిలో ఉన్న మీరు కష్టపడి పిల్లలను చదివించండి మనకు దగ్గరలో ఉన్న వెందో టీ సౌజన్య రెడ్డి స్కూల్లో చేర్పించాలని విద్యార్థులు తల్లిదండ్రులను కోరారు. అక్షరాన్ని రక్షించండి....డైరెక్టర్ ఎంతటి పేదవారైనా అక్షరాన్ని రక్షిస్తే అక్షరము మీ కుటుంబం స్థితిగతులను మారుస్తుందని వెందొటి సౌజన్య రెడ్డి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ డైరెక్టర్ దానం రుషేంద్రబాబు పేర్కొన్నారు. 2000 సంవత్స రంలో నలగర విద్యార్థులతో ప్రారంభించిన ఈ పాఠశాల 26 సంవత్సరాలు ఎంతో మంది పేద విద్యార్థులను ఉన్నత చదువులకు దారి చూపించిన దాఖలాలు ఎన్నో ఉన్నాయన్నారు. పేద విద్యార్థుల కోసమే ఈపాఠశాల ప్రారంభించడం జరిగిందని తెలియజేశారు. ఎంతో మంది విద్యార్థులను ఉన్నత స్థానంలో పెట్టి వారి కుటుంబం యొక్క స్థితిగతులను మార్చేసిందని కొనియాడారు. గ్రామీణ ప్రాంతంలో ఉన్న విద్య బోధన పట్టణాల్లో ఉండదని తల్లిదండ్రులు గమనించాలన్నారు. పట్టణాలు వైపు తల్లిదండ్రులు ఎప్పుడైతే చూస్తారో మీ పిల్లలు భవిష్యత్తు అన్నగారుతుందని గుర్తు చేశారు. తల్లిదండ్రులు లేని పేద పిల్లల కోసం ఉచిత విద్య బోధన అందిస్తున్నా మని చెప్పారు. అనంతరం సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజా వైద్యశాల చెన్నూరు డాక్టర్ పల్లం సుబ్బయ్య,కరస్పాండెంట్ దానం సురేంద్రబాబు,ప్రిన్సిపాల్ దానం జయ లక్ష్మి,డైరెక్టర్ దానం అమృత వర్షిని,ఉపాధ్యాయులు మంజుల,సురా బత్తిన వనిత,జమున,హాశ్రిత,సుప్రజ విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వంజివాక విద్యార్థులకు ఆత్మీయ విందు

**- వేసవి సెలవుల్లో అప్రమత్తంగా ఉండాలని చిల్లకూరు దశరథరామిరెడ్డి పిలుపు.**



**నెల్లూరు బ్యూరో ఏప్రిల్ 23(ప్రజా ప్రతిభ):**

కోట మండలం వంజివాక పంచాయతీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల చివరి పనిదినాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు పండుగ వాతావరణం నెలకొంది. వేసవి సెలవులు ప్రారంభం కానున్న నేపథ్యంలో, శ్రీశ్రీశ్రీ కనుపూరు ముత్యాలమ్మ తల్లి ఆలయ చైర్మన్ చిల్లకూరు దశరథరామిరెడ్డి విద్యార్థుల పట్ల తనకున్న మక్కువను చాటుకుంటూ వారికి ఘనంగా ఆత్మీయ విందును ఏర్పాటు చేశారు. పాఠశాల చివరి రోజును విద్యార్థులకు ఒక మధుర జ్ఞాపకంగా మిగిల్చేలా ఆయన తన సొంత ఖర్చుతో ఈ విందు భోజనాన్ని నిర్వహించారు. విద్యార్థులందరూ ఒకే చోట కూర్చుని ఆప్యాయంగా భోజనం చేయడం అక్కడ సందడి వాతావరణాన్ని నెలకొల్పింది.?ఈ సందర్భంగా చిల్లకూరు దశరథరామిరెడ్డి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రస్తుత వేసవి కాలంలో ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సెలవుల సమయంలో ఆటల కోసం ఎండలో తిరగవద్దని, ముఖ్యంగా మధ్యాహ్న సమయాల్లో బయటకు రాకుండా ఇళ్లలోనే సురక్షితంగా ఉంటూ ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని కోరారు. సెలవుల తర్వాత పాఠశాలలు తిరిగి ప్రారంభమైనప్పుడు విద్యార్థులందరూ రెట్టింపు ఉత్సాహంతో, సరికొత్త శక్తితో బడికి రావాలని ఆయన దిశానిర్దేశం చేశారు. దశరథరామిరెడ్డి ప్రదర్శించిన ఈ దాతృత్వాన్ని విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు స్థానిక గ్రామస్తులు మనసారా కొనియాడారు. ఆయన అందించిన ఈ ప్రోత్సాహం విద్యార్థుల్లో కొత్త ఉత్తేజాన్ని నింపిందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామ ప్రముఖులు మరియు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని దశరథరామిరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# రైల్వే పరిసరాలు, రైలు ప్రయాణ ప్రమాదాలపై అవగాహన సదస్సు క్విజ్ మరియు వ్యాసరచన పోటీలు





**నెల్లూరు బ్యూరో ఏప్రిల్ 23(ప్రజా ప్రతిభ):**

నెల్లూరు జిల్లా, గూడూరు మండలం, గూడూరు రెండో పట్టణం మాళవ్య నగర్ లోని శ్రీ స్వర్ణాంధ్ర భారతి ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాల నందు – హెచ్.ఎల్. గుర్జార్,ఇన్స్పెక్టర్, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్, గూడూరు వారు తన సిబ్బంది సబ్ ఇన్స్పెక్టర్ మరియు అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్స్ తో రైల్వే పరిసరాల పట్ల అవగాహన మరియు రైలు ప్రమాదాలు జరిగేటటువంటి అంశాలను వివరిస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని విద్యార్థినీ విద్యార్థులు మరియు ప్రజలు రైల్వే ఆస్తుల పట్ల రైల్వే పరిసరాల పట్ల రైలు ప్రమాదాలు జరిగేటటువంటి అంశాల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. ఇన్స్పెక్టర్ గుర్జార్ మాట్లాడుతూ ఈ వేసవికాలంలో విద్యార్థినీ విద్యార్థులు వారి యొక్క బంధువుల ఇళ్ళకి కానీ వారి యొక్క సొంత ప్రదేశాలకు కానీ వెళ్ళినప్పుడు అక్కడ ఉండేటటువంటి రైల్వే పరిసరాలను గాని రైల్వే పట్టాల దగ్గర కానీ ఎటువంటి ప్రమాద కారణమైన చర్యలు చేపట్టకూడదని తెలియజేశారు. సబ్ ఇన్స్పెక్టర్ లీలా కృష్ణ మాట్లాడుతూ కదులుతున్న రైలు మీద రాళ్లు రువ్వడం కానీ పట్టాలపై రాళ్లు లేక నాణేలు లేక లోహపు వస్తువులు ఉంచడం అతిప్రమాదం అన్నారు. ఒకవేళ రైలు పట్టాలను దాటాల్సినపుడు అందుకు కేటాయించబడినటువంటి రైల్వే గేటు ప్రాంతంలో కానీ అండర్ బ్రిడ్జి ప్రాంతంలో కానీ కాలినడక వంతెనపై కానీ దాటాలని సూచించారు. రైలు ప్రయాణం చేస్తున్నప్పుడు అత్యవసర సమయాలలో ఉపయోగించే “చైన్” ను కారణం లేకుండా ఉపయోగించకూడదని అందుకు తగిన జరిమానా మరియు జైలు శిక్ష ఉంటుందని తెలియజేశారు. కదులుతున్న రైలు ఎక్కడం కానీ దిగడం కానీ చేయకూడదని, రైలు రైల్వే స్టేషన్ ఫ్లాట్ ఫారం మీదకు వస్తున్నప్పుడు ప్లాట్ ఫారం పై ఉన్నటువంటి ఎర్ర రంగు ప్రాంతంలో కానీ పసుపు రంగు ప్రాంతంలో కానీ ఉండకుండా ప్రయాణికులు నిలబడేటటువంటి ప్రాంతంలోనే ఉండాలని సూచించారు. రైల్వే పరిసర ప్రాంతాలలో కానీ పట్టాలపై కానీ ప్లాట్ ఫారంల పైన కానీ ఫోన్ ఉపయోగించడం, వీడియోలు తీసుకోవడం, సెల్ఫీలు తీసుకోవడం, రీల్స్ చేయడం, షూటింగులు లాంటివి చేయడం అతి ప్రమాదకరమని వాటికి కూడా జరిమానా మరియు శిక్ష ఉంటుందని తెలియజేశారు. ఈ సందర్భంగా నిర్వహించినటువంటి క్విజ్ మరియు వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు మరియు ప్రశంసా పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం పి. నవకోటి నాయుడు, పాఠశాల డీన్ సి.డి.సునీల్ రాజు , పాఠశాల అకాడమిక్ కోఆర్డినేటర్ కె. హరికృష్ణ, పాఠశాల ప్రిన్సిపాల్ సి.హెచ్. సింధు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### టిడిపి రాష్ట్ర కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డిని

# ఘనంగా సన్మానించి, సత్కరించిన కార్యకర్తలు

**- అభిమానులు చెన్నూరులో భారీ గజమాలతో ఘన స్వాగతం**

**20 కేజీల కేక్ కటింగ్,భారీగా బాణ సంచా పేల్చి,స్వీట్లు పంపిణీ**

**గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయిలో పదవి**

**రావడం పట్ల చెన్నూరు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం**

**- కష్టకాలంలో కూడా టిడిపిని**

**వీడకుండా పార్టీకి కష్టపడి పనిచేసిన ఘనత**



నెల్లూరు బ్యూరో ఏప్రిల్ 23(ప్రజా ప్రతిభ):

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, గూడూరు మండలం, చెన్నూరు గ్రామానికి చెందిన తిరుపతి పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డికి , ఇటీవల తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కమిటీలో స్థానం కల్పించి, టిడిపి రాష్ట్ర కార్యదర్శిగా పదవిని ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా మట్టం శ్రావణి రెడ్డికి గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయిలో పదవి రావడం పట్ల చెన్నూరులో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మరియు గ్రామ ప్రజలు ఆనందోత్సవంతో హర్షం వ్యక్తం చేశారు. ఈశుభ సందర్భాన్ని పురస్కరించుకుని బుధవారం నాడు చెన్నూరు గ్రంథాలయం సెంటర్లో టిడిపి కార్యకర్తలు, అభిమానులు ఆమెకు సన్మాన సభను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా.. ఆమె అభిమానులు భారీ గజమాలతో ఆమెకి ఘన స్వాగతం పలికి, పలువురు శాలువాలతో సత్కరించి 20 కేజీల కేక్ ను ఆమె చేతులు మీదుగా కటింగ్ చేయించారు. అనంతరం భారీగా బాణాసంచా పేల్చి, అందరికీ స్వీట్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమానికి గూడూరు మండలం చుట్టుపక్కల గ్రామాల నుండి టిడిపి కార్యకర్తలు,అభిమానులు చెన్నూరుకు రావడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన..గూడూరు 24 సోసైటీ అధ్యక్షులు అల్లూరు కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ... చిన్న వయసులో రాజకీయాల్లోకి ఆరంగ్రేటం చేసి గూడూరు మండల పరిషత్ ఉపాధ్యక్షులుగా పదవిని చేపట్టి ప్రజలకు ఎంతో సేవ చేశారని అన్నారు. అదేవిధంగా టిడిపి సీనియర్ నాయకులు పడాల వెంకటరత్నయ్య మాట్లాడుతూ...మట్టం శ్రావణి రెడ్డి నిరంతరం ప్రజాసేవలో ఉంటుందని, గ్రామ ప్రజలకు ఎలాంటి సమస్యలు ఆమె దృష్టికి వచ్చిన వెంటనే గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కారం మార్గం చూపుతోందని అన్నారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీలో క్రమశిక్షణతో మెలుగుతూ, పార్టీని బలోపేతం చేయడంతో పాటు ..ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ముఖ్య అనుచరురాలుగా ఉంటూ... 2024 లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి తన వంతు కృషిచేసి తెలుగుదేశం పార్టీకి విధేయురాలుగా గుర్తింపు తెచ్చుకోవడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ అధిష్టానం రాష్ట్ర కమిటీలో నాకు చోటు కల్పించి, రాష్ట్ర కార్యదర్శిగా నియమించడంలో నాకు సహాయ, సహకారాలు అందించిన టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు గూడూరు శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ప్రముఖ వ్యాపారవేత్త కొండపాటి గంగా ప్రసాద్, పెంచలకోన ఆలయ కమిటీ మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ తానంకి నానాజీకి మరియు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, మంత్రి నారా లోకేష్ కి ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. నాపై నమ్మకంతో నా వెంట నడిచిన కార్యకర్తలకు, అభిమానులకు, గ్రామ ప్రజలకు నేను ఎల్లప్పుడూ ఋణపడి ఉంటాను అని అన్నారు. ఇకనుండి ప్రజలకు సేవ చేయడంలో నాపై మరింత బాధ్యత పెరిగిందని, ప్రజలకు ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమ పథకాలును అందించడంతో పాటు మునుపటి లాగా గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ ముందుంటానని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చెన్నూరు గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేశామని , పలు కాలనీలలో సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువలను లను ఏర్పాటు చేశామని, మిగిలిన కాలనీలలో కూడా పెండింగ్ పనులను త్వరలో ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ సహకారంతో పూర్తి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో గూడూరు 24 సోసైటీ అధ్యక్షులు అల్లూరు కరుణాకర్ రెడ్డి, చెన్నూరు చేనేత సొసైటీ అధ్యక్షులు కటికాల శ్రీనివాసులు, టిడిపి సీనియర్ నాయకులు పడాల వెంకటరత్నయ్య, ఏఎంసీ డైరెక్టర్ మల్లి శ్యామల, టిడిపి నాయకులు అల్లం కృష్ణయ్య, స్రవంతి, గోవిందు రాజేంద్ర, హరీష్, ధారా బాబు, శంకర్, ఎస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్, గిరిజన సంఘాల నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు ఎస్ కె ఆర్ ప్రభుత్వం కళాశాల పై వస్తున్న వార్తలపై ప్రిన్సిపాల్ మరియు విద్యార్థులతో సమావేశం



నెల్లూరు బ్యూరో ఏప్రిల్ 23(ప్రజా ప్రతిభ):

ఎస్ కె ఆర్ కళాశాలకు ఎంతో చరిత్ర ఉందని అక్కడ చదువుకుని ఎంతో మంది ఇతర దేశాలలో, మరియు అందరూ ఉన్నత స్థితిలో ఉన్నామని అన్నారు.నేను ఛైర్మెన్ గా కళాశాల నందు పనిచేశానని, ఇప్పటికి కాలేజ్ అభివృద్ధికి కృషిచేస్తున్నానని అన్నారు.ఇటీవల పత్రికలలో వచ్చిన వార్తలపై కొంచెం ఇబ్బందికరంగా అనిపించి వారిని పిలిపించి మాట్లాడానని అన్నారు.చిన్న సమస్యల వలన పత్రికలలో ప్రచురించారు.చదువుకునే విద్యార్థులను ఫీజు లు కట్టలేదని ఇబ్బంది పెట్టకూడదని ప్రిన్సిపాల్ కి మరియు ఫీజు రీయింబర్స్మెంట్ పడిన విద్యార్థులు కాలేజ్ కి చెల్లించాలని అన్నారు.రీయింబర్స్మెంట్ పడని విద్యార్థులను ఇబ్బంది పెట్టకూడదని ప్రిన్సిపాల్ కి మరియు ప్రభుత్వం చెలించిన వెంటనే విద్యార్థులు ఫీజు ను కళాశాలకు చెల్లించాలని విద్యార్థులకు తెలిపారు.త్వరలో కాలేజ్ నందు సిబ్బందితో మరియు విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేసి కాలేజ్ అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలపై సమావేశం ఏర్పాటు చేస్తానని అన్నారు.

## నెల్లూరు జిల్లాను డ్రగ్-ఫ్రీ జిల్లాగా మార్చేందుకు పోలీసులు విస్తృత అవగాహన కార్యక్రమాలు



నెల్లూరు బ్యూరో ఏప్రిల్ 23(ప్రజా ప్రతిభ):


జిల్లా ఎస్.పీ డా. అజిత వేజెండ్ల ఆదేశాలతో స్కూళ్లు, కాలేజీలలో ప్రచార కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.జిల్లా వ్యాప్తంగా ఈగల్ క్లబ్స్ ఏర్పాటు చేసి, "డ్రగ్స్ వద్దు బ్రో" నినాదంతో యువతలో చైతన్యం పెంచుతున్నారు. డ్రోన్ల ద్వారా పర్యవేక్షణతో పాటు మాదకద్రవ్యాలకు అలవాటు పడిన వారికి డీ-అడిక్షన్ సెంటర్లలో కౌన్సెలింగ్ అందిస్తున్నారు.డ్రగ్స్ వినియోగం మరియు అక్రమ రవాణా రెండూ నేరమని హెచ్చరిస్తూ, గంజాయి వంటి మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు.అసాంఘిక కార్యకలాపాలపై సమాచారం కోసం డయల్ 112 లేదా ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ 1972కు ఫిర్యాదు చేయవచ్చని, వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు..

## ఘనంగా ఎడిపై ఇంగ్లీష్ మీడియం

# స్కూల్ ప్రథమ వార్షికోత్సవం

**- ప్రముఖుల సమక్షంలో వేడుకలు వైభవంగా..**

**- విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి**





శాంతిపురం, ఏప్రిల్ 23 (ప్రజా ప్రతిభ):

మండల పరిధిలోని గడ్డూరు వద్ద ఉన్న ఎడిపై ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ప్రథమ వార్షికోత్సవాన్ని గురువారం పాఠశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఉత్సాహభరిత వాతావరణంలో జరిగిన ఈ వేడుకలు విద్యార్థులు, తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన కుప్పం రూరల్ సిఐ మల్లేష్ యాదవ్, పాఠశాల కరెస్పాండెంట్ సి.శ్రీనివాసులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ, ఎడిపై ఇంగ్లీష్ మీడియం స్కూల్ స్థాపన వెనుక ఉన్న సదుద్దేశాన్ని కొనియాడారు. గ్రామీణ ప్రాంత పిల్లలకు మంచి విద్యాబుద్ధులు, సత్ప్రవర్తనను అందిస్తూ వారి మెరుగైన భవిష్యత్తుకు పునాది వేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందని తెలిపారు.ప్రత్యేక ఆహ్వానితులు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి మంచి స్థాయికి చేరుకోవాలని, చదువుతో పాటు క్రీడలలో కూడా రాణించాలని సూచించారు.అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక, నృత్య కార్యక్రమాలు ప్రేక్షకులను అబ్బురపరిచాయి. వారి ప్రతిభకు అందరూ చప్పట్లతో అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నవనీత, డాన్స్ మాస్టర్ శివాజీ, ఉపాధ్యాయులు ఝాన్సీ, యామిని, రాజేశ్వరి, వందన, అన్నపూర్ణ, సుధ, హేమావతి, ఉషా, ప్రియా, మానస తదితరులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సైదాపురం మండలంలో

# కొనసాగుతున్న రోడ్ల నిరసనలు

**- కలిచేడు బాటలోనే తుమ్మల తలుపూరు పోరు**



నెల్లూరు బ్యూరో ఏప్రిల్ 23(ప్రజా ప్రతిభ):

నెల్లూరు జిల్లా సైదాపురం మండలం తుమ్మల తలుపూరు గ్రామం వద్ద ప్రధాన రహదారి దుస్థితిపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ప్రధానంగా మైనింగ్ ప్రాంతం కావడంతో భారీ వాహనాల రాకపోకల వల్ల రోడ్లన్నీ గుంతలమయమై, తీవ్రమైన దుమ్ము, ధూళితో వాహనదారులు, బాటసారులు నరకయాతన అనుభవిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదని మండిపడుతూ, "కావాలి రోడ్డు - వేయాలి రోడ్డు" అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఇటీవల కలిచేడు గ్రామస్తులు సైతం ఇదే సమస్యపై నిరసన తెలపగా, తాజాగా తుమ్మల తలుపూరు ప్రజలు కూడా రోడ్డెక్కడం ఆ ప్రాంతంలో సమస్య తీవ్రతకు అద్దం పడుతోంది; ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే కొత్త రోడ్లు వేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు

## రైతులకు గిట్టుబాటు ధరల విషయంలో అధికారులు

**- వ్యవహరిస్తున్న తీరుపై ఆగ్రహం**

**వ్యక్తం చేసిన ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్**



నెల్లూరు బ్యూరో ఏప్రిల్ 23(ప్రజా ప్రతిభ):

మొదటి సారిగా నెల్లూరు జిల్లా ఐ ఎ బిమీటింగ్ కు హాజరయ్యాను.గతం లో తిరుపతి జిల్లా లో ఉన్నాము.రైతులకు గిట్టుబాటు ధరకు సంబంధించి అధికారులు ఎమ్మెల్యే అయిన నాకే సరైన సమాధానం చెప్పడం లేదు.కాంద్ర,పారిచర్ల,వెండోడు లాంటి అనేక గ్రామాల చెరువులకు నీరు అందించాలి.స్వర్ణ ముఖి బ్యారేజి కి 2 టి ఎం సి లు నీరు అందిస్తే 10 వేల ఎకరాలు పంట పండుతుంది,నీరు అందించాలి..యల్లసిరి కెనాల్ 10 వేలు ఎకరాలకు నీరు అందించే ఈ కాలువ పనులు అసంపూర్తిగా ఉన్నాయి,ఈ కాలువ పూర్తి చేస్తే చిట్టమూరు మండలం తో పాటు అనేక ప్రాంతాలకు నీరు అందుతుంది. దుగ్గరాజు పట్నం కాలువ కు గతంలో తాను ప్రభుత్వం నుండి తెచ్చిన జీవో ను వైసీపీ ప్రభుత్వం రద్దు చేసింది ఈ కాలువ పనులకు అధికారులు అనుమతులు ఇవ్వాలి..రాబోయేది వేసవి కాలం కాబట్టి గూడూరు నియోజక వర్గం కు నీరు అందించాలి.

## కుప్పం విచ్చేసిన తిమ్మరాజ పల్లి టీవీ

**- అమ్మవారి వారి ఆలయంలో**

**ప్రత్యేక పూజలు..బృందానికి ఘన సన్మానం**



కుప్పం, ఏప్రిల్ -23(ప్రజా ప్రతిభ)

: తిమ్మరాజపల్లి టీవీ సినిమా బృందం గురువారం కుప్పంలో సందడి చేసింది. కుప్పం కు చెందిన మునిరాజు దర్శకత్వం వహించిన తిమ్మరాజపల్లి టీవీ సినిమా ఇటీవల విడుదలై విజయవంతంగా నడుస్తుంది.గురువారం చిత్ర దర్శకుడు మునిరాజ్ హీరో సాయి తేజ్ , హీరోయిన్ వేద జలంధర్ కుప్పంకు విచ్చేశారు.ఈ సందర్భంగా స్థానిక శ్రీ ప్రసన్న తిరుపతి గంగమ్మ ఆలయంలో వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్ మునిరత్నం, పికేఎం ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు తదితరులు చిత్ర బృందాన్ని ఘనంగా సత్కరించారు.అనంతరం కుప్పం మునిసిపాలిటీ పరిధిలోని మురుగన్ థియేటర్‌కు వెళ్లి డైరెక్టర్‌తో పాటు సినీ నటి, నటులతో కలిసి ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ సినిమాను తిలకించారు. థియేటర్లో ప్రేక్షకులు నడుమ కేక్ కట్ చేసి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గం ప్రజలు గర్వపడేలా కుప్పం ప్రాంతానికి చెందిన డైరెక్టర్ వి. మునిరాజు తన సొంత గ్రామం పేరుతో "తిమ్మరాజు పల్లి టీవీ " సినిమా తీసి విజయాన్ని సొంతం చేసుకున్నారన్నారు.కుప్పం ప్రాంతానికి చెందిన డైరెక్టర్ వి. మునిరాజు మరిన్ని విజయాలను అందుకోవాలని ఈ సందర్భంగా వారు ఆశించారు.

## నూతన కంప్యూటర్ సైన్స్ ప్రయోగశాల ప్రారంభం



కుప్పం, ఏప్రిల్ 23(ప్రజా ప్రతిభ):

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన కంప్యూటర్ సైన్స్ ప్రయోగశాలను గురువారం శాసనమండలి సభ్యుడు, ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నంలు ప్రారంభించారు. ఈ విషయాన్ని కళాశాల ప్రిన్సిపల్ ఎల్ బి ప్రదీప్ కుమార్ తెలిపారు. ప్రధానమంత్రి ఉచిత శిక్ష అభియాన్ పథకం కింద సుమారు 76 లక్షల వ్యయంతో కంప్యూటర్ పరికరాలను కొనుగోలు చేసి ఈ ప్రయోగశాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులందరికీ నూతన సాంకేతిక విద్య అందుబాటులోకి తీసుకురావడం సంతోషదాయకమని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడే విధంగా ఈ ప్రయోగశాల ఎంతో దోహదపడుతుందని తెలిపారు. అలాగే కళాశాల ఆవరణలో నిర్మాణంలో ఉన్న మహిళా వసతి గృహాన్ని మే 31 నాటికి పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సి రాజ్యలక్ష్మి, కె మాధవి, పథకం సమన్వయకర్త వి నారాయణమూర్తి, ఏ చంద్రబాబు, కంప్యూటర్ సైన్స్ అధ్యాపకులు పెరుమాళ్, దివ్య, రోజా తదితరులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కడ ఆకస్మిక తనిఖీలు - నిర్లక్ష్యంపై హెచ్చరికలు

కుప్పం, ఏప్రిల్ 23(ప్రజా ప్రతిభ)



: కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ ప్రత్యేక తనిఖీ బృందం నియోజకవర్గంలోని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ సచివాల యాలు, ఆరోగ్య కేంద్రాలు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టింది. విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ఈ సందర్భంగా కుప్పం ఏరియా ఆసుపత్రిలో సమయానికి హాజరు కాని సిబ్బందికి హెచ్చరికలు జారీ చేసి కౌన్సిలింగ్ నిర్వహించారు. గుడుపల్లి మండలంలోని గ్రామ సచివాలయంలో రికార్డుల నిర్వహణ లోపాలు గమనించి సంబంధిత అధికారులకు గడువు విధించినట్టు తెలిపారు. అలాగే శాంతిపురం మండలం కర్లగట్ట గ్రామంలో మధ్యాహ్న భోజన పథకంపై తనిఖీ నిర్వహించి, సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ప్రభుత్వ సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని, నిర్లక్ష్యాన్ని సహించబోమని కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మట్ స్పష్టం చేశారు.

## పశ్చిమాసియా సెగ


**వరుసగా రెండో రోజూ కుప్పకూలిన మార్కెట్లు**

**పశ్చిమాసియా ఉద్రిక్తతలు మార్కెట్ల పతనానికి ప్రధాన కారణం**

**సెన్సెక్స్ 852 పాయింట్లు, నిఫ్టీ 205 పాయింట్లు నష్టం**

**ఆటో, ఐటీ, బ్యాంకింగ్ షేర్లలో అమ్మకాల ఒత్తిడి**

**బలహీనపడిన రూపాయి, భారీగా పెరిగిన ముడి చమురు ధరలు**



**ముంబై:** పశ్చిమాసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతల కారణంగా భారత ఈక్విటీ మార్కెట్లు వరుసగా రెండో సెషన్‌లోనూ భారీ నష్టాలను చవిచూశాయి. గురువారం ట్రేడింగ్‌లో అమ్మకాల ఒత్తిడి తీవ్రం కావడంతో కీలక సూచీలు దాదాపు ఒక శాతం మేర పతనమయ్యాయి. సెన్సెక్స్ 852 పాయింట్ల (1.09%) నష్టంతో 77,664 వద్ద స్థిరపడగా, నిఫ్టీ 205 పాయింట్ల (0.84%) నష్టంతో 24,173 వద్ద ముగిసింది.

ట్రేడింగ్ ప్రారంభంలో ఆటో, బ్యాంకింగ్, ఐటీ, రియల్టీ రంగాల షేర్లలో అమ్మకాలు వెల్లువెత్తాయి. టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, టాటా మోటార్స్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్ వంటి ప్రధాన షేర్లు నష్టపోయాయి. అయితే, దీనికి భిన్నంగా ఫార్మా, హెల్త్‌కేర్ రంగాల సూచీలు 2 శాతం వరకు లాభపడి మదుపరులకు కొంత ఊరటనిచ్చాయి. మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు సైతం నష్టాల్లోనే ముగియడం మార్కెట్‌లో బలహీనతకు సంకేతంగా నిలిచింది. హర్మూజ్ జలసంధి వద్ద ఉద్రిక్త పరిస్థితులు, ఇరాన్ కాల్పుల విరమణ చర్చల్లో అనిశ్చితి వంటి అంశాలు మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీశాయని విశ్లేషకులు చెబుతున్నారు. దీనికి తోడు, ముడి చమురు ధరలు పెరగడం, రూపాయి మారకం విలువ బలహీనపడటం కూడా ప్రతికూలంగా మారింది. బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర సుమారు 4 శాతం పెరిగి 105.86 డాలర్లకు చేరింది.

టెక్నికల్‌గా నిఫ్టీకి 24,300 - 24,400 స్థాయి వద్ద తీవ్ర నిరోధం ఎదురవుతోందని, 24,100 - 24,000 స్థాయి కీలక మద్దతుగా ఉందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఈ మద్దతు స్థాయిని కోల్పోతే నిఫ్టీ 23,800 స్థాయికి పడిపోయే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

## పెట్రోల్, డీజిల్ ధరల పెంపు వుండదు..

**కేంద్రం కీలక ప్రకటన**

**ఎన్నికల తర్వాత పెట్రోల్, డీజిల్ ధరల పెంపు లేదన్న కేంద్రం**

**ధరల పెంపు వార్తలు అవాస్తవం, దురుద్దేశపూర్వకమని వెల్లడి**

**గడిచిన నాలుగేళ్లుగా ధరలు పెంచని ఏకైక దేశం భారతేనని స్పష్టీకరణ**

**అంతర్జాతీయంగా చమురు ధరలు పెరుగుతున్నా భారత్‌లో స్థిరంగానే రేట్లు**



**న్యూఢిల్లీ:** పశ్చిమ బెంగాల్, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల తర్వాత దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతాయంటూ వస్తున్న మీడియా కథనాలపై కేంద్ర పెట్రోలియం మంత్రిత్వ శాఖ స్పందించింది. ఈ వార్తలను 'దురుద్దేశపూర్వకమైనవి, తప్పుదోవ పట్టించేవి'గా అభివర్ణిస్తూ కొట్టిపారేసింది. ధరల పెంపునకు సంబంధించి ప్రభుత్వ పరిశీలనలో ఎలాంటి ప్రతిపాదన లేదని 'ఎక్స్' వేదికగా స్పష్టం చేసింది.

ప్రజలలో అనవసర భయాందోళనలు సృష్టించేందుకే ఇలాంటి వార్తలను ప్రచారం చేస్తున్నారని మంత్రిత్వ శాఖ పేర్కొంది. "గత నాలుగేళ్లుగా పెట్రోల్, డీజిల్ ధరలు పెరగని ఏకైక దేశం భారత్. అంతర్జాతీయంగా ధరలు భారీగా పెరిగినప్పటికీ, ఆ ప్రభావం ప్రజలపై పడకుండా ప్రభుత్వం, ప్రభుత్వ రంగ చమురు సంస్థలు నిరంతరం చర్యలు తీసుకున్నాయి" అని వివరించింది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పెరిగి, అంతర్జాతీయంగా చమురు ధరలు పెరిగినప్పటికీ భారత్‌లో ధరలు స్థిరంగానే ఉన్నాయని గుర్తుచేసింది.

దేశంలో సాధారణంగానే ఎల్పీజీ సిలిండర్ల సరఫరా

ఇదే సమయంలో దేశంలో వంటగ్యాస్ (ఎల్పీజీ) సరఫరా సాధారణంగా ఉందని, ఎక్కడా కొరత లేదని పెట్రోలియం శాఖ జాయింట్ సెక్రటరీ సుజాత శర్మ తెలిపారు. మరోవైపు అమెరికా-ఇరాన్ శాంతి చర్చలు నిలిచిపోవడంతో హర్మూజ్ జలసంధిలో ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఈ కారణంగా అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర బ్యారెల్‌కు 103 డాలర్లు దాటగా, డబ్ల్యూటీఐ క్రూడ్ ఆయిల్ ధర 94 డాలర్లకు పైగా ట్రేడ్ అవుతోంది.

## భారత్ సమయం ఆసన్నమైంది: నీతా అంబానీ




**న్యూయార్క్:** భారత్ సమయం అసన్నమైందని రిలయన్స్ ఫౌండేషన్ ఛైర్‌పర్సన్ నీతా అంబానీ అన్నారు. న్యూయార్క్‌లో టైమ్ మ్యాగజైన్ నిర్వహించిన టైమ్ 100 సమిట్‌లో పాల్గొన్న సందర్భంగా ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. టైమ్ మ్యాగజైన్ సీఈఓ జెస్సికా సిబ్లీతో జరిగిన ఇంటర్వ్యూలో నాయకత్వం అంశంపై నీతా మాట్లాడుతూ.. ప్రపంచానికి హార్డ్‌పవర్ అక్కర్లేదని, అది సాఫ్ట్ పవర్‌ను కోరుకుంటోందన్నారు. ఆ సాఫ్ట్ పవర్‌కు భారత్ ప్రతినిధిగా ఉందని పేర్కొన్నారు. పూర్తి ఇంటర్వ్యూ త్వరలో ప్రసారం కానుంది. ఈ లీడర్ షిప్ సమ్మిట్‌కు భారత సంప్రదాయ దుస్తుల్లో నీతా అంబానీ హాజరయ్యారు. భారత కళా వైభవాన్ని చాటి చెప్పేలా 'జమ్దానీ' చీరను ధరించారు. పశ్చిమ బెంగాల్‌కు చెందిన పద్మశ్రీ అవార్డు గ్రహీత బీరేన్ కుమార్ బాసక్ రెండేళ్లు కష్టపడి దీన్ని రూపొందించారు.

# ముంబై ధమాల్...

**సంజూ సెంచరీ, అకీల్ స్పిన్ మ్యాజిక్‌తో సీఎస్కే సూపర్ విక్టరీ**

**ముంబై ఇండియన్స్‌పై చెన్నై సూపర్‌కింగ్స్ ఘన విజయం**

**అజేయ సెంచరీతో చెలరేగిన సంజు శాంసన్**

**4 వికెట్లతో ముంబై బ్యాటింగ్‌ను కుప్పకూల్చిన అకీల్ హొసేన్**

**103 పరుగుల భారీ తేడాతో గెలిచిన సీఎస్కే**

**పేలవ ప్రదర్శనతో చేతులెత్తేసిన ముంబై బ్యాటర్లు**



**ముంబై:** ఐపీఎల్ 2026 సీజన్‌లో చెన్నై సూపర్‌కింగ్స్ అద్భుత విజయం నమోదు చేసింది. ముంబైలోని వాంఖడే స్టేడియం వేదికగా ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో చెన్నై 103 పరుగుల భారీ తేడాతో ఘన విజయం సాధించింది. సంజు శాంసన్ (101లి) అద్భుత శతకంతో కదంతొక్కగా, బౌలింగ్‌లో అకీల్ హొసేన్ (4/17) మాయ చేయడంతో చెన్నై సునాయాసంగా గెలుపొందింది.



208 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ముంబై ఇండియన్స్‌కు ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. 11 పరుగులకే 3 కీలక వికెట్లు కోల్పోయింది. స్పిన్నర్ అకీల్ హొసేన్ ధాటికి ముంబై బ్యాటింగ్ లైనప్ పేకమేడలా కూలిపోయింది. సూర్యకుమార్ యాదవ్ (36), తిలక్ వర్మ (37) కాసేపు పోరాడినా, వీరిద్దరూ ఔటయ్యాక మిగతా బ్యాటర్లు చేతులెత్తేశారు. దీంతో ముంబై 19 ఓవర్లలో 104 పరుగులకే ఆలౌట్ అయి ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. చెన్నై బౌలర్లలో అకీల్ హొసేన్ 4 వికెట్లతో ముంబై పతనాన్ని శాసించగా, నూర్ అహ్మద్ రెండు వికెట్లు తీశాడు.

అంతకుముందు, ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ముంబై ఇండియన్స్ ఫీల్డింగ్ ఎంచుకుంది. దీంతో తొలుత బ్యాటింగ్‌కు దిగిన చెన్నై సూపర్‌కింగ్స్, నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 207 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఓపెనర్‌గా బరిలోకి దిగిన సంజు శాంసన్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. కేవలం 54 బంతుల్లో 10 ఫోర్లు, 6 సిక్సర్లతో 101 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. అతనికి రుతురాజ్ గైక్వాడ్ (22), డెవాల్డ్ బ్రెవిస్ (21) నుంచి కొంత సహకారం లభించింది. ముంబై బౌలర్లలో గజన్‌ఫర్ రెండు వికెట్లు పడగొట్టాడు.

## ఐపీఎల్‌లో ఆడేందుకు మిచెల్ స్టార్క్ వచ్చేస్తున్నాడు..



**సిడ్నీ:** ఐపీఎల్‌లో ఆడేందుకు ఆస్ట్రేలియా మేటి బౌలర్ మిచెల్ స్టార్క్‌కు ఆ దేశ క్రికెటర్ బోర్డు క్లియరెన్స్ ఇచ్చింది. ఇక ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుతో అతను త్వరలో కలవబోతున్నాడు. మే ఒకటో తేదీన రాజస్థాన్ రాయల్స్‌తో జరగనున్న మ్యాచ్‌లో.. స్పీడ్‌స్టర్ మిచెల్ స్టార్క్ ఆడే అవకాశాలు ఉన్నాయి. మోచేయి, భుజం నొప్పి కారణంగా జనవరి నుంచి స్టార్క్ క్రికెట్‌కు దూరంగా ఉన్నాడు. ఇంగ్లండ్‌తో జరిగిన యాషెస్ సిరీస్‌లో అత్యధిక వికెట్లు తీసి ప్లేయర్ ఆఫ్ ద సిరీస్ అవార్డును గెలుచుకున్న విషయం తెలిసిందే. స్టార్క్ మళ్లీ తన పంజా విసరనున్నాడని, 2026 ఐపీఎల్ సీజన్‌లో అతను ఆర్‌ఆర్‌తో జరిగే మ్యాచ్‌లో ఆడే ఛాన్సు ఉన్నట్లు క్రికెట్ ఆస్ట్రేలియా వెల్లడించింది.

ఐపీఎల్‌లో ప్రారంభ మ్యాచ్‌లకు విదేశీ ఆటగాళ్లు కొందరు దూరం కావడం వివాదాస్పదమైంది. అయితే తనకు గాయమైనట్లు స్టార్క్ ఇటీవల తన ఇన్‌స్టాలో పేర్కొన్నాడు. గత ఏడాది ఐపీఎల్‌లో ఢిల్లీ తరఫున స్టార్క్ 11 మ్యాచ్‌లు ఆడి 14 వికెట్లు తీసుకున్నాడు. ఇప్పటి వరకు ఢిల్లీ ఈ సీజన్‌లో పాయింట్ల పట్టికలో అయిదో స్థానంలో ఉన్నది. మూడు ఓటములు, మూడు గెలుపులు ఉన్నాయి. ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమ్మిన్స్ కూడా ఐపీఎల్‌లో ఆడనున్నాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు అతను త్వరలో తొలి మ్యాచ్ ఆడే ఛాన్సు ఉన్నది.

## మ్యాచ్‌కు ముందు కార్టూన్లు చూస్తా

**వైభవ్ సూర్యవంశీ**

**ప్రతి మ్యాచ్‌కు ముందు కార్టూన్లు చూస్తానని చెప్పి అందరినీ ఆశ్చర్యపరిచిన వైభవ్**

**సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న యువ సంచలనం నిజాయతీ వ్యాఖ్యలు**

**వేగవంతమైన 500 పరుగుల ఘనతలో మ్యాక్స్‌వెల్ ను అధిగమించిన సూర్యవంశీ**



**రాజస్థాన్:** రాజస్థాన్ రాయల్స్ యువ సంచలనం 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ ఐపీఎల్‌లో సరికొత్త రికార్డులు సృష్టిస్తున్నాడు. నిన్న లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో అతను మరో అరుదైన ఘనతను తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ మ్యాచ్‌లో కేవలం 8 పరుగులే చేసినప్పటికీ, ఐపీఎల్ చరిత్రలో 500 పరుగులు పూర్తి చేసిన అత్యంత పిన్న వయస్కుడిగా రికార్డు సృష్టించాడు.

అంతేగాక ఎదుర్కొన్న బంతుల పరంగా వేగంగా ఈ మైలురాయిని చేరుకుని, ఆస్ట్రేలియా స్టార్ ఆటగాడు గ్లెన్ మ్యాక్స్‌వెల్ పేరిట ఉన్న రికార్డును కూడా వైభవ్ బద్దలుకొట్టాడు. ఈ ఘనత సాధించిన తర్వాత అతను పంచుకున్న విషయాలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

మ్యాచ్ అనంతరం మాట్లాడుతూ... "నా బుర్రలో పెద్దగా ఏమీ ఆలోచించను. ఇప్పటికీ ప్రతి మ్యాచ్‌కు ముందు కార్టూన్లు చూస్తాను. అది నాకు అలవాటు. అయితే, ఆటపైనే పూర్తి ఫోకస్ ఉంటుంది" అని నవ్వుతూ చెప్పాడు. చిన్న వయసులోనే స్టార్‌డమ్ వచ్చినా, తనలోని చిన్నపిల్లల అలవాటును నిజాయతీగా చెప్పడంతో నెటిజన్లు అతనిపై ప్రశంసలు కురిపిస్తున్నారు.

"తర్వాతి మ్యాచ్‌లో కచ్చితంగా బాగా ఆడతాను. ఈ విజయంతో రెండు పాయింట్లు సాధించాం. ప్లేఆఫ్స్ దిశగా ముందుకు వెళ్తాం" అని వైభవ్ ధీమా వ్యక్తం చేశాడు.

# రోహిత్ నన్ను క్షమించు..

**అందుకే వరల్డ్‌కప్ జట్టులోకి తీసుకోలే.!**



**న్యూఢిల్లీ:** భారత కెప్టెన్‌గా రోహిత్ శర్మ వన్డే ప్రపంచకప్ అందని ద్రాక్షలా మిగిలింది. మూడేళ్ల క్రితం జట్టును ఫైనల్ చేర్చినా కప్ అందించలేకపోయాడు. అయితే.. 2011లోనే హిట్‌మ్యాన్‌కు వరల్డ్ కప్ విజేతగా నిలిచే అవకాశం వచ్చింది. కానీ, ఒకే ఒక కారణంతో అతడికి అవకాశం చేజారిందని మాజీ సెలెక్టర్ కృష్ణమాచారి శ్రీకాంత్ అంటున్నాడు. 2011లో అతడు సూపర్ ఫామ్‌లో ఉన్నప్పటికీ వన్డే ప్రపంచకప్ స్క్వాడ్‌కు ఎంపిక చేయనందుకు తనను క్షమించాలని రోహిత్‌ను శ్రీకాంత్ అడిగాడు. తాజాగా ది వీక్ అనే పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో అప్పుడు రోహిత్‌ను పక్కన పెట్టేయడానికి గల కారణం వెల్లడించాడు.

తన కెప్టెన్సీలో భారత్‌కు టీ20 ప్రపంచకప్, ఛాంపియన్స్ ట్రోఫీ కట్టబెట్టిన రోహిత్ శర్మ వన్డే ప్రపంచకప్ మాత్రం ముద్దాడలేదు. అయితే.. మనోడికి 2011లో స్వదేశంలో జరిగిన వన్డే ప్రపంచకప్‌లో చోటు దక్కకపోవడమే అందుకు కారణం. అవును.. ఆ ఏడాది మంచి ఫామ్‌లో ఉన్న రోహిత్‌ను సెలెక్టర్లు మెగా టోర్నీకి తీసుకోలేదు. అందుకు బలమైన కారణమే ఉందంటున్నాడు అప్పటి సెలెక్టర్ కృష్ణమాచారి శ్రీకాంత్.

'రోహిత్ 2011 వన్డే ప్రపంచకప్ ఆడలేపోయాడు. రోహిత్‌ను ఎంపిక చేయనందుకు నేను చాలా బాధ పడ్డాను. ఇదే విషయం 2020లో అతడితో చెప్పి నన్ను క్షమించాలని అడిగాను. అయితే.. ఉద్దేశపూర్వకంగా రోహిత్‌ను 2011 ప్రపంచకప్‌లో పక్కన పెట్టలేదు. అప్పుడు జట్టులో ఎక్కువ మంది ఆల్‌రౌండర్లు ఉండాలనుకున్నాం. అందుకే అతడికి అవకాశం దక్కలేదు' అని శ్రీకాంత్ వెల్లడించాడు.

ఎంఎస్ ధోనీ సారథ్యంలోని భారత జట్టు 2011లో స్వదేశంలో జరిగిన వన్డే ప్రపంచకప్‌ను కొల్లగొట్టింది. ఈ మెగా టోర్నీకి ముందు రోహిత్ 1,200 రన్స్‌తో రేసులో నిలిచాడు. కానీ, రోహిత్ పేరు లేకపోవడానికి కారణం ఆల్‌రౌండర్లకు ప్రాధాన్యం ఇవ్వడమేనని శ్రీకాంత్ తెలిపాడు.

'1983 వరల్డ్ కప్ స్క్వాడ్ మాదిరిగా ఆల్‌రౌండర్లతో నిండిన స్క్వాడ్ కావాలని మేనేజ్‌మెంట్ నిర్ణయించింది. కాబట్టి మేము అదే వ్యూహాన్ని అనుసరించాం. మా నమ్మకం నిజమైంది. ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా నిలిచిన యువరాజ్ బ్యాటుతో, బంతితో మెరిశాడు. సెహ్వాగ్, సచిన్, రైనా కొన్ని ఓవర్లు వేశారు. యూసుఫ్ పఠాన్ సైతం బౌలింగ్ చేశాడు. అందుకే.. రోహిత్‌ను పక్కన పెట్టాల్సి వచ్చింది' అని శ్రీకాంత్ వివరించాడు. భారత్‌కు తొలి వరల్డ్‌కప్ అందించిన కపిల్ డెవిల్స్ బృందంలోని రోజర్ బిన్ని, కపిల్, శ్రీకాంత్, సయ్యద్ కిర్మాణీ, సునీల్ గవాస్కర్ సైతం బౌలింగ్ చేసిన విషయాన్ని శ్రీకాంత్ ఈ సందర్భంగా పంచుకున్నాడు.

# 'డార్లింగ్' రీ-రిలీజ్‌తో బాక్సాఫీస్‌కు ఊపిరి...

### మరోసారి ప్రూవ్ అయిన ప్రభాస్ స్టామినా !



**టాకీస్:** టాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద గత కొన్నాళ్లుగా నెలకొన్న సైలెన్స్‌ను రెబెల్ స్టార్ ప్రభాస్ మరోసారి చెరిపేస్తున్నారు. భారీ సినిమాల హవాతో థియేటర్లు వెలవెలబోతున్న సమయంలో, ఇటీవల వచ్చిన చిన్న సినిమాలు కొంత ఊరటనిచ్చినా... పూర్తి స్థాయిలో ఊపు మాత్రం రాలేదు. ఈ క్రమంలో అడివి శేష్ నటించిన 'డెకాయిట్' చిత్రం మంచి ప్లానింగ్, ప్రమోషన్లతో బ్రేక్ ఈవెన్ సాధించి థియేటర్లకు కొంత ఊపిరి పోసింది. అయితే ఆ సినిమా రన్ ముగిసే సరికి మళ్లీ డల్ పరిస్థితి నెలకొంటుందనుకున్న సమయంలో... 'డార్లింగ్' రీ-రిలీజ్ రూపంలో బాక్సాఫీస్‌కు కొత్త జోష్ వచ్చింది. ప్రభాస్ కెరీర్‌లో క్లాసిక్‌గా నిలిచిన డార్లింగ్ సినిమా రీ-రిలీజ్‌కు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన లభిస్తోంది. కేవలం అడ్వాన్స్ బుకింగ్స్ ద్వారానే రూ.3 కోట్లకు పైగా వసూళ్లు రావడం విశేషం. ఇది ప్రభాస్ క్రేజ్‌కు నిదర్శనంగా ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం ప్రధాన నగరాల్లో థియేటర్లు హౌస్ ఫుల్ బోర్డులతో కళకళలాడుతున్నాయి. అభిమానులే కాకుండా సాధారణ ప్రేక్షకులు కూడా వింటేజ్ ప్రభాస్‌ను మళ్లీ బిగ్ స్క్రీన్‌పై చూడటానికి ఆసక్తి చూపిస్తున్నారు.

# నవ్వుల జెట్ స్పీడ్‌తో 'జెట్లీ' ట్రైలర్..

### హీరోగా సత్య మరో కామెడీ మ్యాజిక్



**టాకీస్:** కమెడియన్ సత్య హీరోగా నటిస్తున్న సరికొత్త చిత్రం 'జెట్లీ'. రితేష్ రానా దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమా ట్రైలర్ నిన్న గ్రాండ్‌గా విడుదలైంది. పూర్తి స్థాయి కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన ఈ చిత్రం మే 1న థియేటర్లలోకి రానుంది.

టాలీవుడ్‌లో తనదైన టైమింగ్‌తో నవ్వులు పూయించే కమెడియన్ సత్య హీరోగా నటించిన సినిమా 'జెట్లీ'. ఇప్పటికే విడుదలైన టీజర్, పోస్టర్స్ సినిమాపై మంచి అంచనాలు పెంచగా, తాజాగా విడుదలైన ట్రైలర్ ప్రేక్షకులను కడుపుబ్బ నవ్విస్తోంది. మిస్ యూనివర్స్ ఇండియా-2024 రియా సింఘా ఈ సినిమాలో హీరోయిన్‌గా నటించడం విశేషం. ఈ చిత్రంలో వెన్నెల కిశోర్, వైవా హర్ష, అజయ్ ప్రధాన పాత్రల్లో నటించగా.. మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై నిర్మితమైన ఈ సినిమాకు కాల భైరవ సంగీతాన్ని అందించారు.





# రాకా మూవీలో దీపికదే కీ రోల్

### ఆమె నటించందన్న వార్తలపై టీమ్ స్పందన

టాకీస్: అల్లు అర్జున్ హీరోగా అట్లీ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'రాకా'. భారీస్థాయిలో రూపొందుతోన్న ఈ సినిమాలో బన్నీకి జోడీగా బాలీవుడ్ నటి దీపికా పదుకొణె నటిస్తున్నారు. ఇటీవల ఆమె రెండోసారి తల్లి కానున్నట్లు సోషల్ మీడియా వేదికగా ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో ఈ సినిమాపై రూమర్స్ మొదలయ్యాయి. షూటింగ్ ఆలస్యం అవుతుందని.. దీపిక స్థానంలో మరో నటిని తీసుకోనున్నారని వార్తలు వచ్చాయి. తాజాగా వాటిని 'రాకా' టీమ్ ఖండించింది. సినిమాలో దీపిక పాత్ర నిడివి తగ్గించారనే ప్రచారాన్ని కూడా కొట్టేసింది. సినిమాలో ఆమె పాత్ర కీలకమైనదని షూటింగ్ కూడా అనుకున్న షెడ్యూల్స్ ప్రకారమే సాగుతోందని స్పష్టం చేసింది. రూమర్స్‌ను షేర్ చేయొద్దని విజ్ఞప్తి చేసింది. సన్ పిక్చర్స్ నిర్మిస్తోన్న ఈ ఫాంటసీ ఎంటర్‌టైనర్‌లో దీపిక కొన్ని క్రేజీ యాక్షన్ సన్నివేశాల్లోనూ నటించనున్నట్లు తెలుస్తోంది. అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటూ ఆమె ఈ సీక్వెన్స్ చేస్తున్నట్లు సమాచారం. ఈ చిత్రంలో ఆమెతో పాటు మరికొందరు హీరోయిన్‌లు కూడా నటించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. రష్మిక, జాన్వీకపూర్, మృణాల్ ఠాకూర్ పేర్లు కూడా వినిపిస్తున్నప్పటికీ, అధికారికంగా మాత్రం ఇంకా చిత్రబృందం వెల్లడించలేదు. ఇందులో ప్రధాన పాత్రల్లో ఎవరు అతిథి పాత్రల్లో ఎవరనే విషయంపై స్పష్టత రావడానికి మరింత సమయం పట్టే అవకాశాలు ఉన్నాయి. వచ్చే ఏడాది ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమాలోని లుక్ కోసం అల్లు అర్జున్ రోజూ 3, 4 గంటలు సమయం వెచ్చిస్తున్నారని సినీవర్గాలు చెప్పాయి.

# వరుస ఫ్లాప్‌లతో శ్రీలీల డిసప్పాయింట్

### హిట్‌లు లేకపోవడంతో కెరీర్‌లో ఒడిదుడుకులు



**టాకీస్:** కన్నడ సినిమాలతో కెరీర్ ప్రారంభించి, టాలీవుడ్‌లో తక్కువ సమయంలోనే స్టార్ హీరోయిన్‌గా ఎదిగిన శ్రీలీల ప్రస్తుతం తన కెరీర్‌లో కీలక దశను ఎదుర్కొంటోంది. ప్రారంభంలో వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని టాప్ హీరోయిన్ రేసులోకి వచ్చిన ఆమె ఇప్పుడు మాత్రం వరుస ఫలితాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు కనిపిస్తోంది. దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు దర్శకత్వంలో వచ్చిన 'పెళ్లి సందడి' సినిమాతో శ్రీలీల టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. సినిమా ఆశించిన స్థాయిలో విజయం సాధించకపోయినా? ఆమెకు మాత్రం మంచి గుర్తింపు వచ్చింది. మొదటి సినిమా ఎ÷-లాప్ అయినా కూడా, ఇండస్ట్రీలో ఆమెకు వరుస అవకాశాలు రావడం విశేషం. రవితేజ సరసన నటించిన 'ధమాకా' సినిమా బ్లాక్‌బస్టర్ కావడంతో శ్రీలీల కెరీర్ ఒక్కసారిగా టర్న్ అయింది. ఆ విజయంతో ఆమె టాలీవుడ్‌లో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారింది. వరుసగా అరడజను సినిమాలు ఆమె చేతిలో పడగా, కొన్నింటి ఫలితాలు నిరాశపరిచాయి. గత కొన్ని సంవత్సరాలుగా శ్రీలీల వరుస సినిమాలతో బిజీగా ఉన్నప్పటికీ, పెద్ద హిట్ మాత్రం ఆమెకు దక్కలేదు. 'పుష్ప 2'లో చేసిన ప్రత్యేక డాన్స్ నంబర్‌తో ఇతర భాషల ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించిన ఆమెకు తమిళ, హిందీ ఇండస్ట్రీల్లో అవకాశాలు కూడా వచ్చాయి. తమిళంలో చేసిన 'పరాశక్తి' సినిమా బాక్సాఫీస్ వద్ద విఫలమైంది. దీంతో అక్కడ ఆమెకు ఆశించిన గుర్తింపు రాలేదు. ఇక హిందీలో అనురాగ్ బసు దర్శకత్వంలో చేస్తున్న సినిమా ఆలస్యం అవుతుండటం కూడా ఆందోళన కలిగిస్తోంది. ఆ ప్రాజెక్ట్ ఎప్పుడు పూర్తవుతుందో స్పష్టత లేకపోవడం గమనార్హం. ఇటీవల వచ్చిన 'ఉస్తాద్ భగత్ సింగ్'లో

పవన్ కళ్యాణ్ సరసన నటించినా? సినిమాలో ఆమె పాత్రకు పెద్దగా గుర్తింపు రాలేదు. అదే సమయంలో గత ఏడాది వచ్చిన సినిమాలు కూడా కమర్షియల్‌గా పెద్ద విజయాలను అందుకోలేకపోయాయి. ప్రస్తుతం తెలుగులో పెద్దగా ప్రాజెక్టులు లేకపోవడంతో, శ్రీలీల తన భవిష్యత్తును బాలీవుడ్ సినిమాపైనే ఆధారపెట్టినట్టు కనిపిస్తోంది. ఇదిలా ఉండగా ధనుష్ హీరోగా తెరకెక్కుతున్న ఓ సినిమాలో ఆమెకు అవకాశం వచ్చిందనే వార్తలు వినిపిస్తున్నాయి. అయితే దీనిపై ఇంకా అధికారిక ప్రకటన లేదు. సినీ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, ఈ సంవత్సరం శ్రీలీల కెరీర్‌కు అత్యంత కీలకం. కనీసం ఒకటి రెండు హిట్స్ సాధిస్తేనే ఆమె మళ్లీ టాప్ రేసులోకి రావచ్చని అంటున్నారు.

# రామాయణంలో రావణ, కుబేర యుద్ధం


### భారీ స్థాయిలో చిత్రీకరిస్తున్న దర్శకుడు

**టాకీస్:** బాలీవుడ్ దర్శకుడు నితీష్ తివారీ దర్శకత్వంలో రణబీర్ కపూర్ హీరోగా రూపుదిద్దుకుంటున్న అత్యంత భారీ బ్జడెట్ చిత్రం 'రామాయణం' గురించి ఒక సంచలన వార్త ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. సాధారణంగా రామాయణం కథ అనగానే శ్రీరాముడి బాల్యం లేదా జననంతో మొదలవుతుందని మనందరికీ తెలుసు, కానీ ఈ చిత్రంలో దర్శకుడు నితీష్ తివారీ సరికొత్త ప్రయోగానికి శ్రీకారం చుడుతున్నట్లు తెలుస్తుంది. ఈ సినిమాలో రావణుడిగా నటిస్తున్న కన్నడ సూపర్ స్టార్ యష్ పవర్‌ఫుల్ ఎంట్రీతో, రావణ-కుబేర యుద్ధంతో ప్రారంభం కాబోతుందని తెలుస్తుంది. తన సోదరుడైన కుబేరుడిపై దాడి చేసి, స్వర్ణ లంకను మరియు పుష్పక విమానాన్ని రావణుడు స్వాధీనం చేసుకునే ఘట్టాన్ని అత్యంత భారీ స్థాయిలో వెండితెరపై చూపించబోతున్నట్లు సమాచారం. భారతీయ సినీ చరిత్రలోనే మునుపెన్నడూ లేని విధంగా సుమారు 4,000 కోట్ల భారీ బడ్జెట్‌తో నిర్మితమవుతున్న ఈ చిత్రం రెండు భాగాలుగా విడుదల కానుంది. ఇందులో రాముడిగా రణబీర్ కపూర్, సీతగా సాయి పల్లవి, హనుమంతుడిగా సన్నీ డియోల్ నటిస్తున్నారు. ఇటీవల లాస్ ఏంజిల్స్‌లో జరిగిన ప్రత్యేక స్క్రీనింగ్‌లో ప్రదర్శించిన 20 నిమిషాల ఫుటేజీ చూసిన విశ్లేషకులు, ముఖ్యంగా లంకా నగరం మరియు రావణుడి యుద్ధ సన్నివేశాల్లోని ఘట్టాలు హాలీవుడ్ స్థాయిని మించి ఉన్నాయని ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. రావణుడి శక్తిని, ప్రతాపాన్ని చూపే ఈ విజువల్ స్పెక్టాకిల్ మొదటి భాగం 2026 దీపావళికి, రెండో భాగం 2027 దీపావళికి ప్రేక్షకుల ముందుకు రానుంది.




# మెక్సికోలో వారణాసి సీన్స్ ప్రదర్శన

**టాకీస్:** రాజమౌళి దర్శకత్వంలో మహేశ్ బాబు హీరోగా ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతోన్న చిత్రం 'వారణాసి'కోసం ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీప్రియులు ఎదురుచూస్తున్నారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఒక వార్తను ఎస్‌ఎస్ కార్తికేయ పంచుకున్నారు. మెక్సికోలో జరగనున్న ఓ సినీ వేడుకలో ఈ చిత్రంలోని కొన్ని సన్నివేశాలను ప్రదర్శించనున్నట్లు తెలిపారు. మెక్సికో వేదికగా ఏప్రిల్ 24 నుంచి 26 వరకు జరగనున్న కామిక్ కాన్ ఎక్స్‌పీరియన్స్‌లో 'వారణాసి'కి సంబంధించిన ఎక్స్‌క్లూజివ్ కంటెంట్‌ను ప్రదర్శించనున్నారు. ఈ సినిమాకు సంబంధించిన మేకింగ్ వీడియోలు, బిహైండ్ ది సీన్స్‌తో పాటు కొన్ని కీలకమైన సన్నివేశాలతో కూడిన గ్లింప్స్‌ను ప్రేక్షకులకు చూపించనున్నారు. ఈ వేడుకకు కార్తికేయ హాజరు కానుండగా.. రాజమౌళి ప్రత్యేక వీడియో సందేశంతో అక్కడి అభిమానులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. వచ్చే ఏడాది ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా ఐమ్యాక్స్ ఫార్మాట్‌లో విడుదల కానుంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో భారీ షెడ్యూల్ జరుగుతోంది. అంతర్జాతీయస్థాయిలో భారతీయ సినిమా సత్తాను చాటేలా ఈ సినిమాను రాజమౌళి అత్యున్నత సాంకేతిక విలువలతో రూపొందిస్తున్నారు. మహేశ్‌కు జోడీగా ప్రియాంక చోప్రా నటిస్తున్నారు.



Printed published and own by him Dr. kongarapu Ganapathi, Phone number: 9494451230, D.No 1/164 Balanki street, paalakonda-532440.
Officeaddress D-NO: 8-33-13, Near Kalabarathi opp com office, pithapuram colony, Maddilapalem visakhapatnam-530003. RNI:APTEL 2013/54721.
Editor in Chief: Danuri Srinivas - 9441500341